సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com
గురువారం | 22 జనవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 92
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ పక్షం చవితి రా.1.36, శతభిషం మ.2.16, వర్జ్యం రా.8.35 నుంచి 10.10 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.13 నుంచి 10.57 వరకు తిరిగి మ.2.36 నుంచి 3.20 వరకు

## 27 ఏళ్ల కేరీర్‌కు సునీతా విలియమ్స్

# గుడ్ బై



6 లో

- నాసా నుంచి సునీతా విలియమ్స్ రిటైర్
- 27 ఏళ్ల కేరీర్లో మూడు అంతరిక్ష ప్రయాణాలు
- అనేక రికార్డులు నెలకొల్పిందంటూ నాసా వెల్లడి

భారత సంతతికి చెందిన ప్రముఖ నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నాసా నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు. 27 ఏళ్ల అంతరిక్ష సేవలకు గుడ్బై చెప్పారు. సునీతా విలియమ్స్ రిటైర్మెంట్ను నాసా కర్షీడా ధృవీకరించింది. గతేడాది డిసెంబరు 27 నుంచే ఆమె రిటైర్మెంట్ అమల్లోకి వచ్చిందని నాసా వెల్లడించింది. మూడు మిషన్లలో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి సునీతా విలియమ్స్ అనేక రికార్డులు నెలకొల్పిందని, ఆమె సేవలు అమూల్యమని నాసా కొనియాడింది.

## నష్టాల్లో స్టాక్

# మార్కెట్లు



5 లో

- పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలతో అమ్మకాల ఒత్తిడి
- సెన్సెక్స్ 270 పాయింట్లు, నిఫ్టీ 75 పాయింట్లు నష్టం
- డాలర్‌తో పోలిస్తే 91.60 స్థాయికి పడిపోయిన రూపాయి

## హోటల్ రంగంలో అపార

# అవకాశాలు

- పర్యాటకానికి ఏపీ అన్‌లాక్
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా
- దావోస్‌లో తమారా లీజర్ సీఈఓతో సీఎం చంద్రబాబు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్ లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని సీఎం పారిశ్రామిక వేత్తలకు వివరించారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు.



2 లో

## ఆరావళి పర్వతాల్లో

# అక్రమ మైనింగ్



6 లో

- అధ్యయనానికి కమిటీని ఏర్పాటు చేస్తాం
- పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల పేర్లను నాలుగు వారాల్లో సూచించాలన్న సుప్రీంకోర్టు

## గణతంత్ర వేడుకల వేళ ఢిల్లీలో ఆంక్షలు



6 లో

- పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్ టెక్నాలజీ
- రిపబ్లిక్ డే పరేడ్‌కు భారీ బందోబస్తు
- 23న రిహార్సల్, బుధవారం అర్ధరాత్రి నుంచే ఆంక్షలు
- కర్తవ్య పథ్ చుట్టూ 22 పార్కింగ్ జోన్లు

## ఉగ్రవాదంపై భారత్ ఎప్పటికీ వ్యతిరేకమే

- ప్రపంచ దేశాల సహకారం అవసరం
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్

భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ పవర్

- దావోస్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పెట్టుబడుల వేట
- గ్లోబల్ దిగ్గజాలతో మంత్రి లోకేష్ కీలక భేటీలు
- ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ దూకుడు
- ఏపీ వైపు ప్రపంచ కార్పొరేట్ల దృష్టి.. పెట్టుబడులే లక్ష్యంగా దూకుడు
- పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్
- దావోస్‌లో మంత్రి లోకేష్ దౌత్యం


వివరాలు-2లో





ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోసులో విస్తృత పర్యటన కొనసాగిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా ప్రపంచ స్థాయి పరిశ్రమలు, టెక్ దిగ్గజాల అధినేతలతో వరుస భేటీలు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను గ్లోబల్ స్థాయిలో ప్రతిపాదిస్తున్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశాల్లో మంత్రి నారా లోకేష్ కీలక సమావేశాలతో బిజీగా ఉన్నారు. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌తో భేటీ అయిన ఆయన, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు.

## ప్రచారపిచ్చితోనే

# జగన్ ఫోటోలు

- సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై తన బొమ్మలు వేయించుకున్నాడు
- భూ సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తున్నాం
- 2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం
- ప్రపంచంలో ఒంగోలు జాతి గిత్తకు ఎదురులేదు.. చిలకలూరిపేటలో ప్రతిపాటికి తిరుగులేదు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

ముళ్లపూడి బాపిరాజు రాచరికపు పోకడలతో పాటు.. తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్‌లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు.



2 లో

## అంతా ఇంతే!




మరి ట్రంప్‌తో సంప్రదిస్తున్నారా సార్ !

## వైసీపీ అవినీతిపై నిజాలే

# ఆయుధాలు!

- గత ఐదేళ్ల వైసీపీ పాలన అవినీతిని ఎండ గడుతున్న మంత్రులు
- వైసీపీ అక్రమాలపై ఎండగడుతూ మంత్రుల దూకుడు
- తమ శాఖల పనితో పాటు వైసీపీపై రాజకీయ సమరం
- అభివృద్ధి-పారదర్శకతే కూటమి అజెండా అని మంత్రుల స్పష్టం
- ప్రభుత్వమంటే ఇలా ఉండాలి, పారదర్శక పాలన కూటమి బలం



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు, అరాచకాలపై కూటమి ప్రభుత్వంలోని మంత్రులు సమన్వయంతో రాజకీయంగా ఎండ గడుతున్నారు. తమ శాఖల నిర్వహణలో వేగం, పారదర్శకత చూపిస్తూనే, శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. జగన్ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవకతవకలను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకొస్తూ వైసీపీ పై ఎదురుదాడికి దిగారు. ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి, ప్రజా పాలన అంటే ఈ విధంగా ఉండాలంటూ.. పలువురు మంత్రులు ఉదాహరణగా నిలుస్తున్నారు. అభివృద్ధి-పారదర్శకతే కూటమి అజెండా అని మంత్రుల స్పష్టం చేస్తున్నారు.


వివరాలు-3లో


## మకుటంలేని మహారాజు

# ఎన్టీఆర్

- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచే ఉంటుంది
- ఆతని విగ్రహాన్ని నిర్మించడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదు
- ఫేక్ అకౌంట్స్ ద్వారా కులమత విద్వేషాలు రెచ్చకొట్టేలాకి వైసీపీ దిగజారింది
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచే ఉంటుందని, మకుటంలేని మహారాజు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదని ఆమె స్పష్టం చేశారు.



2 లో

## గాలి కాలుష్యంపై

# 'యాక్షన్ ప్లాన్'



6 లో

- 4 వారాల్లో ఇవ్వాల్సిందేనని కేంద్రం, ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం డెడ్‌లైన్
- రాజధానిలో కాలుష్య నియంత్రణకు 15 సూత్రాలు
- అభ్యంతరాలు చెప్పడానికి వీల్లేదని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం సీరియస్
- పాత వాహనాలపై కొరడా- మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక ఫోకస్

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ పవర్ !




● దావోస్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పెట్టుబడుల ● గ్లోబల్ దిగ్గజాలతో మంత్రి లోకేష్ కీలక భేటీలు
● ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ దూకుడు ● ఏపీ వైపు ప్రపంచ కార్పొరేట్ల దృష్టి.. పెట్టుబడులే లక్ష్యంగా దూకుడు
● పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

ఏపీ స్టేట్ బ్యూరో ప్రతినిధి, అమరావతి ఆంధ్రప్రదేశ్కు భారీ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో విస్తృత పర్యటన కొనసాగిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా ప్రపంచ స్థాయి పరిశ్రమలు, టెక్ దిగ్గజాల అధినేతలతో వరుస భేటీలు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను గ్లోబల్ స్థాయిలో ప్రతిపాదిస్తున్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశాల్లో మంత్రి నారా లోకేష్ కీలక సమావేశాలతో బిజీగా ఉన్నారు. జెఎస్డబ్ల్యు గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌తో భేటీ అయిన ఆయన, ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. పరిశ్రమలకు అనుకూల విధానాలు, వేగవంతమైన అనుమతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను లోకేష్ వివరించారు. ఫిన్‌టెక్ రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జెరోధా వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో జరిగిన సమావేశంలో, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఫిన్‌టెక్ హబ్గా ఏపీకి ఉన్న అవకాశాలపై చర్చ జరిగింది. యువత నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ ఎకానమీ విస్తరణలో భాగస్వామ్యంపై సానుకూల స్పందన వ్యక్తమైంది.

అలాగే, కాగ్నిజెంట్ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో సమావేశమైన మంత్రి, ఐటీ రంగంలో కొత్త పెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి, గ్లోబల్ డెలివరీ సెంటర్ల స్థాపనపై చర్చించారు. ఏపీని ఐటీ-టెక్నాలజీ హబ్గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రపంచ స్థాయి సంస్థ స్కేల్ ఏఐ గ్లోబల్ ఎండీ ట్రెవర్ థాంప్సన్‌తో సమావేశంలో, ఏఐ పరిశోధన కేంద్రాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. భవిష్యత్ టెక్నాలజీలకు కేంద్రంగా ఏపీని అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ దృష్టిని మంత్రి వివరించారు. సోషల్ మీడియా దిగ్గజం మెటా వైస్ ప్రెసిడెంట్ కెల్విన్ మార్టిన్‌తో జరిగిన భేటీలో, డిజిటల్ ఎడ్యుకేషన్, సోషల్ మీడియా టెక్నాలజీల వినియోగం, యువతకు ఉపాధి అవకాశాలపై సమగ్ర చర్చ జరిగింది. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలకు విస్తృత అవకాశాలున్నాయని లోకేష్ పేర్కొన్నారు.

అదే విధంగా, జెరా గ్లోబల్ సీఈవో యుకియో కానితో జరిగిన సమావేశంలో, గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలపై చర్చలు సాగాయి. దావోస్ వేదికగా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ఈ వరుస భేటీలు ఆంధ్రప్రదేశ్కు అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు తీసుకొచ్చే దిశగా కీలక మైలురాయిగా మారుతున్నాయని రాజకీయ, పారిశ్రామిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రపంచ పటం పై ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టే ప్రయత్నాలకు ఈ పర్యటన బలమిస్తోంది.

విశాఖలో డెడికేటెడ్ సెంట్రలైజ్డ్ స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటుచేయండి : కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సింగిశెట్టి, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ జతిన్ దలాల్, ప్రెసిడెంట్ అమెరికాస్ సూర్య గుమ్మడితో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో కాగ్నిజెంట్ ఐటీ క్యాంపస్ పనులను వేగవంతం చేయండి. తాత్కాలిక సౌకర్యాల ద్వారా ముందస్తు ఉద్యోగుల సంఖ్యను పెంచే అంశాన్ని పరిశీలించండి. ఏఐ, జెన్ ఏఐ, క్లౌడ్, డేటా, డిజిటల్ ఇంజనీరింగ్, సీటీఎస్ నియామక అవసరాలకు విశాఖలో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో డెడికేటెడ్ సెంట్రలైజ్డ్ స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో ఇన్నోవేషన్, స్టార్టప్ లను ప్రోత్సహిస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్తో భాగస్వామ్యం వహించండి. దీనిద్వారా ఏఐ, డిజిటల్ ప్రొడక్ట్ స్టార్టప్ లు, ఎంటర్ ప్రైజ్ మెంటరింగ్, పైలట్ ప్రాజెక్టుల విస్తరణకు దృష్టి సారించవచ్చు. ఏపీ స్టార్టప్లను ఎంటర్ప్రైజ్-రెడీ సొల్యూషన్స్ గా మార్చడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

ప్రపంచ అవసరాల కోసం డైరెక్ట్ టాలెంట్ పైప్ లైన్ అందించేందుకు ఏపీ విశ్వవిద్యాలయాలతో కలిసి ఏఐ ల్యాబ్ లు, అప్లయిడ్ రీసెర్చ్, ఇంటర్న్‌షిప్, హైర్-లింక్డ్ క్యాప్‌స్టోన్ ప్రోగ్రాములకు పరిశ్రమ-విద్యా చట్రాన్ని రూపొందించేందుకు ఇండస్ట్రీ-అకడమియా కొలాబరేషన్ కు ముందుకురావాలని సీటీఎస్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

కడప స్టీల్ ప్లాంట్ పనులను త్వరగా ప్రారంభించండి : జెఎస్ డబ్ల్యు సిమెంట్స్ అండ్ పెయింట్స్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్ తో మంత్రి నారా లోకేష్ దావోస్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కడపలో జెఎస్ డబ్ల్యు స్టీల్ ప్లాంట్ కు భూమిపూజ పెండ్డింగులపై చర్చించారు. సాధ్యమైనంత త్వరగా కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించాలని మంత్రి లోకేష్ కోరారు. పెయింట్స్ తయారీ రంగంలో మేజర్ ప్లేయర్లు అయిన బర్జర్ పెయింట్స్, ఆసియన్ పెయింట్స్ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్లో డెకరేటివ్, ఇండస్ట్రియల్ పెయింట్స్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటుచేయండి. భారత్ లో జెఎస్ డబ్ల్యు - ఎల్ జి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని భావిస్తున్న బ్యాటరీ తయారీ యూనిట్ కు అంతర్జాతీయస్థాయి ఎకోసిస్టమ్ కలిగి ఉన్న శ్రీసిటీ లేదా విశాఖను పరిశీలించండి. ఏపీలో ఎంజి మోటార్ బ్రాండ్ ద్వారా కొత్త ఈవీ, ఐసీఈ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను అన్వేషించండి. జెఎస్ డబ్ల్యు గ్రూప్ చేపట్టిన హెరిటేజ్ ఎడాప్షన్ ఇనిషియేటివ్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని గండికోట కోట, ఉండవల్లి గుహలు వంటి వారసత్వ ప్రదేశాలను స్వీకరించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. పార్థ్ జిందాల్ స్పందిస్తూ... ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి : జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ చైర్ యుకియో కానితో మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ లోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకొని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ (భవిష్యత్తులో సంభావ్యంగా అమ్మోనియా ఎనేబుల్ చేయబడిన) సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయండి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ఓడరేవుల నేతృత్వంలోని పారిశ్రామిక కారిడార్ లో సోర్సు పునరుత్పాదక ఇంధన వనరులు, ఎలంపవర్‌తో హైబ్రిడ్ ఆసియాలో ఏర్పాటుచేసిన ఎనర్జీ కంపెనీ నుంచి గ్రీన్ హైడ్రోజన్ హబ్ స్థాపనకు అనుమతిస్తాం, ఇక్కడ జెరా యాంకర్ పరిశ్రమల కోసం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించండి. గ్రిడ్ విశ్వసనీయతను కొనసాగిస్తూనే ఆంధ్రప్రదేశ్ లో ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడటానికి, కాలక్రమేణా అమ్మోనియా కో ఫైరింగ్ను పరీక్షించడానికి, థర్మల్ ప్లాంట్లలో పైలట్ ప్రాజెక్టులను అంచనా వేయడం, రూపొందించడంలో ఏపీ జెన్కో, ఎన్ టీపీసీ వంటి సంస్థలతో భాగస్వామ్యం వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. యుకియో కాని మాట్లాడుతూ... జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా చైన్ల అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ బీలాన్‌జి ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై కూడా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని యుకియో కాని పేర్కొన్నారు.

ఏపీలో డెడికేటెడ్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేయండి : ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్, ఫిన్‌టెక్ ఆర్ అండ్ డీ పై దృష్టి సారిస్తూ విశాఖపట్నంలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ను నెలకొల్పండి. ఫిన్‌టెక్ స్టార్టప్లను ప్రోత్సహించడం, రాష్ట్ర ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎకో సిస్టమ్ ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటర్గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్తో భాగస్వామ్యం వహించండి. భారతదేశంలో మొట్టమొదటిగా మల్టిపుల్ డెలివరీ ఛానెల్ ద్వారా పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి, అమలు




చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్ స్పందిస్తూ..ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని నిఖిల్ కామత్ పేర్కొన్నారు.

విశాఖలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి : స్కేల్ ఏఐ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్ తో మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. స్కేల్ ఏఐ భాగస్వామ్యంతో ఆర్ టీజీఎస్ లో ఏఐ భద్రత, ఎవాల్యుయేషన్ & గవర్నెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడంలో చేయూత అందించండి. పబ్లిక్ డేటాసెట్లు, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం ఎలావుయేషన్ బెంచ్‌మార్కింగ్, రెడ్-టీమింగ్, ఏఐ గవర్నెన్స్ పై దృష్టి సారించడానికి స్కేల్ ఏఐ సీల్ ప్లాట్‌ఫామ్ ను అందించండి. విశాఖపట్నంలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. అప్లైడ్ ఏఐ డెలివరీ, అడ్వాన్స్ డ్ టాలెంట్ డెవలప్ మెంట్, విద్యా సహకారాన్ని సమగ్రపరచడంలో సహకారం అందించండి. రాష్ట్రంలో ఏఐ లిటరసీ, జియోస్పేషియల్ ఏఐ, కంప్యూటర్-విజన్ టాలెంట్ పైప్లైన్ను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ట్రెవర్ థాంప్సన్ స్పందిస్తూ... ప్రపంచంలో అతి ముఖ్యమైన నిర్ణయాల కోసం నమ్మకమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. ఏఐ డేటా మౌలిక సదుపాయాలు, మోడల్ ఎవాల్యుయేషన్, అప్లైడ్ ఏఐ సొల్యూషన్లపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. స్కేల్ ఏఐ ప్రధానంగా అమెరికా నుంచి అంతర్జాతీయంగా ప్రభుత్వ సంస్థలు, వ్యాపార సంస్థల క్లయింట్లతో కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎంటర్ ప్రైజ్ & గవర్నమెంట్ ఏఐ అడాప్షన్, పబ్లిక్ సెక్టార్ & ఏఐ సేఫ్టీ, ఎకోసిస్టమ్ పార్టనర్ షిప్ లపై తాము సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు. శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ)లో కేంద్రంగా పనిచేస్తున్న స్కేల్ ఏఐ సంస్థ 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగి ఉంది. యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ డిఫెన్స్, యూఎస్ ఆర్మీ, ఇతర ఫెడరల్ ఏజెన్సీలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది. స్కేల్ ఏఐ కస్టమర్లలో అంతర్జాతీయంగా పేరొందిన మెటా, మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ, గూగుల్, ఎన్ విడియా వంటి బిగ్ టెక్ సంస్థలు, ఏఐ ల్యాబ్ లు ఉన్నాయి. ఆటోమోటివ్, టెక్, లాజిస్టిక్స్, ఆర్థిక సేవల రంగాల్లోని ఫార్చ్యూన్ 500 సంస్థలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది.

మెటా వైస్ ప్రెసిడెంట్ కెల్విన్ మార్టిన్ తో మంత్రి లోకేష్ భేటీ

మెటా వైస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ పాలసీ హెడ్ కెల్విన్ మార్టిన్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మెటా ప్రపంచ మౌలిక సదుపాయాల అవసరాలు, ఏపీ డిజిటల్ పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా విశాఖపట్నంలో స్కేలబుల్ డేటా-సెంటర్ సామర్థ్య అభివృద్ధికి చొరవచూపండి. ఇమ్మర్సివ్ టెక్నాలజీస్, ఏఐ, నెక్స్ట్ జెన్ డిజిటల్ ఉత్పత్తుల్లో స్టార్టప్లకు మద్దతుగా వర్చువల్ రియాలిటీ, సిసిబి సారించిన రియాలిటీ ల్యాబ్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సును స్థాపించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో భాగస్వామ్యం వహించండి. వాట్సాప్ ఆధారిత డిజిటల్ గవర్నెన్స్, పౌర సేవల కోసం నిర్మాణాత్మక వినియోగ కేసులను విస్తరించడం, ఫిర్యాదుల పరిష్కారం, అధికారిక రాష్ట్ర కమ్యూనికేషన్లపై సహకారాన్ని బలోపేతం చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కెల్విన్ మార్టిన్ చెప్పారు.

# మకుటంలేని మహారాజు ఎన్టీఆర్

●సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచే ఉంటుంది ● ఆతని విగ్రహాన్ని నిర్మించడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదు ● ఫేక్ అకౌంట్స్ ద్వారా కులమత విద్వేషాలు రెచ్చకొట్టేలావైసీపీ దిగజారింది
● దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోంది కానీ జగన్ మాత్రమే అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారు

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచే ఉంటుందని, మకుటంలేని మహారాజు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదని ఆమె స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, చలనచిత్ర రంగంలో మకుటంలేని మహారాజుగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన నాయకుడిగా, మహిళలకు ఆస్తిలో హక్కులు కల్పించి అన్ని రంగాల్లో వారు ముందుకు రావాలనే దిశగా పనిచేసిన మహిళా పక్షపాతి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకి ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదని, దీనిపై విష ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు తెలుసుకోవాలని హెచ్చరించారు. స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి ట్రస్ట్ ద్వారా విగ్రహ ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారని, ప్రజల సహకారంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ఫేక్ అకౌంట్ల ద్వారా కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ దిగజారిన రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రజావేదికను కూల్చడం, ప్రజల డబ్బుతో ప్యాలెసులు కట్టుకోవడం, పాసుబుక్స్ నుంచి పిల్లల స్కూల్ బ్యాగుల వరకూ ఫొటోలు వేయించుకోవడం జగన్మోహన్ రెడ్డి అలవాటని అని కానీ ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు పెట్టడం కూటమి ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందనే నమ్మకంతో ప్రజలు సంపూర్ణ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని మంత్రి సవిత తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఎన్టీఆర్ రూ.200 పెన్షన్ను వెయ్యి రూపాయలకు పెంచితే, చంద్రబాబు వెయ్యిని రెండు వేలుగా చేశారని గుర్తు చేశారు. జగన్ మూడు వేల పెన్షన్ హామీ ఇచ్చి ఐదేళ్లు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాలుగు వేల పెన్షన్ హామీని అమలు చేశారని తెలిపారు. సెలవు రోజు ఉంటే ముందురోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయా లేదా అని ముఖ్యమంత్రి స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుంటున్నారని అన్నారు. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేల వరకు పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగంలో 108 సేవలను ఆధునీకరించి 731 అంబులెన్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. పట్టణాల్లో 18 నిమిషాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 22 నిమిషాల్లో, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో అంబులెన్స్ చేరేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గోల్డెన్ అవర్ను దృష్టిలో పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతున్నామని, అంబులెన్సుల్లో కెమెరాలు ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను మెరుగుపరిచామని వివరించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టమైనా సంక్షేమ పథకాలను ప్రాధాన్యత ఇస్తూ, ఎవరూ చెయ్యి చాచేయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఎన్నికల హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 ఉద్యోగాలు భర్తీ చేశామని, ఐదు వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఎనపవతీపర్మచనతీపిఎన్ కింద లోకో, డ్రైవర్‌లు, సీనీ లోట్ల నిర్మిస్తున్నామని చెప్పారు. జగన్ తెచ్చిన భూ చట్టంతో ప్రజలపై భారం మోపారని, ఆ చట్టాన్ని ఎన్నికల హామీ మేరకు రద్దు చేసి పాస్బుక్ అందజేశామని తెలిపారు. ఉచిత ఇసుక విధానం, కొత్త ఎక్సైజ్ పాలసీ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తూ సంపద సృష్టిస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ఎయిర్, పోర్ట్స్, రైలు కనెక్టివిటీని విస్తరిస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ 88 శాతం పూర్తయిందని, అమరావతి నిర్మాణాన్ని తిరిగి ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. టూరిజం అభివృద్ధికి రూ.19 వేల కోట్లు మంజూరు చేసి తొలి సారిగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గండికోట ఉత్సవాలు నిర్వహించి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించామని చెప్పారు. అన్న ఎన్టీఆర్ పేరుతో ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు 204 కేంద్రాల్లో కొనసాగుతున్నాయని, మరిన్ని క్యాంటీన్లు ప్రారంభించనున్నామని తెలిపారు. 19 నెలల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించామని, పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ, ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని అన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందిస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోందని, రాష్ట్ర గౌరవాన్ని పెంచిన చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం పెరిగిందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి కులాల మధ్య, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఓదార్పు యాత్ర పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నా, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆయన గుర్తించాలన్నారు. తాను, ఈ పార్టీ ఇంకా ఉన్నాయని చూపించుకోవడానికే జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చిన ఘనత టీడీపీదేనని, అన్న ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు ఆ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రాజెక్టులు ఎవరు ఆపారో, పట్టిసీమను ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు తెలుసన్నారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ దెబ్బతినడానికి ఎవరు బాధ్యులోనని ప్రశ్నించారు. ఆ అంశాలన్నింటికీ జగన్మోహన్ రెడ్డే కారణమని పేర్కొంటూ ఆయనను రాయలసీమ ద్రోహిగా అభివర్ణించారు. గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ




నాయకత్వంతో సన్నిహితంగా వ్యవహరించారని అన్నారు. జగన్ తెలంగాణకు వెళ్లినప్పుడు స్వాగతాలు, ఫ్లెక్సీలు కనిపిస్తాయని, కేసీఆర్, కేటీఆర్ ఆంధ్రప్రదేశ్కు వచ్చినప్పుడు పూల వర్షం కురిపించారని గుర్తు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం చుట్టూ ఇప్పటికీ కేటీఆర్, జగన్ ఫ్లెక్సీ కటౌట్లు ఉండటమే దీనికి నిదర్శనమని అన్నారు. రాయలసీమను ఇరిగేషన్ను ఆపివేసి తామేమని హరీష్ రావు అన్నప్పుడు వైసీపీ మౌనం వహించిందని విమర్శించారు. సొంత పత్రికలో మాత్రం జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహి చంద్రబాబు అని ప్రచారం చేయడం సరికాదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వైసీపీ పాలనలో ఎంత పెట్టుబడి పెట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. నీళ్లు ఇవ్వామని సినిమా సెట్టింగులు ప్రచారం చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తే, వైసీపీ హయాంలో అవి తరలిపోయాయని అన్నారు. అమరరాజా బ్యాటరీ కంపెనీ, జాకీ కంపెనీ రాష్ట్రం విడిచి వెళ్లడానికి ఎవరు కారణమో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ఉంటే అభివృద్ధి కొనసాగించేది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. రాయలసీమలో ఉన్న పరిశ్రమల్ని చంద్రబాబు తీసుకొచ్చినవేనని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. 720 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను కుప్పంకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకేనని అన్నారు. 19 నియోజకవర్గాల పరిధిలో 720 చెరువులకు నీరు నింపి రాయలసీమను సస్యశ్యామలం చేస్తున్నామని వివరించారు. పోలవరం పూర్తయితే రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. హార్టికల్చర్, ఇండస్ట్రియల్ రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. దమ్ముంటే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. మైక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అసత్యకరమైన భాష లేకుండా మాట్లాడేందుకు పూర్తి అవకాశం ఇస్తామని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, గత 19 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలన్నారు. ప్రజలను, అధికారులను, పోలీసులను బెదిరించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. అభివృద్ధిని చూసి అసూయతో విష ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు ఇప్పటికే స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని, ఆ తీర్పులు, కుతంత్రాలు ఫలించవని అన్నారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందని స్పష్టం చేశారు. దేశ విదేశాల్లో తిరిగి పరిశ్రమలు తీసుకొస్తుంటే, వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేసినా భయపడేది లేదన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు.

# 25న తిరుమలలో రథసప్తమి

**శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు**

తిరుపతి : ఈ నెల 25వ తేదీ రథ సప్తమిని ఘనంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో బుధవారం టీటీడీ అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, టీటీడీ అధికారులతో శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎలవలతీపర్మచనతీ క్రేన్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రథసప్తమి రోజున వాహన సేవల వివరాలివే..

- తెల్లవారుజామున 5:30 నుంచి ఉదయం 8 వరకు సూర్యప్రభ వాహనం ఉంటుంది.- ఉదయం 9 నుంచి 10 వరకు చిన్నశేష వాహనం ఉంటుంది.,- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 వరకు గరుడ వాహనం ఉంటుంది.
- మధ్యాహ్నం 1 నుంచి 2 వరకు హనుమంత వాహనం ఉంటుంది..- మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు చక్రస్నానం ఉంటుంది..- సాయంత్రం 4 నుంచి 5 వరకు కల్పవృక్ష వాహనం ఉంటుంది.
- సాయంత్రం 6 నుంచి 7 వరకు సర్వభూపాల వాహనం ఉంటుంది.
- రాత్రి 8 నుంచి 9 వరకు చంద్రప్రభ వాహనం ఉంటుంది.

రద్దు చేసే సేవలివే..

రథ సప్తమి సందర్భంగా స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు కూడా పూర్తిగా రద్దు చేశారు. ఎనవపతీపర్మచనతీ, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలు నిలిపివేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుపతిలో ఈ నెల 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ప్రోటోకాల్స్‌కలిగించబోమని టీటీడీ పేర్కొంది.




## హోటల్ రంగంలో

# అపార అవకాశాలు

●పర్యాటకానికి ఏపీ అన్ లాక్ ● పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ●దావోస్‌లో తమారా లీజర్ సీఈఓతో సీఎం చంద్రబాబు ● విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు



దావోస్, జనవరి 21:రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్ లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని సీఎం పారిశ్రామిక వేత్తలకు వివరించారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈఓ, సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధుల చర్చలు జరిపారు. రాష్ట్రంలోని ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివరించిన సీఎం హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరించారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపైనా సీఎం తమారా లీజర్ ప్రతినిధులతో చర్చించారు. ప్రస్తుతం ప్రతి పర్యాటక ప్రాంతానికి రోడ్డు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయని ఇప్పుడు ఏపీ అన్ లాక్ అయ్యిందని స్పష్టం చేశారు. టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుందని... ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలోనూ అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయని వివరించారు. హోటల్ రంగానికి ఏపీలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు.

## ప్రచారపిచ్చితోనే జగన్ ఫోటోలు

●సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై తన బొమ్మలు వేయించుకున్నాడు ●భూ సమస్యలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తున్నాం ●2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం ● ఒంగోలు గిత్త జాతికి ఎదురులేదు.. చిలకలూరిపేటలో ప్రత్యర్థికి తిరుగులేదు
●రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



చిలకలూరిపేట: ముక్కుపుడి బాపిరాజు రావడంతో పోటీలతో పాటు.. ఈసారి ప్రచారపిచ్చితోనే జగన్ భూహద్దుల నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని ఆరోపించారు. తన్నటాల్లోని పుట్లనాస్య విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్ లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు. రాష్ట్రంలోని భూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పుకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి.. ఎడ్ల పందేల నిర్వాహకులు.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలను వీక్షించిన రైతులు.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. లిరాజకీయాలపై నాకున్నఆసక్తే గమనించి ప్రత్తిపాటి ప్రోత్సహించారు.ఖీ ఆయనతో ప్రతిమేటి రైతుల కష్టాల్ని మరిపించేవి ఇలాంటి ఎడ్ల పందేలేనని, అలాంటి పోటీల నిర్వహణకు పూనుకున్న ప్రత్తిపాటి పుల్లారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు అనగాని తెలిపారు. తాను హైదరాబాద్ లో వ్యాపారం చేసేటప్పుడు.. పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని వెలిబుచ్చితే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4 సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం..ఈమనకెంతో ఉపయోగపడిందన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతులు పొందాయని, ఆ జాతికి ఎదురులేదని, అలానే చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదని అనగాని స్పష్టంచేశారు. లిరాష్ట్రం.. ప్రజలకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కష్టంలి ఈ క్షణం కూడా దావోస్ పర్యటనలో కలిసి రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నది మనందరి కోసం, రాష్ట్రం కోసమని, గత పాలకులు రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు తీసుకెళితే, తిరిగి అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు, లోకేశ్ లు పనిచేస్తున్నారని సత్యప్రసాద్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటికి కొనసాగింపుగా ప్రత్తిపాటి జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. లిరైతులు.. వారి జీవన విధానమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : ముత్తుముల అశోక్ రెడ్డి (శాసనసభ్యులు)లి రైతులు, వారి జీవన విధానమంటే ప్రత్తిపాటి పుల్లారావుకి ఎంతో మక్కువని, వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రైతులు కోసం యాంత్రీకరణ పరికరాలు, వివిధ రకాల పనిముట్లను వెంటనే అందించారని అశోక్ రెడ్డి తెలిపారు. రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్ గత ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా సరిదిద్దుతున్నారని అశోక్ రెడ్డి చెప్పారు. లిప్రత్తిపాటి మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు మేలు చేశారు : ముళ్లపూడి బాపిరాజు (పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్)లి తనకు గురు సమానులైన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందేలను కళ్లారా చూడటం నిజంగా చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని ముళ్లపూడి బాపిరాజు తెలిపారు.




వివక్ష లేని కులరహిత సమాజమే

# ఎస్సీ కమిషన్ లక్ష్యం

● కుల వ్యవస్థలో అసమానతలు రూపుమాపేందుకు ఎస్సీ కమిషన్ పోరాడాలి ● అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమిషన్ పనిచేయాలి ● దళితులకు కూటమి ప్రభుత్వం అందించే అవకాశాన్ని అందిపుచ్చుకుని ఎదగాలి ● కొత్తపల్లి శామ్యూల్ జవహర్, ఎస్సీ కమిషన్ ఛైర్మన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దళితుల కులాల హక్కుల కోసం పనిచేస్తూనే, వివక్ష లేని కులరహిత సమాజమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. స్థానిక జింఖానా (గౌండ్) లోని కందుకూరి కళ్యాణ మండపంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సభ్యులు మేకల భిక్షం (బాబు), శ్రీమతి ఎన్డీ రామాంజినమ్మ, రాజాద్ సీతారామ్, పి. గౌతమ్ రాజ్, డాక్టర్ శ్రీపతి బాబుల చేత ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిని స్వీకరించిన సభ్యులు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమిషన్ నిలవాలన్నారు. ఎస్సీ ల్లోని 59 కులాలకు పక్షపాత దోరణి లేకుండా నిష్పక్షపాతంగా సేవలు అందించాలన్నారు. దళితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి ఉన్నతికి పాటు పడటమే ఎస్సీ కమిషన్ లక్ష్యంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనపై ఉంచిన నమ్మకాన్ని అంతే బాధ్యతగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందని, బాధితులకు న్యాయం చేయటమే కమిషన్ లక్ష్యమన్నారు. కమిషన్ సభ్యులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకుని వ్యవహరించాలని కోరారు. కుల అహంకారులు, రెండు గ్లాసుల విధానం పాటించే వారిపై అంకుశం ఎక్కుపెట్టాలని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎస్సీ కమిషన్ శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. దళితులు రాజకీయంగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. మాజీ మంత్రి, వినియోగదారుల రక్షణ మండలి ఛైర్ పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ దళితుల సమస్యల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు తమ కోసం కాకుండా సమాజంలోని అసమానతలను తొలగించడానికి పోరాడిన చరిత్రలో నిలిచిపోవాలన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేయాలని పిలుపునిచ్చారు.శాసనసభ్యులు, టిటిడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ దళితులకు రక్షణ, ఆత్మగౌరవం, సంక్షేమం కూటమి పాలనలోనే దక్కాయన్నారు. ఎస్సీలకు న్యాయం జరిగేలా రక్షణ హక్కుల కోసం ఎస్సీ కమిషన్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలతో పదవీబాధ్యతలు నిర్వహించే ఛైర్మన్ కేఎస్ జవహర్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా ఉండటం రాష్ట్రంలో ఎస్సీలకు రాజకీయాలకు అతీతంగా ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీలపై అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎస్సీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని, వారి ఉజ్వల భవిష్యత్ కు పునాది వేస్తూ వారి ఉన్నతికి నిరంతరం పాటుపడుతుందన్నారు. పార్లమెంట్, శాసనసభ స్పీకర్ లుగా బాలయోగి, ప్రతిభా భారతి లను ఎన్నుకున్న చరిత్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. దళితుల హక్కుల కాపాడటంలో ఎస్సీ కమిషన్ సభ్యులు గురుతర బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను పార్టీలకు చుట్టి రాజకీయం చేయాలని చూస్తున్న సంఘటనపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ ను శాసనసభ్యులు కోరారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు మేకల భిక్షం (దాసు) మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా పనిచేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ దళితులకు ఎవరికి అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎస్సీ కమిషన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించిన సభ్యులను నాయకులు, అభిమానులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, దళిత కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్త ఇంటికి వెళ్లి.. నేనున్నానంటూ భరోసా

● కష్టంలో తోడుంటామంటూ ధైర్యం నింపిన ఉప ముఖ్యమంత్రి ● రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంత రాయలు కుటుంబానికి పరామర్శ ● రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేత ● అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం. కష్టంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది జులైలో దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వసంతరాయలుకి బ్రెయిన్ డెడ్ కాగా, అతని కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి భరోసా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం పెదచందాలలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భార్య నాగ పుష్పావతి, కుమారుడు సీతారామరాజు, కుమార్తె జాహ్నవిలను ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలు ఓపికగా విన్నారు. తండ్రి మరణానంతరం ఉద్యోగం వదిలి కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న సీతారామరాజుని అభినందించి, అతని వివరాలు తెలుసుకున్నారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపం, మాటలు రావని తెలుసుకుని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సాయం చేయాలని అధికారులకు సూచించారు. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీం కింద ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలన్నారు. మీ కష్టంలో మేము తోడుంటామంటూ భరోసా ఇచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ. 5 లక్షల బీమా చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ. వసంత రాయలు కుటుంబం అవయవదానం కదిలించింది పశ్చిమ గోదావరి జిల్లా, దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు రాయలు మరణం బాధించింది. ఇంటి పెద్దను కోల్పోతున్నామన్న బాధలోనూ వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సంఘటనలు అదురుగా జరుగుతాయి.దుఃఖాన్ని దిగమింగుకుని అవయవదానం చేసిన వసంతరాయలు కుటుంబానికి అభినందనలు తెలియజేస్తున్నాను. మరణంలోనూ మరో ఐదుగురికి ఊపిరి పోయడం గొప్ప విషయం. వారి కుటుంబ సభ్యులు రెండు సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అడుగ డుగునా జననీరాజనం వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించేందుకు కళ్యాణ్వ వ స్తున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గ ప్రజలు ఆయనకు స్వాగతం ప లికేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. పూలు, పూలమాలలతో కార్యకర్తలు,ఆడపడుచులు గ్రామ గ్రామాన స్వాగతం పలికారు. మచిలీపట్నం శివారు, పెడన, తోటమూల, హుస్సేన్ పాలెం, కట్లపల్లి, సింగరాయపా లెం,బల్లిపర్రు,మడక,నందమూరు, చినపాండ్రా క,చెరుకు మల్లి, కృత్తివెన్ను,గాం ధీనగర్,పెదచందాల గ్రామాల్లో ప్రజలం తా రోడ్డువెంట బారులుతీరారు. పలువురు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రా లు అందజేశారు.

# వైసీపీ అవినీతిపై నిజాలే ఆయుధాలు!

● గత ఐదేళ్ల వైసీపీ పాలన అవినీతిని ఎండ గడుతున్న మంత్రులు ● వైసీపీ అక్రమాలపై ఎండగడుతూ మంత్రుల దూకుడు ● తమ శాఖల పనితో పాటు వైసీపీపై రాజకీయ సమరం ● అభివృద్ధి - పారదర్శకతే కూటమి అజెండా అని మంత్రుల స్పష్టం ● పారదర్శక పాలనే కూటమి బలం



ఏపీ స్టేట్ బ్యూరో ప్రతినిధి, అమరావతి : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు, అరాచకాల పై కూటమి ప్రభుత్వంలోని మంత్రులు సమన్వయంతో రాజకీయంగా ఎండ గడుతున్నారు. తమ శాఖల నిర్వహణలో వేగం, పారదర్శకత చూపిస్తూనే, శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. జగన్ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవకతవకలను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకొస్తూ వైసీపీ పై ఎదురుదాడికి దిగారు. ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి, ప్రజా పాలన అంటే ఈ విధంగా ఉండాలంటూ.. పలువురు మంత్రులు ఉదాహరణగా నిలుస్తున్నారు. అభివృద్ధి-పారదర్శకతే కూటమి అజెండా అని మంత్రుల స్పష్టం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కూటమి మంత్రులు రాజకీయంగా తూటాలు పేలుస్తున్నారు. అధికార దుర్వినియోగం, ప్రజాధన లూటీ, అభివృద్ధి పనుల నిర్వీర్యం, సంక్షేమ పథకాల పేరుతో జరిగిన మోసాలపై మంత్రులు బహిరంగంగా సవాల్ విసురుతున్నారు. శాఖల నిర్వహణలో ఫలితాలు చూపిస్తూనే, జగన్ పాలనను 'అవినీతి రాజ్యంగా' అభివర్ణిస్తూ ప్రజల ముందు నిజాలను ఉంచుతున్నారు. వైసీపీ శ్రేణులు ప్రభుత్వం పైన ఏ చిన్న విమర్శ చేసినా కూటమి మంత్రులు ఘాటైన ఎదురుదాడికి దిగుతున్నారు. అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచిన విధానం, వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఎలా దారి మళ్లిందన్న అంశాలను ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు నిలిచిపోయాయో, పెట్టుబడులు ఎందుకు పారిపోయాయో, సంక్షేమ పథకాలు ఎందుకు రాజకీయ ఆయుధాలుగా మారాయో ప్రజలకు గుర్తు చేస్తున్నారు. అప్పటి జగన్ పాలన- ఇప్పటి కూటమి పాలన మధ్య తేడాను పోల్చి చూపుతూ వైసీపీ పాలన వైఫల్యాలను ఎండగడుతున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, అరచకాలు, ప్రజాధన దుర్వినియోగం అంశాలను మంత్రులు అవకాశం వచ్చినప్పుడల్లా ఎండగడుతున్నారు. ఒకవైపు శాఖల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మరో వైపు జగన్ పాలనపై రాజకీయ యుద్ధాన్ని ఉద్ధృతం చేస్తున్నారు. వైసీపీ శ్రేణులు ప్రభుత్వం పైన చిన్న విమర్శ చేసినా కూటమి మంత్రులు వెంటనే ఎదురుదాడికి దిగుతూ గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తున్నారు. అప్పటి పాలన- ఇప్పటి కూటమి పాలన మధ్య ఉన్న తేడాను స్పష్టంగా వివరిస్తూ ప్రజలకు వాస్తవాలు చెబుతున్నారు. మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత తదితర మంత్రులు ఒకే స్వరంతో వైసీపీ పై దాడి చేస్తున్నారు. జగన్ పాలనలో అప్పుల భారం, నిలిచిపో యిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో జరిగిన లోపా లు, అవినీతిపై ఆరోపణలను ప్రజల ముందు ఉంచుతున్నారు. మీడియా సమావేశాలు, సభలు, ఫీల్డ్ పర్యటన ల్లో ఆధారాలతో మాట్లాడుతూ వైసీపీ విమర్శలకు గట్టి సమాధానం ఇస్తున్నారు.కూటమి ప్రభుత్వం పాల నలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పను లు వేగంగా సాగుతున్నాయని, పరిపాలనలో జవాబుదారీతనం పెరిగిందని మంత్రులు చెబుతున్నా రు. ప్రజాధనం దుర్వినియోగానికి తావులేదని, ప్రతి రూపాయికి లెక్క చూపిస్తామని స్పష్టం చేస్తున్నారు. అవినీతి పై సున్నా సహనం నినాదంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అంటే సేవా భావంతో ఉండాలని ఈ పాలన చాటుతోందని మంత్రులు స్పష్టంగా చెబుతున్నారు. వైసీపీ విమర్శలకు భయపడకుండా, ప్రజలే తుది తీర్పు చెబుతారన్న నమ్మకంతో కూటమి ప్రభుత్వం రాజకీయంగా, పరిపాలనాపరంగా దూకుడుగా ముందుకెళ్తోంది. ముఖ్యంగా గత ఐదేళ్ల వైసీపీ కాలంలో చోటుచేసుకున్న అవినీతిపై మంత్రులు బహిరంగంగా మాట్లాడుతున్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారీ జగన్ పాలనలోని అక్రమాలపై అస్త్రాలు సిద్ధం చేస్తున్నారు. ఈ రాజకీయ పోరాటంలో మాటలతోనే కాదు, చర్యలతోనూ సమాధానం ఇస్తున్నారు. శాఖల నిర్వహణలో వేగం, పారదర్శకతను ప్రదర్శిస్తున్నారు.వైసీపీ శ్రేణులు విమర్శలు చేస్తే వెంటనే కూటమి మంత్రులు స్పందిస్తున్నారు. గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు కూటమి పాలనలో జరుగుతున్న మార్పులను వివరిస్తున్నారు. ఈ తేడానే ప్రజలకు స్పష్టమైన సందేశంగా మారుతోంది.మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పష్టమైన వాదనలతో ముందున్నారు. గొట్టిపాటి రవికుమార్ శాఖాపరమైన పనులతో పాటు రాజకీయంగా దూకుడు చూపుతున్నారు. కొలుసు పార్థసారథి గత నిర్ణయాలపై ఆధారాలతో ప్రశ్నలు వేస్తున్నారు. అనగాని సత్యప్రసాద్ సభల్లో వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పయ్యావుల కేశవ్ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తున్నారు.ఆనం రామనారాయణరెడ్డి పరిపాలనా లోపాలను ఎత్తిచూపుతున్నారు. నిమ్మల రామా నాయుడు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారు.వంగలపూడి అనిత మహిళా సంక్షేమంపై స్పష్టమైన దృష్టి పెడుతున్నారు.కొల్లు రవీంద్ర గతంలో నిలిచిపోయిన పనులను ముందుకు తీసుకెళు _న్నారు. కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. సత్యకుమార్ యాదవ్ యువతకు అవకాశాలపై మాట్లాడుతున్నారు. బీసీ జనార్దన్ రెడ్డి సామాజిక వర్గాల సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఎస్. సవిత సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. మంత్రులంతా ఒకే స్వరంతో వైసీపీపై దాడి చేస్తున్నారు.మీడియా సమావేశాల్లో స్పష్టమైన డేటాను ఉంచుతున్నారు. సభల్లో ప్రజల భాషలో వివరాలు చెబుతున్నారు. ఫీల్డ్‌లో పనులు చేసి చూపిస్తున్నారు. జగన్ పాలనలో జరిగిన అప్పుల భారం గుర్తు చేస్తున్నారు. అభివృద్ధి ప్రాజెక్టులు ఎలా నిలిచిపోయాయో వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో జరిగిన లోపాలను చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం వాటిని ఎలా సరిదిద్దుతోందో వివరించారు. ప్రజాధనం దుర్వినియోగం పై గట్టి ప్రశ్నలు వేస్తున్నారు. ప్రతి రూపాయి లెక్క చూపుతామనే హామీ ఇస్తున్నారు. పరిపాలనలో జవాబుదారీతనం పెరిగిందని చెబుతున్నారు. అవినీతి సహించబోమని స్పష్టం చేస్తున్నారు.వైసీపీ విమర్శలకు ఆధారాలతో సమాధానం ఇస్తున్నారు. భావోద్వేగాల కంటే వాస్తవాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజల విశ్వాసమే తమ బలం అని చెబుతున్నారు. పాలనలో వేగం కీలకమని అభిప్రాయపడుతున్నారు. ప్రతి శాఖలో సమీక్షలు నిర్వహిస్తున్నారు. అధికారులను బాధ్యతగా పనిచేయిస్తున్నారు. అభివృద్ధి పనులకు టైమ్‌లైన్‌లు ఇస్తున్నారు. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్నారు. తద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మార్పు కనిపిస్తోంది. కూటమి పాలనపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. అదే సమయంలో వైసీపీపై ప్రశ్నలు పెరుగుతున్నాయి. గత పాలనపై చర్చ జరుగుతోంది. ఈ చర్చను మంత్రులు ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వం అంటే బాధ్యత అని గుర్తు చేస్తున్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం అవసరమని అంటున్నారు.కూటమి ప్రభుత్వం అదే దారిలో నడుస్తోందని చెబుతున్నారు. అవినీతిపై సున్నా సహనం నినాదంగా మారింది. శాఖల పనితీరు గ్రాఫ్ మెరుగుపడుతోంది. అభివృద్ధి-సంక్షేమం సమతుల్యంగా కొనసాగుతోంది.ప్రజలకు నేరుగా లాభం చేకూరుతోంది. గ్రామాల్లో మార్పు కనిపిస్తోంది. పట్టణాల్లో పనులు వేగంగా సాగుతున్నాయి. యువతలో ఆశలు పెరుగుతున్నాయి. మహిళల్లో భద్రతాభావం పెరిగింది. రైతులకు మద్దతు లభిస్తోంది. ఉద్యోగులకు స్పష్టత వచ్చింది. వ్యాపార రంగానికి ప్రోత్సాహం లభిస్తోంది. మొత్తంగా కూటమి ప్రభుత్వ పాలన పై విశ్వాసం బలపడుతోంది.ఈ విజయాలకు మంత్రుల సమన్వయం కారణమని చెబుతున్నారు. ప్రభుత్వం అంటే కూటమిలా ఉండాలని ప్రజలకు స్పష్టమైన సందేశం వెళ్తోంది.

**శాఖల పనితో పాటు రాజకీయ సమరం!**

ప్రభుత్వ శాఖల పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు రాజకీయ సమరానికి మంత్రులు నాయకత్వం వహిస్తున్నారు. అధికారంలో ఉన్నా, రాజకీయంగా అప్రమత్తత తగ్గకుండా గళమెత్తుతున్నారు. శాఖల ప్రగతి సమీక్షలు, ఫీల్డ్ విజిట్లు, అధికారులతో సమన్వయం చేస్తూనేప్రతిపక్ష విమర్శలకు ఘాటుగా సమాధానం ఇస్తూ రాజకీయ రంగంలోనూ దూకుడు చూపుతున్నారు.

పాలనలో పనితీరే ఆయుధంగా, రాజకీయాల్లో ప్రజల మద్దతే బలంగా మంత్రులు ముందుకు సాగుతున్నారు. ఒకవైపు సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరోవైపు ప్రజా సమస్యలపై ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ రాజకీయ వేడి పెంచుతున్నారు.

ఇది కేవలం పరిపాలన కాదు ఇది పూర్తి స్థాయి రాజకీయ సమరం అని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**అభివృద్ధి- పారదర్శకతే కూటమి అజెండా**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనుల్లో వేగం, పాలనలో పూర్తి పారదర్శకతే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండాగా ముందుకు సాగుతోంది.

గత పాలనలో కనిపించిన గందరగోళం, అవినీతి ఆరోపణలకు చెక్ పెట్టి ప్రజలకు జవాబుదారీ పాలన అందించడమే లక్ష్యంగా కూటమి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అభివృద్ధి పనుల అమలులో నాణ్యత, కాలపరిమితి, ఖర్చులపై స్పష్టత ఉండేలా చర్యలు చేపట్టింది. ప్రతి రూపాయి ప్రజలకే ఉపయోగపడాలన్న దిశగా ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందేలా వ్యవస్థను పటిష్టం చేసింది. పాలనలో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానాలు, సమీక్ష సమావేశాలు, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణను పెంచింది. ప్రజల సమస్యలపై వేగంగా స్పందించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, అధికారుల పనితీరుకు స్పష్టమైన బాధ్యతలు నిర్దేశించింది. ఇది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదు ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందే కూటమి సంకల్పం అని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పనితీరే ప్రామాణికం ప్రజలే సాక్ష్యం!**

కూటమి ప్రభుత్వంలో మంత్రుల పని తీరుకు ప్రజల్లో మంచి స్పందన లభిస్తోంది. పదవులు భారం కాకుండా బాధ్యతగా తీసుకుంటూ, క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ పాలనకు కొత్త దిశ చూపిస్తున్నారు. కార్యాలయాలకే పరిమితం కాకుండా, గ్రామాలు-పట్టణాల్లో పర్యటిస్తూ ప్రజల మధ్యే ఉంటూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు అందిస్తున్నారు. ప్రతి శాఖలో లక్ష్యాల ఆధారంగా పనితీరును మదింపు చేస్తూ, గడువులతో కూడిన సమీక్షలు నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూసంక్షేమ పథకాలు అర్హుల వరకు చేరేలా ప్రత్యేక దృష్టి సారించారు.

ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ అధికార యంత్రాంగాన్ని చురుకుగా నడిపిస్తున్నారు. ప్రజా సమస్యలపై మంత్రుల ప్రత్యక్ష జోక్యం, క్షేత్రస్థాయి తనిఖీలు, అకస్మిక పర్యటనలు పాలనలో మార్పుకు నిదర్శనంగా మారాయి. మాటలకే పరిమితం కాకుండా, పనితోనే పాలనను చూపిస్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇది కేవలం ప్రభుత్వ పనితీరు కాదునమ్మకాన్ని

# ఒంగోలు ఎద్దులే ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం

● ఎడ్ల బల ప్రదర్శన పోటీలతో రైతుల్లో ఉత్సాహం ● జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో ఎమ్మెల్యే ఏలూరి



చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఒంగోలు జాతి ఎద్దులు మన రాష్ట్రానికి గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని గోల్కొండ గార్డెన్స్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీల 4వ రోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఏలూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెజిల్ దేశ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చేసిన పశుజాతి మన ఒంగోలు జాతి ఎద్దులేనని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ఈ జాతిని సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పోటీలు రైతుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, దేశీ పశుసంపద విలువను సమాజానికి తెలియజేస్తాయని చెప్పారు.తొలుత ఎమ్మెల్యే ఏలూరికి చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి పండుగ ముగిసినప్పటికీ చిలకలూరిపేటలో పండుగ వాతావరణం కొనసాగుతుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పత్తిపాటి పుల్లారావు చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రత్యేకతతో, విలక్షణంగా ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీల నిర్వహణ ప్రశంసనీయమని పేర్కొన్నారు.మాజీ వ్యవసాయ శాఖ మంత్రిగా పత్తిపాటి పుల్లారావు రాష్ట్రంలో ఎన్నో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వ్యవసాయం పట్ల ఆయనకున్న మక్కువకు నిదర్శనమే ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు అన్నారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నికల ముందు మాత్రమే నిర్వహిస్తారని, అయితే ఎన్నికల సమయం కాకపోయినా ఎన్నో ఏళ్లుగా నిరంతరంగా ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ పోటీల ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి మంచి సందేశం అందుతోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దక్షిణ భారతదేశం అంతటా గుర్తింపు పొందే స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. వేలాది మంది రైతులను ఉత్సాహపరుస్తూ ఆనందాన్ని పంచుతున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రం గర్వపడేలా నిర్వహిస్తున్నందుకు చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఈవెంట్ గా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడాలని సూచించారు. అనంతరం ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో విజయం సాధించిన ఎడ్ల యజమానులకు ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వెంకటేశ్వర స్వామి శాలువతో ఘనంగా సత్కరించి, మెమెంటో అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి తోపాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. కమిటీ ప్రజాప్రతినిధులు తేళ్ల సుబ్బారావు, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వర్లు,రైతులు, ఎడ్ల యజమానులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోటీదారులు, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.





# మాతా, శిశు మరణాల తగ్గింపునకు ప్రత్యేక కార్యాచరణ

● ఇందుకోసం ప్రస్తుత సేవల నాణ్యతపై జిల్లాల్లో అధ్యయనం కోసం చర్యలు ● ప్రత్యేకంగా ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాల ఏర్పాటు ● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ :మాతా, శిశు మరణాల్ని తగ్గించేందుకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యాచరణ ప్రణాళిక ను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మాతా, పుట్టిన ఏడాది లోపు శిశు మరణాలకు దారితీస్తున్న కారణాలు, వైద్యులు, సిబ్బంది అనుసరిస్తున్న విధానాల్లో ఉన్న చిన్న లోపాలు సైతం గుర్తించి వాటిని పునరావృతం కాకుండా చూసేలా తగిన సలహాలు, సూచనలతో కార్యాచరణ ప్రణాళిక ను అధికారులు సిద్ధం చేస్తారన్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాలను ఏర్పాటు చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

**ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది మృతి**

శిశువుల్లో ప్రతి వెయ్యి మందిలో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జాతీయ స్థాయిలో ప్రతి వెయ్యి మందిలో 25 మంది ప్రాణాలు విడుస్తున్నారు. దీంతో పోల్చితే రాష్ట్రంలో శిశు మరణాలు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో ప్రాణాలు విడుస్తున్న 19 మందిలో 16 మంది పుట్టిన 28 రోజుల్లోపు కన్ను మూస్తున్నారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో పరిశీలించినట్లయితే ప్రతి వెయ్యి మంది శిశు వుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

**28 రోజుల్లో జరిగే మరణాలపై స్పెషల్ ఫోకస్**

రకరకాల కారణాలతో ప్రసవం ముందు, ఆ తర్వాత కొందరు, కొన్ని రోజులు గడిచిన అనంతరం ఇంకొందరు శిశువులు ప్రాణాలు విడుస్తున్నారు. ఏడాది లోపు వయసు కలిగి జరిగే శిశు మరణాల్లో... పుట్టిన 28 రోజుల్లో జరిగే నవజాత శిశు మరణాలు ఎక్కువగా ఉంటున్నాయి. వీటిపై కూడా రాష్ట్రలో స్టడీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన రిపోర్టింగ్ సిస్టంలో మార్పు జరిగేలా యాక్షన్ ప్లాన్లో ప్రతిపాదించనున్నారు.

**యునిసెఫ్, డబ్ల్యూహెచ్ ఓ సహకారం**

నవజాత శిశు మరణాలను నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఆసుపత్రుల్లో గర్భిణిలు,మాతా, నవజాత శిశువులకు అందుతున్న వైద్యం, ప్రసవ సమయంలో అనుసరిస్తున్న విధానాల్లో లోపాలను (గ్యాప్ అసెస్మెంట్) గుర్తిస్తున్నారు. యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహకారంతో క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు, ఇతర అంశాలను ఎలా పరిశీలించాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం పంపించిన ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్ ఫ్రేమ్ వర్క్ ను అధికారులు అనుసరిస్తున్నారు

**ప్రభుత్వాసుపత్రుల సందర్శన**

ఈ క్రమంలో జిల్లాల వారీగా ముగ్గురు సీనియర్ వైద్యులతో ప్రత్యేక పరిశీలక బృందాలను వైద్య ఆరోగ్య శాఖ నియమించింది. ఈ బృందంలో చిన్న పిల్లల వైద్యులు, గైనకాలజిస్టు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు ఉన్నారు. ఈ బృందాలు సదరు జిల్లాల్లోని అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి. గర్భిణిలకు అందుతున్న వైద్య సేవలు, ఐదేళ్లలోపు వయసు కలిగిన చిన్నారుల వరకు వివిధ దశల్లో అందుతున్న వైద్య సేవల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తాయి. నవజాత శిశు మరణాల వివరాలు కూడా సేకరిస్తారు. అదేవిధంగా గర్భిణిలు, తల్లుల నుంచి కూడా వారికి అందుతున్న క్లినికల్ కేర్ కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటాయి. వీటి ఆధారంగా ప్రతి జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయానికి యథాస్థితి నివేదికలు అందుతాయని, వీటిని క్రోడికరించి రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక ను రూపొందిస్తామని మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ వివరించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ లో కూడా యాక్షన్ ప్లాన్ తయారు చేస్తామన్నారు.

**పరిశీలక బృందాలకు ప్రత్యేక కార్యశాల :** రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాడియన్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా జిల్లాల్లో ఏ విధంగా సమాచారాన్ని సేకరించాలన్న దానిపై పరిశీలక బందాల్లోని సభ్యులకు విజయవాడలో ప్రత్యేకంగా కార్యశాల (సదస్సు)ను బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ (మెటర్నల్ చైల్డ్ హెల్త్), సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎల్బీఎస్ హెచ్ దేవి మాట్లాడుతూ మాతా శిశు మరణాల తగ్గింపునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తూ ఇంకా దృష్టిపెట్టాల్సిన అంశాలపై పరిశీలక బృందాలకు అవగాహన కల్పించారు.అలాగే యునిసెఫ్ ముఖ్య ప్రతినిధులు, వైద్యులు శ్రీధర్, సలీమా (హెల్త్ స్పెషలిస్టులు), నాగేంద్ర (ఎంసీహెచ్ కన్సల్టెంటెంట్), డబ్ల్యూహెచ్ ఓ ఢిల్లీ ప్రతినిధులు డాక్టర్ దీపాంకర్, వికాస్ మాట్లాడుతూ ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్ ఆధారంగా మాతా, నవజాత శిశు ఆరోగ్యపై స్టడీ ఎలా జరగాలన్న దానిపై కూలంకుషంగా వివరించారు. దీనికి అనుగుణంగా తయారయ్యే ప్రణాళిక భవిష్యత్తు తరాలకు ఓ దిక్సూచిగా ఉంటుందని అధికారులు వివరించారు.

## అమెరికాలో తెలుగు వారికి ఇక గడ్డు కాలమేనా?

అమెరికాలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్థిక మరియు రాజకీయ మార్పులు తెలుగు రాష్ట్రాల నుండి వెళ్లే నిపుణులను, విద్యార్థులను కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా దశాబ్దాలుగా అమెరికాలో బలమైన ఐటీ సామ్రాజ్యాన్ని నిర్మించిన దక్షిణ భారతీ యులపై ప్రస్తుతం ఒక రకమైన 'పరోక్ష నిఘా' పెరిగిందని విశ్లేషణలు వినిపిస్తు న్నాయి. అమెరికా ప్రభుత్వం చేపట్టిన కొత్త ఇమ్మిగ్రేషన్ ఆపరేషన్లు మరియు వీసా నిబంధనల కఠినతరం వెనుక ఉన్న అసలు కారణం ప్రాంతీయ వివక్ష కాకపోయి నప్పటికీ, ఈ నిబంధనల ప్రభావం మాత్రం అధికంగా దక్షిణ భారతీయ నిపుణుల పైనే పడుతోంది. ఎందుకంటే అమెరికాలోని భారతీయ ఐటీ ఉద్యోగులు మరియు హెచ్-1బి వీసా హోల్డర్లలో దాదాపు 60% నుండి 70% వరకు తెలుగు, తమిళ, కన్నడ మరియు మలయాళీ మూలాలు ఉన్నవారే కావడమే దీనికి ప్రధాన కారణం. ఇటీవల అమెరికా హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ మరియు ఐసిఈ విభాగాలు వీసా దుర్వినియోగం మరియు నిబంధనల ఉల్లంఘనలపై ఉక్కుపాదం మోపుతున్నాయి. ముఖ్యంగా 'ఆపరేషన్ పారిస్' వంటి తనిఖీలు మరియు ఐటీ కన్సల్టెన్సీలపై జరుగు తున్న దాడులు నేరుగా తెలుగు రాష్ట్రాల నుండి వెళ్లే గ్రాడ్యుయేట్లను ప్రభావితం చేస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా దరఖాస్తు రుసుమును పెంచడంతో పాటు, ఒక పిటిషన్‌కు దాదాపు వ100,000 (సుమారు 83 లక్షలు) వరకు అదనపు చెల్లింపులు లేదా కఠినమైన పూచీకత్తులు ఉండాలని ప్రతిపాదిస్తోంది. దీనివల్ల మధ్యతరగతి విద్యార్థులు విదేశీ విద్య కోసం చేసే అప్పులు మరియు అక్కడ పొందే ఉద్యోగ అవకాశాల మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడుతోంది.

దక్షిణ భారతీయుల పట్ల పెరుగుతున్న ఈ 'టార్గెటింగ్' అనే భావనకు మరో ముఖ్య కారణం వలసదారుల బహిష్కరణలు. 2025-2026 ప్రారంభంలో అమెరికా నుండి వెనక్కి పంపబడిన భారతీయుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గణాంకాల ప్రకారం, అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిలో భారతీయులు మూడవ స్థానంలో ఉన్నారు. ఇటీవల జరిగిన ఒక భారీ బహిష్కరణ ఆపరేషన్?లో దాదాపు 104 మంది భారతీయులను మిలిటరీ విమానాల ద్వారా వెనక్కి పంపడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఇందులో ఎక్కువ శాతం మంది పంజాబ్, హర్యానా మరియు గుజరాత్ వారు ఉన్నప్పటికీ, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉంటున్న దక్షిణ భారత ఐటీ నిపుణులపై నిఘా పెరగడం వారి కెరీర్‌కు గొడ్డలిపెట్టుగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం 'అమెరికా ఫస్ట్' నినాదంతో స్థానిక ఉద్యోగాల రక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇది అమెరికాలోని తెలుగు విద్యార్థులకు మరియు దక్షిణ భారత ఐటీ సంస్థలకు పెద్ద సవాలుగా మారింది. డిజిటల్ మాధ్యమాల్లో 'దక్షిణ భారతీయులపై దాడులు' లేదా 'టార్గెటెడ్ ఆపరేషన్లు' అనే హెడ్ లైన్స్ కనిపిస్తున్నా, వాస్తవానికి అది ఇమ్మిగ్రేషన్ నిబంధనల అమలులో భాగంగా జరుగుతున్న ప్రక్రియే. అయితే, ఈ ప్రక్రియలో అత్యధికంగా నష్టపోతున్నది మన వారే కావడం ఆందోళన కలిగిస్తోం ది. భవిష్యత్తులో అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులు "క్వాలిటీ ఓవర్ క్వాంటిటీ" అనే సూత్రాన్ని పాటించాలి. కేవలం వీసా కోసం ఏదో ఒక సాధారణ యూని వర్సిటీలో చేరడం ఇకపై సాధ్యం కాదు. యూనివర్సిటీ ఎంపికలో జాగ్రత్త వహించి, ఏఐ , సైబర్ సెక్యూరిటీ, హెల్త్?కేర్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో నైపు ణ్యం సాధించాలి. అలాగే, తమ ఆర్థిక మూలాలను నిరూపించుకోవడంలో ఎటు వంటి అవకతవకలు ఉండకూడదు. బ్యాంక్ స్టేట్?మెంట్లు, లోన్ డాక్యుమెంట్లు స్పష్టంగా ఉండాలి. అమెరికాలో అడుగుపెట్టిన తర్వాత డ్రైవింగ్ రూల్స్ నుండి యూనివర్సిటీ అటెండెన్స్ వరకు ప్రతి చిన్న చట్టాన్ని గౌరవించడం తప్పనిసరి. ఎందుకంటే చిన్నపాటి ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘన కూడా వీసా రద్దుకు దారితీసే అవకాశం ఉందని అమెరికా ఎంబసీ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. ఐటీ నిపుణుల విషయానికి వస్తే, హెచ్-1బి వీసా సెలక్షన్ ప్రక్రియ ఇప్పుడు 'లాటరీ' నుండి 'వేతన ఆధారిత' విధానానికి మారుతోంది. అంటే ఎక్కువ జీతం మరియు అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత లభిస్తుంది. కాబట్టి, యువ నిపుణులు తమ స్కిల్ సెట్?ను పెంచుకుని, అగ్రశ్రేణి కంపెనీలలో స్థానం సంపాదించడానికి ప్రయత్నించాలి. కేవలం ఒకే దేశంపై ఆధారపడకుండా కెనడా, యూరప్ లేదా ఆస్ట్రేలియా వంటి ప్రత్యామ్నాయ దేశాల వీసా విధానాలను కూడా పరిశీలించడం మంచిది. అమెరికాలో ఉన్న తెలుగు సంఘాలు (తానా,నాటా మొదలైనవి) మరి యు లీగల్ సర్వీసెస్ సంస్థలతో టచ్‌లో ఉండటం వల్ల ఏవైనా ఇబ్బందులు ఎదురై నప్పుడు సరైన దిశానిర్దేశం లభిస్తుంది. అమెరికాలో పరిస్థితులు క్లిష్టంగా మారుతున్న మాట వాస్తవమే అయినా, నైపుణ్యం మరియు చట్టబద్ధత కలిగిన వారికి అవకాశాలు ఎప్పుడూ ఉంటాయి. మారుతున్న నిబంధనలకు అనుగుణంగా మనల్ని మనం మలచుకోవడమే ఈ సంక్షోభానికి అసలైన పరిష్కారం. భారతీయ కంపెనీలు కూడా ఇప్పటికే తమ వ్యూహాలను మార్చుకుని అమెరికాలో స్థానిక నియామకాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి, ఇది పరోక్షంగా మన ఐటీ రంగంపై ఒత్తిడిని తగ్గిస్తుంది. భవిష్యత్తులో విజయం సాధించాలంటే కేవలం కష్టపడటమే కాకుండా, అంతర్జాతీయ చట్టాల పట్ల అవగాహన మరియు ముందస్తు ప్రణాళికను కలిగి ఉండటం అత్యవసరం. అమెరికా వెళ్లాలనుకునే తెలుగు విద్యార్థులు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. కేవలం పేరున్న యూనివర్సిటీలకు వెళ్లడమే కాకుండా, వీసా నిబంధనలు, ఐటీ రంగంలోని మార్పులు మరియు అక్కడ జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. కేవలం కన్సల్టెన్సీల ద్వారా అక్రమ మార్గాల్లో ఉద్యోగాలు పొందే ప్రయత్నం చేయడం ఇప్పుడు అత్యంత ప్రమాదకరం. ఉన్నతమైన నైపుణ్యం మరియు సరైన డాక్యుమెంటేషన్ ఉంటేనే అమెరికాలో నిలదొక్కుకోవడం సాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యార్థులు తమ విద్యా ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అమెరికాలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, కేవలం విదేశీ అవకాశాల మీదనే ఆధారపడకుండా భారతదేశంలోనే ఉండి తమ నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలి మరియు ఇక్కడి అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలి అనే అంశంపై వివరణాత్మక విశ్లేషణ ఇక్కడ ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఒకప్పుడు "బ్రెయిన్ డ్రెయిన్" (మేధో వలస) అని పిలవబడే పరిస్థితి ఇప్పుడు "బ్రెయిన్ గెయిన్" గా మారుతోంది. అమెరికా వంటి దేశాల్లో వీసా ఆంక్షలు మరియు ఆర్థిక అస్థిరత పెరుగుతున్న తరుణంలో, మన దేశంలోనే అంతర్జాతీయ స్థాయి జీతాలు మరియు సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తున్నాయి. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (+జజం) భారతదేశంలో తమ కార్యాలయాలను విస్తరించడం వల్ల, అమెరికా వెళ్లకుండానే ఇక్కడి నుండే ప్రపంచ స్థాయి ప్రాజెక్టులపై పనిచేసే అవకాశం తెలుగు యువతకు లభిస్తోంది. ఇది కేవలం ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబానికి దగ్గరగా ఉంటూ సామాజిక భద్రతను కూడా కల్పిస్తుంది. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్టప్ విప్లవం యువతకు ఒక గొప్ప వేదికగా నిలిచింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్?గా భారత్ ఎదిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫిన్?టెక్, ఎడ్-టెక్ మరియు సెమీకండక్టర్ తయారీ వంటి రంగాల్లో భారత్ ఇప్పుడు గ్లోబల్ హబ్?గా మారుతోంది. విదేశాలకు వెళ్లాలనే ఆలోచన ఉన్న విద్యార్థులు, మన దేశంలోని ఐఐటీ , ఐఐఎం లేదా ఇతర ప్రతిష్టాత్మక సంస్థలలో లభించే శిక్షణను గమనిస్తే, ఇక్కడి నైపుణ్యం ఏ దేశానికీ తీసిపోదని అర్థమవుతుంది. సొంత దేశంలోనే ఒక స్టార్టప్?ను ప్రారంభించడం లేదా ఇక్కడి కంపెనీలలో కీలక బాధ్యతలు చేపట్టడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఇది సరైన సమయం. నైపుణ్యాభివృద్ధి విషయంలో భారత్ ఇప్పుడు ప్రపంచ ప్రమాణాలను అందుకుంటోంది. డిజిటల్ ఇండియా మరియు మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. విదేశాల్లో ఎదురయ్యే జాతి వివక్ష లేదా ఇమ్మిగ్రేషన్ వేధింపులు వంటి సమస్యలు మన దేశంలో ఉండవు. పైగా, భారతదేశంలో జీవన వ్యయం అమెరికాతో పోలిస్తే చాలా తక్కువ, దీనివల్ల ఇక్కడ సంపాదించే పది లక్షల రూపాయల విలువ అమెరికాలోని భారీ జీతాల కంటే ఎక్కువ పొదుపును ఇస్తుంది. అందువల్ల, విదేశీ ప్రయాణం అనేది కేవలం ఒక అనుభవం కోసం ఉండాలి తప్ప, అదే జీవిత పరమావధి కాకూడదు. మన నైపుణ్యం మన దేశాభివృద్ధికి తోడ్పడినప్పుడే మన విద్యకు సార్థకత లభిస్తుంది. భవిష్యత్తు అనేది కేవలం ఒక దేశానికో లేదా ఒక కరెన్సీకో పరిమితం కాదు. ఎక్కడ ప్రతిభ ఉంటే అక్కడ గౌరవం ఉంటుంది. భారతదేశం తన ఆర్థిక మూలాలను పటిష్టం చేసుకుంటూ, తన పౌరులకు అండగా నిలుస్తున్న ఈ సమయంలో, మన మేధస్సును దేశాభివృద్ధికి వినియోగించడం ద్వారా భారత్?ను "విశ్వగురువు"గా నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఆత్మవిశ్వాసంతో కూడిన భారత్ మాత్రమే ఈ ప్రపంచ ఆర్థిక యుద్ధంలో విజేతగా నిలవగలదు.

# అమెరికా గుత్తాధిపత్యానికి 'బ్రిక్స్' బ్రేక్

- పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న కూటమి
- దిశ మార్చుకోనున్న ప్రపంచ ఆర్థిక ముఖచిత్రం
- కొత్త పుంతలు తొక్కనున్న 'ఈ-రూపాయి' మరియు యూపీఐ సాంకేతికతలు
- శక్తివంతమైన ఆర్థిక ఆయుధంగా మారనున్న డిజిటల్ రూపం
- అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ వినియోగాన్ని తగ్గించేలా డీ-డాలరైజేషన్




తేజస్విని
హైదరాబాద్

2026 నాటికి భారత దేశం బ్రిక్స్ సదస్సుకు నాయకత్వం వహించబోతున్న తరుణంలో, "డీ-డాలరైజేషన్" అనేది కేవలం చర్చగా కాకుండా ఒక ఆచరణాత్మక లక్ష్యంగా మారుతోంది. అమెరికా తన ఆర్థిక వ్యవస్థను రాజకీయ ఆయుధంగా మలచుకోవడం, డాలర్ విలువలో అస్థిరత వంటి కారణాలు అనేక దేశాలను సొంత కరెన్సీల వైపు మళ్లేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశం ప్రవేశపెట్టిన 'ఈ-రూపాయి' మరియు యూపీఐ వంటి సాంకేతికతలు ప్రపంచ వాణిజ్య సరళిని మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి. బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ (పిపిపి ప్రాతిపదికన) ఇప్పటికే జి7 దేశాలను అధిగమించి 36.7% కి చేరుకుంది. ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, ప్రపంచ సంపద ,అధికార కేంద్రం పశ్చిమం నుండి తూర్పుకు మళ్లుతోందని చెప్పడానికి ఒక బలమైన సంకేతం.

**డీ-డాలరైజేషన్: అవసరం - పరిణామాలు**

అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ వినియోగాన్ని క్రమంగా తగ్గించడాన్నే డీ-డాలరైజేషన్ అంటారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన 'బ్రెట్టన్ వుడ్స్' వ్యవస్థ ద్వారా డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా మారింది. అయితే, ఇటీవల అమెరికా వివిధ దేశాలపై విధిస్తున్న ఆర్థిక ఆంక్షలు మరియు డాలర్ నెట్?వర్క్ (స్విఫ్ట్) నుండి రష్యా వంటి దేశాలను తొలగించడం వల్ల, ఇతర దేశాల్లో తమ భద్రతపై ఆందోళన మొదలైంది. ఒక దేశం యొక్క ఆర్థిక భవిష్యత్తును అమెరికా పాలసీలు శాసించడం పట్ల బ్రిక్స్ దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 58% విదేశీ మారక నిల్వలు డాలర్లలోనే ఉన్నాయి, కానీ 20ఏళ్ల క్రితం ఇది 70% కంటే ఎక్కువగా ఉండేది. ఈ తగ్గుదల ప్రపంచ దేశాలు తమ నిల్వలను వైవిధ్యపరుచుకుంటున్నాయని సూచిస్తోంది. బ్రిక్స్ దేశాలు తమలో తాము జరిపే వ్యాపారాన్ని స్థానిక కరెన్సీలలో (ఉదాహరణకు రూపాయి-రూబుల్, లేదా యువాన్) జరపడం ప్రారంభించాయి. దీనివల్ల డాలర్ డిమాండ్ తగ్గి, ఆ దేశాల కరెన్సీలకు అంతర్జాతీయంగా గుర్తింపు మరియు స్థిరత్వం లభిస్తుంది.

**డీ-డాలరైజేషన్ వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం** 'కరెన్సీ రిస్క్' తగ్గడం. సాధారణంగా ఏ దేశమైనా వస్తువులను కొనుగోలు చేయాలంటే ముందుగా డాలర్లను కొని, ఆ తర్వాతే వ్యాపారం చేయాలి. ఈ ప్రక్రియలో డాలర్ విలువ పెరిగితే, కొనే దేశంపై అదనపు భారం పడుతుంది. ఈ భారాన్ని తగ్గించుకోవడానికి బ్రిక్స్ దేశాలు ఒక ఉమ్మడి చెల్లింపుల వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాయి. ఇది అమలులోకి వస్తే, అంతర్జాతీయ వాణిజ్యం మరింత ప్రజాస్వామ్యబద్ధంగా మారుతుంది. బ్రిక్స్ దేశాలు డాలర్?కు పూర్తి ప్రత్యామ్నాయంగా ఒక 'ఉమ్మడి కరెన్సీ'ని తీసుకురావాలని తీవ్రంగా యోచిస్తున్నాయి. ఇది యూరోపియన్ యూనియన్?లోని 'యూరో' వలె ఉండవచ్చు లేదా కేవలం అంతర్జాతీయ వాణిజ్య స్థిరత్వానికి ఉపయోగపడే ఒక 'యూనిట్'గా ఉండవచ్చు. ఈ కరెన్సీని బంగారం లేదా ఇతర విలువైన లోహాలతో అనుసంధానం చేయడం ద్వారా, దీనికి ప్రపంచవ్యాప్తంగా నమ్మకాన్ని కల్పించాలని చూస్తున్నారు. దీనివల్ల ఏ ఒక్క దేశపు సెంట్రల్ బ్యాంక్ నిర్ణయాలపైనా ఆధారపడాల్సిన అవసరం ఉండదు.

ఈ కొత్త కరెన్సీ అమల్లోకి వస్తే, అది ప్రపంచ చమురు మార్కెట్?ను శాసిస్తుంది. ఎందుకంటే బ్రిక్స్ ప్లస్ కూటమిలో సౌదీ అరేబియా, యూఏఈ, రష్యా మరియు ఇరాన్ వంటి ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి దేశాలు ఉన్నాయి. ఈ దేశాలన్నీ తమ చమురును బ్రిక్స్ కరెన్సీలో విక్రయించడం ప్రారంభిస్తే, డాలర్ డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా గణనీయంగా పడిపోతుంది. ఇది అమెరికా ఆర్థిక ఆధిపత్యానికి ఒక చారిత్రాత్మక ముగింపు పలకవచ్చు.

**భారతీయ ఈ-రూపాయి:**

భారతదేశం ప్రవేశపెట్టిన సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ లేదా 'ఈ-రూపాయి' కేవలం నగదుకు డిజిటల్ రూపం మాత్రమే కాదు, అది ఒక శక్తివంతమైన ఆర్థిక ఆయుధం. భౌతిక నోట్ల ముద్రణ, రవాణా మరియు నిర్వహణ ఖర్చులను తగ్గించడంతో పాటు, బ్లాక్‌చెయిన్ సాంకేతికత ఆధారంగా సురక్షితమైన లావాదేవీలకు ఇది హామీ ఇస్తుంది. ప్రస్తుతానికి దేశీయంగా పైలట్ ప్రాజెక్ట్ కింద ఉన్న ఈ-రూపాయి, త్వరలోనే సరిహద్దు దాటి అంతర్జాతీయ వాణిజ్యంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉంది. బ్రిక్స్ దేశాల మధ్య చెల్లింపుల కోసం ఈ-రూపాయిని ఉపయోగించడం వల్ల లావాదేవీల వేగం అనూహ్యంగా పెరుగుతుంది. ప్రస్తుతం ఒక దేశం నుండి మరో దేశానికి డబ్బు పంపాలంటే 'కరస్పాండెంట్ బ్యాంకింగ్' వ్యవస్థ ద్వారా రోజుల తరబడి సమయం పడుతుంది మరియు అధిక ఫీజులు చెల్లించాలి. కానీ ఈ-రూపాయి ద్వారా నేరుగా సెంట్రల్ బ్యాంకుల మధ్య క్షణాల్లో లావాదేవీలు పూర్తవుతాయి. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు నిర్వహణ ఖర్చులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో మన వస్తువులు మరింత చౌకగా లభిస్తాయి.
ముఖ్యంగా 2026 బ్రిక్స్ సదస్సు నాటికి, భారత్ తన డిజిటల్ కరెన్సీని ఇతర బ్రిక్స్ దేశాల డిజిటల్ కరెన్సీలతో అనుసంధానం చేసే ప్రణాళికను సిద్ధం చేస్తోంది.

> ప్రస్తుత ప్రపంచ ఆర్థిక ముఖచిత్రం ఒక కీలకమైన మలుపులో ఉంది. దశాబ్దాలుగా అంతర్జాతీయ వాణిజ్యంపై అమెరికా డాలర్ చలాయించిన తిరుగులేని ఆధిపత్యం ఇప్పుడు సవాళ్లను ఎదుర్కొంటోంది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, మరియు దక్షిణాఫ్రికా దేశాలతో ఏర్పడిన బ్రిక్స్ కూటమి, ఇప్పుడు మరిన్ని శక్తివంతమైన దేశాల చేరికతో 'ప్రపంచ దక్షిణ దేశాల' యొక్క గొంతుకగా మారింది. కేవలం అభివృద్ధి చెందుతున్న దేశాల వేదికగా మాత్రమే కాకుండా, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలకు ప్రత్యామ్నాయంగా ఈ కూటమి ఎదుగుతోంది.

దీనివల్ల చమురు సరఫరా చేసే రష్యా లేదా యూఏఈ వంటి దేశాలకు మనం నేరుగా ఈ-రూపాయిలో చెల్లింపులు చేయవచ్చు. ఇది కేవలం డాలర్?పై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, రూపాయిని అంతర్జాతీయంగా ఒక బలమైన కరెన్సీగా నిలబెడుతుంది. మన దేశం యొక్క డిజిటల్ మౌలిక సదుపాయాలు ప్రపంచానికే ఒక రోల్ మోడల్ కానున్నాయి.

**ప్రపంచంపై ప్రభావం:**

బ్రిక్స్ దేశాల ఆర్థిక బలోపేతం మరియు డీ-డాలరైజేషన్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఒక 'మల్టీ-పోలార్' (బహుళ ధ్రువ) ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకునే వడ్డీ రేట్ల నిర్ణయాలపై ఆధారపడి ఉంది. అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే, పేద దేశాల్లో పెట్టుబడులు తగ్గిపోయి ఆ దేశాల కరెన్సీలు పతనమవుతున్నాయి. ప్రత్యామ్నాయ కరెన్సీలు అందుబాటులోకి వస్తే, ఈ తరహా ఆర్థిక అస్థిరత తగ్గుతుంది మరియు చిన్న దేశాలకు రక్షణ లభిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య ఖర్చులు తగ్గడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం డాలర్ మారకం మరియు బ్యాంకింగ్ ఛార్జీల రూపంలో వ్యాపారులు భారీగా నష్టపోతున్నారు. బ్రిక్స్ ప్రతిపాదిస్తున్న స్థానిక కరెన్సీ చెల్లింపుల వల్ల ఏటా బిలియన్ల కొద్దీ డాలర్ల సేవింగ్స్ జరుగుతాయి. ఈ మిగులు నిధులను అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మౌలిక సదుపాయాలు, విద్య మరియు వైద్య రంగాలపై ఖర్చు చేయవచ్చు. దీనివల్ల గ్లోబల్ సౌత్ దేశాల్లో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. ఈ మార్పు వల్ల గ్లోబల్ ఫైనాన్షియల్ గవర్నెన్స్?లో పారదర్శకత పెరుగుతుంది. ఐఎంఎఫ్ మరియు ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలలో సంస్కరణల కోసం బ్రిక్స్ ఒత్తిడి చేస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఓటింగ్ హక్కులు పెరగడం మరియు మరిన్ని వనరులు అందడం దీనివల్ల సాధ్యమవుతుంది. మొత్తానికి, బ్రిక్స్ దేశాల ఐక్యత మరియు ఈ-రూపాయి వంటి ఆవిష్కరణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత సమతుల్యంగా, సురక్షితంగా మరియు అందరికీ అందుబాటులో ఉండేలా మారుస్తాయి.

**సామాన్య ప్రజలపై ప్రభావం:**

సాధారణంగా అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు సామాన్యుడికి సంబంధం లేనివని అనుకుంటాం, కానీ డీ-డాలరైజేషన్ వల్ల వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. మనం దిగుమతి చేసుకునే ముడి చమురు, వంట నూనెలు మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు డాలర్ విలువపై ఆధారపడి ఉంటాయి. రూపాయి బలపడి, మనం నేరుగా ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకుంటే, పెట్రోల్ మరియు డీజిల్ ధరలు స్థిరంగా ఉంటాయి, ఇది నిత్యావసర వస్తువుల ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తుంది. రెండవది, విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు మరియు ప్రవాస భారతీయులకు ఇది పెద్ద ఊరట. ప్రస్తుతం విదేశాలకు డబ్బు పంపాలన్నా లేదా అక్కడి నుండి ఇండియాకు పంపాలన్నా బ్యాంకులు భారీగా 'కన్వర్షన్ ఛార్జీలు' వసూలు చేస్తున్నాయి. ఈ-రూపాయి మరియు బ్రిక్స్ పేమెంట్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే, తక్కువ ఖర్చుతో, తక్షణమే నగదు బదిలీ జరుగుతుంది. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు వేల రూపాయల ఆదా అవుతుంది., రూపాయి అంతర్జాతీయ కరెన్సీగా మారితే, విదేశీ ప్రయాణాలు చేసే భారతీయులకు సౌకర్యంగా ఉంటుంది. అనేక దేశాల్లో డాలర్లతో పనిలేకుండా నేరుగా రూపాయి కార్డులు లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. ఇది సామాన్యుడికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడమే కాకుండా, రూపాయిపై అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. మన పొదుపు మొత్తాలకు ప్రపంచ మార్కెట్లో మరింత విలువ లభిస్తుంది.

**ఐటీ - ఎగుమతి రంగాలపై ప్రభావం:**

భారతదేశ ఐటీ రంగం ప్రధానంగా అమెరికా మరియు యూరోపియన్ మార్కెట్లపై ఆధారపడి ఉంది. ప్రస్తుతం ఐటీ కంపెనీల ఆదాయం డాలర్లలో వస్తుంది, కాబట్టి డాల ర్ విలువ పడిపోతే కొంత ఆందోళన కలగడం సహజం. అయితే, బ్రిక్స్ దేశాల మార్కెట్లు (రష్యా, బ్రెజిల్, సౌదీ అరేబియా మొదలైనవి) భారతీయ ఐటీ కంపెనీలకు కొత్త అవకాశాలను కల్పిస్తాయి. కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల కోసం ఈ దేశాలతో నేరుగా ఒప్పందాలు చేసుకోవచ్చు. డిజిటల్ కరెన్సీ వల్ల సాఫ్ట్?వేర్ సేవల ఎగుమతి సులభతరం అవుతుంది. చిన్న మరియు మధ్యతరహా ఐటీ కంపెనీలు అంతర్జాతీయ లావాదేవీల ఫీజుల భారం భరించలేక ఇబ్బంది పడుతుంటాయి. ఈ-రూపాయి ద్వారా సెటిల్?మెంట్లు జరిగితే, బ్యాంకింగ్ మధ్యవర్తుల అవసరం తగ్గి, ప్రాజెక్ట్ ఖర్చులు తగ్గుతాయి. ఇది భారతీయ కంపెనీలు ప్రపంచ మార్కెట్లో మరింత పోటీనిచ్చేలా మారుస్తుంది. అంతేకాకుండా, భారతదేశం యొక్క 'ఫిన్?టెక్' నైపుణ్యానికి విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. బ్రిక్స్ దేశాలు తమ స్వంత చెల్లింపుల వ్యవస్థను నిర్మించుకోవాలనుకుంటున్నాయి, దీనికి కావాల్సిన సాంకేతికతను అందించడంలో భారతీయ ఐటీ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారు. ఇది దేశంలో లక్షలాది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే కాకుండా, సాఫ్ట్?వేర్ రంగంలో భారత్?ను ప్రపంచ గురువుగా నిలబెడుతుంది.

**3. భవిష్యత్తు సవాళ్లు - భారత్ సిద్ధత:**

ఈ ఆర్థిక విప్లవం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో, అన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డాలర్ ఆధిపత్యాన్ని వదులుకోవడానికి అమెరికా సులభంగా ఒప్పుకోదు, ఇది కొన్నిసార్లు అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు దారితీయవచ్చు. భారత ప్రభుత్వం ఇటు బ్రిక్స్ దేశాలతో స్నేహాన్ని కొనసాగిస్తూనే, అటు పాశ్చాత్య దేశాలతో ఉన్న సంబంధాలను సమతుల్యం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దౌత్యపరమైన వ్యూహం భారత ఆర్థిక భవిష్యత్తుకు కీలకం. మన దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థను డిజిటల్ రూపాయికి అనుగుణంగా మరింత బలోపేతం చేయాలి. సైబర్ సెక్యూరిటీ మరియు డేటా ప్రైవసీ వంటి అంశాలపై గట్టి నిఘా ఉంచాలి. బ్రిక్స్ దేశాల మధ్య కరెన్సీ విలువల్లో హెచ్చుతగ్గులు వచ్చిన పుడు, మన ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా ఉండేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అప్రమత్తంగా ఉండాలి. సాంకేతికత పెరిగే కొద్దీ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా డిజిటల్ అక్షరాస్యతను పెంచడం ఒక పెద్ద సవాలు. అయితే, భారత్ ఇప్పటికే యూపీఐ విజయంతో తన సత్తా చాటింది. 2026 నాటికి మనం మరింత పరిణతి చెందిన ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. ప్రపంచం ఇప్పుడు కేవలం డాలర్ వైపు కాకుండా, స్థిరత్వం మరియు సాంకేతికత ఉన్న రూపాయి వైపు కూడా చూస్తోంది. ఈ మార్పు కేవలం ప్రభుత్వాలకు మాత్రమే కాదు, ప్రతి భారతీయ పౌరుడికి ఆర్థికంగా మేలు చేసే ఒక సువర్ణ అవకాశం. బ్రిక్స్ మరియు డీ-డాలరైజేషన్ అనేవి ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నాయి. దశాబ్దా లుగా ఉన్న ఏకధ్రువ ఆర్థిక ఆధిపత్యం నుండి బహుళ ధ్రువ వ్యవస్థ వైపు ప్రయా ణం మొదలైంది. ఇది కేవలం అమెరికాకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రక్రియ కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మరింత పారదర్శకత, సమానత్వం మరియు స్థిరత్వం కోసం జరుగుతున్న పోరాటం. ఇందులో భారతదేశం తన 'ఈ-రూపాయి' మరియు బలమైన ఆర్థిక విధానాలతో ప్రపంచానికి దిక్సూచిలా నిలవబోతోంది. భవిష్యత్తులో మనం చూసే ఆర్థిక వ్యవస్థ ఇప్పుడున్న దానికంటే చాలా భిన్నంగా ఉంటుంది. డిజిటల్ కరెన్సీలు సరిహద్దులను చెరిపేస్తాయి, మధ్యవర్తుల దోపిడీ తగ్గుతుంది మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు తమ వనరులపై పూర్తి అధి,కారం లభిస్తుంది. 2026 బ్రిక్స్ సదస్సు ఈ మార్పులకు ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. భారతదేశం ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడం ఖాయం. మార్పు అనేది అనివార్యం. డాలర్ స్థానాన్ని మరో కరెన్సీ భర్తీ చేస్తుందా లేదా అనేక కరెన్సీలు కలిసి ప్రపంచాన్ని నడిపిస్తాయా అన్నది కాలమే నిర్ణయిస్తుంది. కానీ, ఈ ప్రక్రియలో సాధారణ పౌరులకు తక్కువ ధరలు, వేగవంతమైన సేవలు మరియు మెరుగైన అవకాశాలు లభిస్తే, అది నిజమైన ఆర్థికాభివృద్ధి అనిపించుకుంటుంది. భారత్ చేపట్టిన ఈ డిజిటల్ విప్లవం ప్రపంచ శాంతికి మరియు శ్రేయస్సుకు పునాది కావాలని ఆశిద్దాం.

# డీప్‌ఫేక్‌తో డీప్ డేంజర్‌లో యువతరం



సి.హెచ్.ప్రతాప్
98660 71785

డిజిటల్ విప్లవం మానవ జీవనశైలిని సమూలంగా మార్చేసి, సౌకర్యాలను చేరువ చేసిన మాట వాస్తవమే అయినా, అదే సమయంలో అనేక అదృశ్య ముప్పులను కూడా మన ముందుకు తెచ్చింది. ప్రస్తుత తరుణంలో సాంకేతిక ప్రపంచాన్ని వణికిస్తున్న అత్యంత ప్రమాదకరమైన అంశం 'డీప్?ఫేక్'. కృత్రిమ మేధ అండతో సృష్టించబడుతున్న ఈ కంటెంట్, నిజానికీ అబద్ధానికీ మధ్య ఉండే సన్నని గీతను పూర్తిగా చెరిపేస్తూ సామాజిక విలువలపై దాడి చేస్తోంది. ఇది కేవలం ఒక వినోద సాధనంగా కాక, సమాజాన్ని పెడదోవ పట్టించే ఒక శక్తివంతమైన ఆయుధంగా మారుతోంది. డీప్?ఫేక్ అనేది మెషీన్ లెర్నింగ్ మరియు న్యూరల్ నెట్?వర్క్?ల ద్వారా పనిచేసే ఒక అత్యాధునిక సాంకేతికత. దీని ద్వారా ఒక వ్యక్తి ముఖ కవళికలను, స్వరాన్ని, మరియు శరీర కదలికలను మరొక వ్యక్తి వీడియోపై అత్యంత సహజంగా అమర్చవచ్చు. ఒకప్పుడు హాలీవుడ్ స్థాయి భారీ బడ్జెట్ సినిమాల్లో మాత్రమే సాధ్యమయ్యే ఈ విజువల్ ఎఫెక్ట్స్, నేడు సాధారణ మొబైల్ అప్లికేషన్ల ద్వారానే సాధ్యమవుతుండటం ఆందోళనకరం. ఫలితంగా రాజకీయ నాయకులు, సెలబ్రిటీలతో పాటు సామాన్య పౌరులు కూడా డిజిటల్ దాడులకు గురవుతున్నారు. ఒక వ్యక్తి నిజంగా అనని మాటలను అన్నట్టుగా, చేయని పనులు చేసినట్టుగా సృష్టించి, సోషల్ మీడియా వేదికగా క్షణాల్లో వైరల్ చేయడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ పరిణామం ప్రజాస్వామ్య వ్యవస్థలకే సవాలుగా మారింది. ప్రత్యేకించి ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి డీప్‌ఫేక్ వీడియోలను ఆయుధాలుగా వాడుతున్నారు. ఓటర్లను తప్పుదారి పట్టించడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడమే కాక, సమాజంలో మతపరమైన లేదా ప్రాంతీయ ఉద్రిక్తతలు రేకెత్తించే ప్రమాదం ఉంది. వ్యక్తిగత స్థాయిలో చూస్తే, మహిళలను లక్ష్యంగా చేసుకుని రూపొందించే అసభ్యకరమైన డీప్?ఫేక్ కంటెంట్ వారి గౌరవానికి భంగం కలిగించడమే కాక, మానసిక వేదనకు, బ్లాక్?మెయి లింగ్‌కు మరియు సైబర్ వేధింపులకు కారణమవుతోంది. మరో ప్రధాన సమస్య 'నమ్మక సంక్షోభం'. కళ్ళతో చూస్తున్న దృశ్యాన్ని కూడా నమ్మలేని పరిస్థితి ఏర్పడితే, అది సమాజంలో ఒక రకమైన అభద్రతా భావాన్ని కలిగిస్తుంది. ఇది కేవలం వ్యక్తిగత సంబంధాలనే కాకుండా, మీడియా విశ్వసనీయతను మరియు కోర్టులలో సాక్ష్యాధారాల విలువను కూడా ప్రశ్నార్థకం చేస్తుంది. ఒకవేళ భవిష్యత్తులో నిజమైన వీడియోలు బయటకు వచ్చినా, వాటిని కూడా డీప్?ఫేక్ అని కొట్టిపారేసే ప్రమాదం పొంచి ఉంది.

ఈ పెరుగుతున్న ముప్పును అరికట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే కఠినమైన చర్యలు చేపట్టింది. భారత ప్రభుత్వం ఐటీ చట్టం 2000 కింద డీప్?ఫేక్ కంటెంట్?ను తొలగించేలా సోషల్ మీడియా సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఫిర్యాదు చేసిన 24 నుంచి 36 గంటల్లోపు అభ్యంతరకరమైన డీప్?ఫేక్ వీడియోలను తొలగించడం ఇప్పుడు సామాజిక మాధ్యమ వేదికల బాధ్యత. అంతేకాకుండా, కొత్తగా ప్రతిపాదించిన డిజిటల్ ఇండియా బిల్లులో డీప్?ఫేక్ తయారీ మరియు ప్రసారంపై భారీ జరిమానాలు, జైలు శిక్ష విధించేలా కఠిన నిబంధనలను పొందుపరుస్తోంది. దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ పోర్టల్స్ ద్వారా ఇలాంటి ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసింది. ఏఐ నియంత్రణ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మార్గదర్శకాలను రూపొందిస్తూ, సాంకేతికత దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

అయితే, ఈ ముప్పును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కేవలం చట్టాలు మాత్రమే సరిపోవు. ఒకవైపు డీప్?ఫేక్?లను గుర్తించే అధునాతన ఏఐ డిటెక్షన్ టూల్స్ అభివృద్ధి చెందుతుండగా, మరోవైపు ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంచడం అత్యవసరం. ప్రతి సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, దాని మూలాలను సరిచూసుకోవడం ఇప్పుడు ప్రతి పౌరుడి బాధ్యత. వాట్సాప్ లేదా ఫేస్?బుక్?లో వచ్చే ప్రతి వీడియో నిజం కాదని గుర్తించి, వాటిని షేర్ చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూనే, ఇలాంటి మౌన శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉన్నప్పుడే మనం నిజాన్ని కాపాడుకోగలం. డీప్‌ఫేక్ వీడియోల బెడద అనేది కేవలం సైబర్ క్రైమ్ సమస్య మాత్రమే కాదు, ఇది మన

# ఇరాన్‌లో అశాంతికి బయటి శక్తుల ఆజ్యం

ఇరాన్ తన విప్లవానంతర చరిత్రలోనే అత్యంత తీవ్రమైన సంక్షోభాలలో ఒకదాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారాయి. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం---ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితి వేగంగా క్షీణిస్తున్నదని హెచ్చరిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి అగ్నెస్ కాలమార్డ్, నిరసనలను అణిచివేయడానికి "త్వరిత విచా రణలు, యాదృచ్ఛిక ఉరిశిక్షలు" మళ్లీ ఉపయోగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో జరిగిన ఉమెన్, లైఫ్, ఫ్రీడం ఉద్యమం తరువాత చోటు చేసుకున్న సామూహిక ఉరిశిక్షలను ఆమె గుర్తు చేశారు. 26 ఏళ్ల నిరసన కారుడు ఎర్ఫాన్ సొల్తానీ కేసును ఉదాహరణగా పేర్కొంటూ, అతడికి తక్షణమే ఉరిశిక్ష అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్?ఔట్ కారణంగాహత్యలు, అరెస్టుల నిజమైన పరిమాణాన్ని నిర్ధారించడం అసాధ్యంగా మారింది. అశాంతి వ్యాప్తి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్?లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి; 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలవారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్ ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి, సమాచారం శూన్యావస్థ నెలకొంది. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది; ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది; ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న లోతైన కోపాన్ని ప్రతిబింబించాయి ముఖ్యంగా 2022లో పోలీస్ కస్టడీలో మరణించిన మహ్సా అమిని ఘటన తరువాత మిగిలిన గాయాలను. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ, నిరసనకారులకు ఉరిశిక్షలు అమలు చేస్తే "తీవ్ర చర్యలు" తీసుకుంటామని తెహ్రాన్?కు హెచ్చరించారు. ఇరాన్?లో "గెలవాలి" అనేదే తన లక్ష్యమని ట్రంప్ చెప్పారు, వేగవంతమైన, బలప్రయోగాత్మక చర్యల సంకేతాలు ఇచ్చారు. అయితే ఇవి-మధ్యప్రాచ్యంపై అమెరికా దృష్టిని తగ్గించాలని, ఇతర దేశాలపై రాజకీయ మార్పులు రుద్దకూడదని చెప్పిన కొద్ది వారాల క్రితమే విడుదలైన వాషింగ్టన్ జాతీయ భద్రతా వ్యూహానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. అమెరికాలోనే ఈ విషయంలో ఏకాభిప్రాయం లేదు. సెనేటర్ బెర్నీ శాండర్స్, అమెరికా సైనిక జోక్యం ఘోరమైన తప్పిదమని హెచ్చరిస్తూ, గత జోక్యాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. హింసాత్మక దమనాన్ని ఆపాలని,ఇంటర్నెట్?ను పునరుద్ధరించాలని, స్వేచ్ఛాయుత ఎన్నికలను మద్దతు ఇవ్వాలని వాషింగ్టన్ కోరాలని ఆయన అభిప్రాయం. బాహ్య ఒత్తిడి---ముఖ్యంగా సైనిక బెదిరింపులు తాము సహాయపడాలనుకునే ప్రజలకే నష్టం చేస్తాయన్న విస్తృత ఆందోళనను ఇది ప్రతిబింబిస్తుంది. ఇరాన్ మరో 1979 దిశగా వెళ్తుందా అనే ప్రశ్న చాలామందిని ఆకర్షిస్తోంది. కానీ ఈ పోలిక మోసపూరితమైనది. షాను కూల్చిన విప్లవం విజయం సాధించడానికి నిరసనలే కాకుండా, అధికార వర్గాల్లో చీలికలు, భద్రతా బలగాల సందిగ్ధత కూడా కారణమయ్యాయి. నేటి ఇరాన్ పూర్తిగా భిన్నం. ఇక్కడ అధికారము కట్టుదిట్టమైన ధార్మిక భద్రతా రాజ్యంలో కేంద్రీకృతమై ఉంది రెవల్యూషనరీ గార్డులు, బసీజ్, గూఢచార సంస్థలు గాఢంగా ముడిపడిన సిద్ధాంతపరమైన విధేయతతో పనిచేస్తున్నాయి. పెద్ద ఎత్తున నిరసనలు మాత్రమే ఉన్నత వర్గాల విరుగుడుకు దారి తీసే అవకాశాలు తక్కువ; అవి మరింత కఠినమైన దమనానికే దారి తీసే అవకాశం ఎక్కువ. బాహ్య జోక్యం ఈ సమీకరణాన్ని తప్పనిసరిగా మార్చదు. నాయకత్వంపై ప్రత్యక్ష షాక్ వ్యవస్థను అస్థిరం చేయగలిగినా, అమెరికా లేదా ఇజ్రాయెల్ బహిరంగ జోక్యం కఠిన వాదులను బలపరిచి, నిరసనలు విదేశీ ప్రేరేపితమన్న ప్రభుత్వ వాదనకే బలం చేకూర్చుతుంది. చరిత్ర చెబుతున్నది ఇలాంటి ఒత్తిడి రాజకీయ స్థలాన్ని తెరవడం కన్నా మూసివేయడానికే ఎక్కువగా దోహదపడుతుంది .ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో పణాలు చాలా ఎత్తులో ఉన్నాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్ మిత్ర బలగాలు ఒత్తిడిలో ఉన్నాయి; . ఆయుధ స్థాయి సమీపానికి యురేనియం శుద్ధిని పెంచిన తెహ్రాన్, ఐక్యరాజ్యసమితి అణు పర్యవేక్షక సంస్థతో సహకారాన్ని తగ్గించింది. తాము బాంబు కోరుకోవడం లేదని చెబుతూనే. ఇరాన్ నాయకత్వం తన వైఖరిని స్పష్టంగా తెలిపింది. ఇస్లామిక్ రిపబ్లిక్ వెనక్కి తగ్గదని ఖామెనీ ప్రకటిస్తూ, నిరసనకారులను విదేశీ శక్తుల ఏజెంట్లుగా దూషించారు, బయటి దేశాలు జోక్యం చేయవద్దని హెచ్చరించారు. నిరసనలు కొనసాగుతున్న కొద్దీ ముందున్న మార్గం మరింత సంకుచితమవుతోంది. అంతర్జాతీయ సమాజానికి సవాలు దమన చక్రాన్ని పెంచకుండా మానవ హక్కులు, బాధ్యత కోసం ఒత్తిడి తేవడం. , ఇంకా తీవ్ర అనిశ్చితిలో ఉన్న భవిష్యత్తు కోసం సాగుతున్న పోరాటం.

డా. ముచ్చుకోట సురేష్ బాబు,
9989988912

# బిజినెస్

## అనుభవాత్మక ప్రయాణ సంస్థ భారీ నిధుల సమీకరణ




భారతదేశంలోని ఒక అనుభవాత్మక ప్రయాణ సంస్థ, స్వయంగా ఎదిగి వంద కోట్లకు పైగా వ్యాపార వ రి వ ా ణ ా న్ని సాధించిన తరువాత, తాజాగా మొదటి దశ నిధుల సమీకరణలో యాభై నాలుగు కోట్ల రూపాయలు సమీకరించింది. ఈ నిధులతో గమ్యస్థానాల విస్తరణ, సాహసం మరియు ఆరోగ్య ఆధారిత ప్రయాణాల బలోపేతం, అలాగే ప్రయాణికుల అనుభూతిని మెరుగుపరచే సాంకేతిక పెట్టుబడులపై దృష్టి సారించనుంది. గుర్తింపు స్థలాల సందర్శనకన్నా అర్థవంతమైన అనుభవాలు, సమాన అభిరుచులున్న వ్యక్తులతో అనుబంధం, సమాజ భావన ముఖ్యమవుతున్న నేపథ్యంలో, దేశీయంతో పాటు అంతర్జాతీయ ప్రయాణాల కోసం యువత ఆకాంక్షలను తీర్చే విధంగా సంస్థ తన ప్రస్థానాన్ని వేగవంతం చేస్తోంది.

## ఇరవై ఐదు వేలలో మృదువైన ఫోన్




భారతదేశంలో తాజాగా విడుదలైన ఒప్పో ఏ సిక్స్ ప్రో ఐదవ తరం స్మార్ట్‌ఫోన్, ఇరవై ఐదు వేల రూపాయల లోపు అత్యంత మృదువైన అనుభవాన్ని అందించే పరికరంగా నిలుస్తోంది. రోజువారీ వినియోగంలో వేగంగా స్పందించడం, అనేక అనువర్తనాలను ఒకేసారి నడపగల సామర్థ్యం, దీర్ఘకాలం స్థిరమైన పనితీరు ఈ ఫోన్ ప్రధాన బలాలు. శక్తివంతమైన ప్రాసెసర్, పెద్ద బ్యాటరీ, వేగవంతమైన ఛార్జింగ్ వల్ల ఎక్కువసేపు ఆగకుండా ఉపయోగించవచ్చు. కెమెరా విభాగంలో స్పష్టమైన చిత్రాలు, తక్కువ వెలుతురులో మెరుగైన ఫలితాలు అందించడంతో పాటు, నీటిలో చిత్రీకరణ వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. దృఢత్వ ప్రమాణాలతో కూడిన ఈ ఫోన్, సరసమైన ధరలో నమ్మకమైన మరియు దీర్ఘకాలిక మృదువైన అనుభవాన్ని కోరుకునే వినియోగదారులకు అనుకూలమైన ఎంపికగా నిలుస్తోంది.

## కాంతారా ఘన టెలివిజన్ ప్రథమ ప్రదర్శన




జీ తెలుగు ప్రేక్షకులకు మరో అద్భుతమైన వినోదాన్ని అందిస్తూ, ఆధ్యాత్మికత, జానపద సంప్రదాయాలు, ఉత్కంఠభరితమైన యాక్షన్‌తో నిండిన కాంతారా: ఒక గాథ మొదటి భాగంను ప్రపంచ టెలివిజన్ ప్రథమ ప్రదర్శనగా జనవరి ఇరవై నాలుగవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ప్రసారం చేయనుంది. అడవుల రక్షకుడైన బర్మే కథ చుట్టూ తిరిగే ఈ చిత్రం, రాజ్య ఆశలు, పూర్వీకుల విశ్వాసం, ప్రకృతి దేవతల శక్తుల మధ్య జరిగే సంఘర్షణను హృదయాన్ని తాకే విధంగా చూపిస్తుంది. దివ్య ఆవేశాలు, ఘనమైన కర్మకాండలు, బలమైన భావోద్వేగాలు కలిసిన ఈ గాథ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే అనుభూతిని అందించనుంది.

### భారత పశుపోషణ వాస్తవాలు మారుతున్న వాతావరణం మధ్య




భారతదేశంలో పశువులను పెంచే కుటుంబాల్లో మూడవ వంతుకు పైగా పాలను విక్రయించకుండా కుటుంబ పోషణ, వ్యవసాయ అవసరాలు, పేడ, ఎద్దుల పనిముట్ల శక్తి వంటి ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఒక విస్తృత అధ్యయనం వెల్లడించింది. పశువుల పెంపకం కేవలం పాల ఉత్పత్తికే పరిమితం కాకుండా గ్రామీణ జీవనాధార వ్యవస్థగా కొనసాగుతోంది. మేత కొరత ప్రధాన సమస్యగా ఉండగా, దానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన, వినియోగం చాలా తక్కువగా ఉంది. వాతావరణ మార్పుల వల్ల వ్యాధులు, మరణాలు, వేడి ఒత్తిడి వంటి ప్రభావాలు పెరుగుతున్నాయని అనేక మంది పెంపకదారులు తెలిపారు, ముఖ్యంగా అధిక ఉత్పాదక జాతుల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. చిన్న గుంపులతో పశువులను పెంచేవారు సంఖ్యలో ఎక్కువైనా, మార్కెట్‌కు వెళ్లే పాలలో వాటా తక్కువగా ఉంది. కాబట్టి ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా మేత, పశు ఆరోగ్యం, వాతావరణ సహన చర్యలపై దృష్టి పెట్టిన విధానాలు అవసరమని అధ్యయనం సూచిస్తోంది.

## కొండాపూర్‌లో కాంచీ కేఫే కొత్త శాఖ ప్రారంభం



హై ద రా బా ద్ కొండాపూర్‌లో దక్షిణ భారత వంటకాలతో ప్రసిద్ధి చెందిన కాంచీ కేఫే కొత్త శాఖ ప్రారంభమైంది. ఈ కా ర్య క్ర మా ని కి శే రి లిం గం ప ల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై, సంప్రదాయ కాంచీపురం వంటకాలను తక్కువ ధరల్లో కేఫే శైలిలో అందిస్తున్నందుకు కాంచీ కేఫే యాజమాన్యాన్ని అభినందించారు. ఇప్పటికే నగరంతో పాటు ఇతర ప్రాంతాల్లో శాఖలు నిర్వహిస్తున్న కాంచీ కేఫే, త్వరలో గోవా మరియు హనుమకొండలో కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు యాజమాన్యం తెలిపింది.

కాంఛీ కేఫ్ మెనూలో దోసెలు, ఇడ్లీలు, తట్టె ఇడ్లీలు, ఫిల్టర్ కాఫీ మరియు ఇతర దక్షిణ భారతీయ టిఫిన్లు, స్నాక్స్ వంటి వంటకాలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ అదనపు డీసీపీ హనుమంత్ రావు, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ బాలరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ మరియు కాంఛీ కేఫ్ కొండాపూర్ బ్రాంచ్ యజమానులు కూడా పాల్గొన్నారు.

### ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌కు బలమైన మూడో త్రైమాసిక ఫలితాలు

AU SMALL FINANCE BANK | 30 Years of Scale with Sustainability

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మూడో త్రైమాసికంలో అన్ని విభాగాల్లో బలమైన ప్రదర్శన చూపింది. లాభం సంవత్సరానికొకసారి 26 శాతం పెరిగి ₹668 కోట్లకు చేరగా, ఆస్తులపై లాభం 1.6 శాతం, ఈక్విటీపై లాభం 14.3 శాతంగా నమోదైంది. డిపాజిట్లు 23.3 శాతం, రుణాలు 19.3 శాతం వృద్ధి చెందాయి. నికర వడ్డీ మార్జిన్ మెరుగుపడగా, నిధుల ఖర్చు తగ్గింది. ఆస్తుల నాణ్యతలో మెరుగుదలతో చెడు రుణాలు తగ్గాయి. బలమైన పాలన, డిజిటల్ కార్యక్రమాలు, విస్తరణ ప్రణాళికలతో స్థిరమైన వృద్ధి దిశగా బ్యాంక్ ముందుకెళ్తుందని యాజమాన్యం తెలిపింది.

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు మోస్తరు నష్టాలతో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య అనిశ్చిత పరిస్థితులు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

ఓ దశలో సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు నష్టపోగా.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చింది. చివరికి నష్టాలతో ముగిసింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 25,100 దిగువకు చేరింది. రోజంతా లాభనష్టాలు కొనసాగాయి.

సెన్సెక్స్ ఉదయం 81,794.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,180.47) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,124.45 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 270.84 పాయింట్ల నష్టంతో 81,909.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 75 పాయింట్ల నష్టంతో 25,157.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠస్థాయి 91.73కు చేరింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండిగో, రిలయన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.33 వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,862 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

భౌగోళిక ఉద్రిక్తతలతో పాటు గ్లోబల్ మార్కెట్లలో వచ్చే అస్థిరతలు దేశీయ మార్కెట్‌పై నేరుగా ప్రభావం చూపించాయి.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ నిర్ణయాలపై మిశ్రమ సంకేతాలు, యూరోపియన్ మార్కెట్లలో పొలిటికల్ అనిశ్చితి కూడా ఇన్వెస్టర్లలో జాగ్రత్త వాతావరణాన్ని సృష్టించింది. దీనివల్ల అధిక మూలధన పెట్టుబడులు స్వల్పకాలిక లాభాలను వదిలి, సేఫ్-హేవన్ ఆస్తుల వైపు ఆకర్షితమయ్యాయి.

సెన్సెక్స్ మరియు నిఫ్టీ రెండింటికీ లాభనష్టం స్వల్పకాలికంగా కొంత వరకూ కవరేజ్ పొందినా, ఇన్వెస్టర్లు వాణిజ్య, బ్యాంకింగ్ మరియు ఆటో సెక్టార్‌లో వచ్చే ఫలితాలపై అంచనాలు తగ్గిపోవడంతో చివరికి సూచీలు నష్టంతో ముగిశాయి. ముఖ్యంగా, బ్యాంకింగ్ విభాగం షేర్లు మార్కెట్ నెగటివ్ టోన్‌ను కొనసాగించడంలో ప్రధాన కారణంగా నిలిచాయి.

మార్కెట్ విశ్లేషకులు ఈ పరిస్థితిని "సంక్లిష్టతా దశ"గా వ్యాఖ్యానిస్తున్నారు. వారు సూచించినట్లుగా, వచ్చే వారాల్లో గ్లోబల్ ఆర్థిక సూచికలు, కరెన్సీ మార్పిడి రేట్లు, మరియు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ల విధానాలు భారతీయ స్టాక్ మార్కెట్ దిశను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా, ఫండమెంటల్ విశ్లేషణపై ఆధారపడి పెట్టుబడులు కొనసాగించాల్సిన అవసరం ఉంది.

# ఫ్రెస్లీ 100 నిమిషాల్లో తాజా ఆహారం అందిస్తుంది



హైదరాబాద్ ఆధారిత ఫ్రెస్లీ సంస్థ తన కొత్త 100 నిమిషాల తాజా డెలివరీ హామీని ప్రకటించింది. ఈ ప్రక్రియ ద్వారా కుటుంబాలు సున్నితమైన, పరిశుభ్రమైన, సర్టిఫైడ్ ఆర్గానిక్ ఆహారాన్ని అత్యుత్తమ నాణ్యతతో పొందగలుగుతాయి. సంస్థ సరిగా నియంత్రించిన పదార్థాలు, ప్రాసెసింగ్, మరియు సరఫరా విధానాలను పాటిస్తూ, పెద్ద ప్యాకేజింగ్ లేదా దీర్ఘ కాలం నిల్వలను నివారిస్తుంది.

ఫ్రెస్లీ చిన్న బ్యాచ్, తాజాదనం ప్రధానమైన విధానాన్ని అనుసరిస్తుంది. ఇలాగే, మేధావి, రసాయనాల మిశ్రిత పదార్థాలతో ఉన్న ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో విశ్వసనీయమైన, శుభ్రమైన ఆహారాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఈ హామీ ద్వారా పిల్లలకు శుద్ధమైన ఆహారం అందించడం ద్వారా భవిష్యత్ తరం ఆరోగ్యంగా పెరుగుతుందని కంపెనీ నమ్మకం వ్యక్తం చేసింది.

ఫ్రెస్లీ ఉత్పత్తులు సర్టిఫైడ్ ఆర్గానిక్, జీఎమ్ఓ లేని పదార్థాలతో తయారవుతాయి. వీటిలో పూర్తి ధాన్యాలు, మిల్లెట్లు, ఎర్ర రైస్, కోల్డ్ ప్రెస్ చేసిన నూనెలు, సహజ మాధుర్యకారకాలు, మరియు కాండీ షుగర్, జగ్గరి వంటి పదార్థాలు ఉంటాయి. సంస్థలో సారూప్యత, పరిశుభ్రత మరియు రసాయన రహితత ప్రధానంగా పాటించబడుతుంది.

ఇది మాత్రమే కాక, ఫ్రెస్లీ ప్యాకేజింగ్ కూడా తాజాదనాన్ని నిలుపుతూ పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా రూపొందించబడింది. కంపెనీ తన ఫ్రెష్ డెలివరీ విధానాన్ని తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో, శుద్ధమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించే స్థిరమైన వ్యవస్థను కూడా బలోపేతం చేయడం లక్ష్యం.

# శివ్ నాదర్ విశ్వవిద్యాలయం చెన్నై 2026 ప్రవేశాలు ప్రారంభం

SHIV NADAR UNIVERSITY CHENNAI

శివ్ నాదర్ విశ్వవిద్యాలయం చెన్నై, తమిళనాడు ప్రభుత్వ చట్టప్రకారం ఏర్పడిన మొదటి ప్రైవేట్ రాష్ట్ర విశ్వవిద్యాలయం, 2026--27 అకడమిక్ సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాల ప్రకటన చేసింది.

అభ్యర్థులు జనవరి 15, 2026 నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలు, సీట్ల సంఖ్య, పరీక్ష నమూనా, సిలబస్ మరియు స్కాలర్‌షిప్ సమాచారం ప్రత్యేక వెబ్‌పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.

విద్యార్థుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచి, ఇంజినీరింగ్, వాణిజ్య, ఆర్థిక శాస్త్రాలు మరియు చట్టం వంటి విభిన్న కోర్సులను విశ్వవిద్యాలయం అందిస్తుంది.

ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధ, బయోమెడికల్, రసాయన, సివిల్, కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెకానికల్ వంటి విభాగాలు ఉన్నాయి. వాణిజ్య మరియు ఆర్థిక శాస్త్రాలలో బి.కామ్, బి.కామ్ (ప్రొఫెషనల్ అకౌంటింగ్), బి.ఎస్సీ. (డేటా సైన్స్) వంటి కోర్సులు అందుబాటులో ఉంటాయి.

ప్రవేశాల కోసం స్నూసీ (శివ్ నాడార్ విశ్వవిద్యాలయం చెన్నై ప్రవేశ పరీక్ష) 14 కేంద్రాలలో నిర్వహించబడుతుంది, దుబాయ్‌లో అదనపు కేంద్రం కూడా ఉంది. ఫేస్‌లు 11 ఏప్రిల్ 2026 నుండి 9 మే 2026 వరకు జరుగుతాయి. ఇంజినీరింగ్ కోర్సులకు మేథ, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివిన అభ్యర్థులు అర్హత పొందతారు, వాణిజ్య, ఆర్థిక, చట్టం కోర్సులకు సంబంధిత విద్యా నేపథ్యం ఉన్నవారు అర్హులు.

విశ్వవిద్యాలయం నిష్పక్షపాత మెరిట్ ఆధారిత ప్రవేశ విధానాన్ని పాటిస్తుంది. మేమిట్, మేరిట్-కమ్-మీన్స్, క్రీడా, వాక్-ఇన్--వాక్-అవుట్ స్కాలర్‌షిప్‌లతో ఆర్థిక సమస్యలు ఉన్న విద్యార్థులు కూడా ఉన్నత విద్యను పొందవచ్చు.

శివ్ నాదర్ విశ్వవిద్యాలయం విద్యార్థులలో జిజ్ఞాసను పెంచి, భవిష్యత్‌లో గ్లోబల్ సవాళ్లను ఎదుర్కోవడానికి కావలసిన నైపుణ్యాలను అందించే లక్ష్యంతో పనిచేస్తుంది.

# ఎస్‌బిఐ లైఫ్ 'జాలీ & పాలీ' ప్రారంభించింది




ఎస్‌బిఐ లైఫ్ 'జాలీ ఒ పాలీ' ప్రారంభించింది

ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ, క్రికెట్ సూపర్‌స్టార్లు రిషభ్ పంత్ మరియు రవీంద్ర జడేజాను కొత్త బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించింది. వీరు 'జాలీ' & 'పాలీ' గా పరిచయం అయ్యారు, వ్యక్తుల వ్యక్తిగత ఆశలను నెరవేర్చడంలో సహాయపడటమే కాకుండా కుటుంబ బాధ్యతలను సురక్షితం చేయడం ద్వారా స్ఫూర్తినిచ్చే పాత్రలో ఉన్నారు.

ఈ ప్రచారంలో వ్యక్తిగత అభిరుచులు మరియు కుటుంబ బాధ్యతలు ఒకరిని మరొకరు తగ్గించవు అని సూత్రీకృతం చేయబడింది. 'జాలీ' అభ్యర్థులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఆప్తతను ప్రేరేపిస్తే, 'పాలీ' భవిష్యత్తు ఆలోచన, నిశ్చితత్వం, క్రమబద్ధమైన ప్రణాళికను సూచిస్తుంది. వీరి సహాయంతో వ్యక్తులు తమ వ్యక్తిగత కలలను నిబద్ధతగా అనుసరించవచ్చు.

టీవీసీలలో సాధారణ భారతీయ కుటుంబాల నేపథ్యంలో, యువకులు వారి కలలను చేరుకోవడంలో కుటుంబ ఆర్థిక భద్రతను ప్రాముఖ్యం ఇస్తూ, 'జాలీ & పాలీ' వారి మార్గదర్శకతను చూపిస్తారు. ఒక టీవీసీ మహిళా రెస్లర్ కలను అనుసరించడంలో కుటుంబ ఆందోళనను తీర్చే కథను చూపిస్తే, మరొక టీవీసీ మహిళా హక్కుల చట్ట వృత్తిలో ప్రవేశించే కథను ప్రదర్శిస్తుంది.

ఈ ప్రచారం ద్వారా, ఎస్‌బిఐ లైఫ్ వ్యక్తులపై జీవిత బీమా యొక్క ప్రభావాన్ని సాధారణం చేస్తూ, సుస్థిర ఆర్థిక భద్రతతో వ్యక్తిగత ఆరాధనలు కొనసాగించవచ్చని చూపిస్తోంది. 'కరో పూరే అప్నే ఇరాదే, అప్నో సె కియే సబ్హి వాదే' అనే సందేశంతో, వ్యక్తులు తమ కలలను సాకారం చేసుకోవడానికి ప్రేరేపితమవుతారు.




# అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026

అమెజాన్ ఇండియా 2026 రిపబ్లిక్ డే సేల్‌లో రోజువారీ అవసరాలు, గ్రోసరీస్, బేబీ కేర్, పెట్ సరఫరాలు, ఆరోగ్య మరియు వ్యక్తిగత కేర్ ఉత్పత్తులపై భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. సేల్ సందర్భంగా కస్టమర్లు బసంతి పంచమి మరియు లాంగ్ వీకెండ్ కోసం ప్రత్యేక ఆఫర్లు పొందవచ్చు. అన్ని వస్తువులను ఒకే చోట సులభంగా పొందగలిగే అవకాశం కల్పిస్తోంది.

కస్టమర్లు 70 శాతం వరకు తగ్గింపులు పొందగలరు. ఎస్బిఐ క్రెడిట్ కార్డు మరియు ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం తక్షణం తగ్గింపు, ఇతర బ్యాంక్ ఆఫర్ల ద్వారా 10,000 రూపాయల వరకు అదనపు తగ్గింపు లభిస్తుంది. ప్రైమ్ సభ్యులకు కూపన్లు, రివార్డులు మరియు 5% క్యాష్‌బ్యాక్ వంటి ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి.

సేల్ ప్రత్యేకంగా ప్రయాణ సౌకర్యం కలిగిన ఆహార ప్యాక్స్, రెడీ-టు-ఇట్ గోర్మేట్ ఆప్షన్స్, బేబీ, పెట్, ఆరోగ్య మరియు వ్యక్తిగత కేర్ ఉత్పత్తులపై కేంద్రితంగా ఉంది. కస్టమర్లు నమ్మకమైన బ్రాండ్ల నుండి ప్రీమియం వస్తువులను ఎంచుకోవచ్చు, వీటిలో హగ్గీస్, పాంపర్స్, ఫిలిప్స్ అవెంట్, డ్రూల్స్, వీబా, ట్రూ ఎలిమెంట్స్, హాపిలో ఉన్నాయి.

అమెజాన్ గ్రోసరీస్ సేల్ ద్వారా కస్టమర్లు తక్కువ ఖర్చులో సరైన షాపింగ్ అనుభవాన్ని పొందవచ్చు. ప్రైమ్ సభ్యత్వం, రివార్డులు మరియు లావాదేవీ ఆఫర్ల ద్వారా అదనపు ప్రయోజనాలు అందుతాయి. ఈ సేల్ దైనందిన అవసరాలను సులభంగా, సమర్థవంతంగా కొన్నొచ్చు అని వినియోగదారులకు అవకాశాన్ని ఇస్తోంది.

# జాతీయ సరుకు సంస్థల ఆపరేషన్లు కృత్రిమ మేధతో మార్పు




న్యూజిలాండ్ మరియు ఆస్ట్రేలియాలో అత్యంత పెద్ద బహుమార్గ రవాణా సంస్థ అయిన టీమ్ గ్లోబల్ ఎక్స్‌ప్రెస్, తన లాజిస్టిక్స్ కార్యకలాపాలను ఆధునికంగా మార్చడానికి కృత్రిమ మేధను ఉపయోగించే పరిష్కారాల కోసం హెచ్సెల్‌టెక్‌తో భాగస్వామ్యం పెంచింది. ఈ కొత్త ఒప్పందం ద్వారా సంస్థ పలు ఐటీ సరఫరాదారులను ఒకే భరోసా ఉన్న భాగస్వామ్యంతో సమీకరిస్తోంది.

హెచ్సెల్‌టెక్, సంస్థకు పూర్తి స్థాయి నిర్వహణ ఐటీ సేవలు అందించనుంది, దీనిలో అనువర్తనాలు, మిశ్రమ మేఘం వనరులు, నెట్‌వర్క్, సైబర్ భద్రత, డిజిటల్ వర్క్‌ప్లేస్ మరియు సేవా నిర్వహణ చేర్చబడతాయి. ఈ మార్పు ద్వారా సంస్థ కార్యకలాపాలు మరింత సౌకర్యవంతంగా, వేగంగా మారతాయి.

హెచ్సెల్‌టెక్ యొక్క ఏఐ ఫోర్స్ ప్లాట్‌ఫాం, సేవల మార్పు కోసం కృత్రిమ మేధను ఉపయోగిస్తుంది. ఇది ఆటోమేషన్‌ను పెంచి, అనువర్తనాలు, విధానాలు మరియు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. దీనివల్ల టీమ్ గ్లోబల్ ఎక్స్‌ప్రెస్ తన వ్యాపార పరిమితులను అధిగమించి, కస్టమర్లకు మరింత ఉత్తమమైన సేవలు అందించగలదు.

ఈ భాగస్వామ్యం హెచ్సెల్‌టెక్‌కు ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ ప్రాంతంలో వ్యాపార మార్పులు, డిజిటల్ నవీకరణల్లో ఆధారమైన సాంకేతిక భాగస్వామిగా నిలిచే సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీని ద్వారా సంస్థకు దీర్ఘకాలిక విలువ సృష్టి, వినియోగదారుల సంతృప్తి, మరియు ఆపరేషన్లలో సమర్థత పెరుగుతుంది.

# వింటర్ సీజన్‌లో జలుబు, న్యుమోనియా నివారణ కోసం సూచనలు



శీతాకాలం రాకతో జలుబు, దగ్గు, ఫ్లూ మరియు న్యుమోనియా వంటి సీజనల్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉంటాయి. చలి వాతావరణం వైరస్లను సులభంగా వ్యాప్తి చెందేందుకు సహాయపడుతుంది, కాబట్టి ఎక్కువ మంది వ్యక్తులు అనారోగ్యానికి గురవుతారు. సరైన పద్ధతులు పాటించడం ద్వారా మనం మరియు మన కుటుంబాన్ని రక్షించవచ్చు, ఉదాహరణకు చేతులు తరచుగా కడుక్కోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంతగా ఉష్ణం పొందడం.

ఫ్లూ లేదా న్యుమోనియా మధ్య తేడా గుర్తించడం కష్టం, ఎందుకంటే లక్షణాలు ఎక్కువగా ఒకేలా ఉంటాయి. జ్వరం, దగ్గు, అలసట, గొంతు నొప్పి, శరీర నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఉండవచ్చు. ఇవి ఎక్కువగా కొనసాగితే లేదా మరింత తీవ్రమైనట్లయితే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం ముఖ్యం.

వెంటనే పరీక్ష చేయించడం ద్వారా రసపూరిత మరియు సమర్థవంతమైన చికిత్స సాధ్యమవుతుంది. ఫ్లూ లేదా న్యుమోనియా వంటి శ్వాస సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు త్వరిత పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. వీటివల్ల సరిగ్గా నిర్ధారణ చేసి, తగిన చికిత్స ప్రారంభించవచ్చు, దీని వల్ల ఆరోగ్యం త్వరగా మెరుగవుతుంది.

పని, విశ్రాంతి, సరైన హైడ్రేషన్, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇంట్లో ఉండటం ముఖ్యమైనవి. అదనంగా, మాస్క్ ధరించడం, సాంద్రత ఉన్న చోట దూరం పెట్టడం, ఫ్లూ మరియు న్యుమోనియా వ్యాక్సిన్ తీసుకోవడం వంటి జాగ్రత్తలతో సీజన్‌ని సురక్షితంగా ఆస్వాదించవచ్చు. ఇవి కుటుంబ సభ్యులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర వహిస్తాయి.

## అమర రాజా ఎనర్జీ నూతన సిఒఒగా నారాయణ్ చౌదరి



ఎనర్జీ, మొబిలిటీ రంగంలోని ప్రముఖ సంస్థ అయిన అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ తమ నూతన చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ (సిఒఒ)గా నారాయణ్ చౌదరిని నియమించినట్లు ప్రకటించింది. దాదాపు 30 ఏళ్ల అనుభవం ఉన్న నారాయణ్ చౌదరి సంస్థ తయారీ, కార్యాచరణ వ్యూహాలు, భవిష్యత్ వృద్ధి కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తారని వెల్లడించింది. 30 ఏళ్ల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన సి నరసింహులు నాయుడు బాధ్యతలను నారాయణ్ స్వీకరించనున్నారు. ఈ నియామకంపై ఏఆర్ఈ అండ్ ఎం ఈడీ హర్షవర్ధన గౌరినేని మాట్లాడుతూ "మా తయారీ పరిణామంలో కీలకమైన దశలో నారాయణ్‌ను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇండస్ట్రీ 4.0 పద్ధతులపై ఆయనకున్న బలమైన ఆధిపత్యం మా కార్యాచరణ శ్రేష్ఠత ఎజెండాను గణనీయంగా ముందుకు తీసుకువెళుతుంది. ఆయన అనుభవం మా 'ఫ్యాక్టరీస్ ఆఫ్ ది ఫ్యూచర్' చొరవకు అపారమైన విలువను జోడిస్తుంది" అని తెలిపారు.

### వింగ్స్ ఇండియా 2026లో కార్పొరేట్ భాగస్వామిగా వియాసాట్



శాటిలైట్ కమ్యూనికేషన్స్ దిగ్గజం వియాసాట్ ఆసియాలో అతిపెద్ద సివిల్ ఏవియేషన్ ఈవెంట్ 'వింగ్స్ ఇండియా 2026'లో కార్పొరేట్ భాగస్వామిగా చేరింది. జనవరి 28 నుంచి 31 వరకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో వియాసాట్ తన ఆధునిక ఇన్-ఫ్లైట్ కనెక్టివిటీ సాంకేతికతను ప్రదర్శించనుంది. వియాసాట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ శర్మ ప్రకటన ప్రకారం, ఈ సాంకేతికత ఎయిర్‌లైన్స్, ఓఈఎంలకు ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడం, నెట్‌వర్క్ సామర్థ్యాలను బలపరచడం, సమగ్ర సేవలతో భారత గగనతలంలో నమ్మదగిన పని తీరు అందించడంలో కీలకం అవుతుందని తెలిపారు.

## ఎయిర్టెల్ ఐపీ టీవీలో రిపబ్లిక్ డే స్పెషల్..




ఎయిర్‌టెల్ ఐపీ టీవీ పలు రిపబ్లిక్ డే కొత్త షోలను ప్రకటించింది. ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్ , ది నైట్ మేనేజర్ వెబ్‌సిరీస్‌లు ఉన్నాయి. బోర్డర్, షేర్షా, ఉరి, రాజీ వంటి సినిమాలను . ఎయిర్‌టెల్ ఐపీ టీవీ ద్వారా 600 పైగా లైవ్‌టీవీ చానెళ్లు, 29 పైగా యాప్స్ కంటెంట్‌ను చూడవచ్చు. ఎయిర్‌టెల్ ఐపిటివితో, మీరు మీ ఇంటి సౌకర్యం నుండి పెద్ద స్క్రీన్‌పై ఈ సినిమా అనుభవాలను ఆస్వాదించవచ్చు. 29+ టాప్ స్ట్రీమింగ్ యాప్‌లు, 600ం లైవ్ టీవీ ఛానెల్‌లు మరియు భారీ ఆన్-డిమాండ్ మూవీలు కలిపి, ఎయిర్‌టెల్ ఐపిటివి రిపబ్లిక్ డే ను మరింత ప్రకాశవంతం చేయనుంది

### తెలంగాణలో చాంపియన్లకు ఐటీసీ వావ్ పురస్కారాలు




తెలంగాణలో వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగంలో విశేష కృషి చేసిన విద్యార్థులు, పాఠశాలలు, కళాశాలలు, సంస్థలను గౌరవిస్తూ ఐటీసీ సంస్థ "వెల్‌బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమం కింద వావ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేశారు. వ్యర్థాల వేర్పాటు, రీసైక్లింగ్ ద్వారా స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో సమాజ భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. భారీ సంఖ్యలో విద్యార్థుల పాల్గొనడం ద్వారా పర్యావరణ అవగాహన విస్తృతంగా పెరిగిందని ఐటీసీ తెలిపింది.

### ఎన్ఐఐటి యూనివర్సిటీ 2026లో స్కాలర్‌షిప్ అవకాశాలు



ఎన్ఐఐటి యూనివర్సిటీ, 15 సంవత్సరాల విద్యా ప్రగతిని పురస్కరించి, 2026 విద్యా సంవత్సరానికి స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల 10వ, 12వ తరగతి ప్రదర్శన లేదా జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ఫలితాల ఆధారంగా బీబీఏ, బీటెక్, ఐఎంబీఏ వంటి కోర్సుల కోసం లభిస్తాయి. వార్షిక స్కాలర్‌షిప్‌లు ₹50,000 నుండి ₹2,00,000 వరకు, మేటి ప్రతిభావంతులకు 100% ఫీజు మాఫీ, క్రీడలు, కళలు, సాంఘిక సేవలలో ప్రత్యేక ప్రతిభ చూపినవారికి కాక్స్ స్కాలర్‌షిప్‌లు, మహిళల స్టీమ్ స్కాలర్‌షిప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక విభాగాల విద్యార్థులు, ఆర్మీ సంతానాలు, రాజస్థాన్ నివాసులు కూడా అదనపు రాయితీలు పొందగలరు. విద్యార్థులు తమ ప్రతిభను పెంచుతూ స్కాలర్‌షిప్‌లను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు.

## హైదరాబాద్లో వేగంగా పెరుగుతున్న ఉద్యోగాలు

LinkedIn®

హైదరాబాదు నగరంలో కొత్త పరిశోధన ప్రకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంజనీర్ ఉద్యోగం అత్యంత వేగంగా పెరుగుతున్నది. నగరంలో మార్కెటింగ్, వ్యాపార వ్యూహాలు, మానవ వనరులు వంటి విభాగాల్లో కూడా అవకాశాలు పెరుగుతున్నాయి. ఇండియా వృత్తిపరులు ఉద్యోగంలో సాంకేతిక మార్పులకు సరిగ్గా సిద్ధంగా లేకపోవడంతో, అర్హతలు మరియు ప్రత్యేకతను చూపడం ముఖ్యమని భావిస్తున్నారు. వ్యక్తులు తమ రంగంలో నైపుణ్యాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జ్ఞానాన్ని కలిపి ప్రాజెక్ట్ ద్వారా ప్రతిఫలాలను చూపితే ఎక్కువ అవకాశాలు పొందవచ్చు. అలాగే, నెట్‌వర్క్ ద్వారా ఉద్యోగ పరిశోధనను సులభతరం చేసే కొత్త సాంకేతిక సాధనాలు కూడా వినియోగదారులకు ఉపయోగపడుతున్నాయి.

## హైదరాబాద్లో లెవీస్ కిడ్స్ ప్రారంభం




ప్రఖ్యాత అంతర్జాతీయ డెనిమ్ బ్రాండ్ లెవీస్ కిడ్స్ హైదరాబాదులో తన మొదటి స్టోర్‌ను ప్రారంభించింది. లేక్ షోర్ మాల్‌లో ప్రారంభమైన ఈ అవుట్‌లెట్ భారతీయ పిల్లల ఫ్యాషన్ మార్కెట్‌లో లెవీస్ బ్రాండ్‌ను పరిచయం చేస్తుంది. 4 నుండి 16 ఏళ్ల పిల్లల కోసం రూపొందించిన ఈ సేకరణ, సంప్రదాయ అమెరికన్ డిజైన్ మరియు ఆధ్యాత్మిక సౌకర్యాలను కలిపి, ఆకట్టుకునే షాపింగ్ అనుభవాన్ని ఇస్తుంది. ఈ ప్రారంభం భారత్‌లో లెవీస్ కిడ్స్ కోసం భవిష్యత్తులో ఇతర ప్రధాన నగరాల్లో విస్తరణకు ప్రణాళికను సూచిస్తుంది.

## ఇండియాలో కొత్త స్కోడా కుషాక్ ప్రారంభం




స్కోడా ఆటో భారత్‌లో కొత్త కుషాక్ ఎస్‌యూవీని ప్రవేశపెట్టింది, ఇది ఆధునిక యూరోపియన్ సాంకేతికతను అందించడంతో పాటు ఇంజిన్ పనితీరు, భద్రత, సౌకర్యం మరియు డిజైన్‌లో ఆధునీకరణను కలిగి ఉంటుంది. కుషాక్‌లో కొత్త ఆరు-స్పీడ్ మరియు ఎనిమిది-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, రియర్ సీట్ మసాజ్ ఫంక్షన్, పానోరామిక్ సన్‌రూఫ్ వంటి విభాగం-ఫస్ట్ ఫీచర్లు ఉన్నాయి. అన్ని వెరియంట్‌లకు 25కు పైగా సేఫ్టీ ఫీచర్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్స్, 5-స్టార్ గ్లోబల్ ఎన్‌సిఎపి రేటింగ్ సాధారణంగా ఉంటాయి. 10.1-అంగుళం ఇన్ఫోటైన్‌మెంట్, గూగుల్ పవర్× వాయిస్ అసిస్టెంట్, సౌండ్ సిస్టమ్, మరియు స్కోడా సూపర్ కేర్ ప్యాకేజ్ వంటి ప్రత్యేకతలు కుషాక్ అనుభవాన్ని మరింత సౌకర్యవంతం చేస్తాయి.




# సునీతా విలియమ్స్ గుడ్ బై



● నాసా నుంచి సునీతా విలియమ్స్ రిటైర్ ● 27 ఏళ్ల కేరీర్లో మూడు అంతరిక్ష ప్రయాణాలు
● అనేక రికార్డులు నెలకొల్పిందంటూ నాసా వెల్లడి

న్యూఢిల్లీ : భారత సంతతికి చెందిన ప్రముఖ నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నాసా నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు. 27 ఏళ్ల అంతరిక్ష సేవలకు గుడ్బై చెప్పారు. సునీతా విలియమ్స్ రిటైర్మెంట్ను నాసా కాడా ధృవీకరించింది. గతేడాది డిసెంబరు 27 నుంచే ఆమె రిటైర్మెంట్ అమల్లోకి వచ్చిందని నాసా వెల్లడించింది. మూడు మిషన్లలో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి సునీతా విలియమ్స్ అనేక రికార్డులు నెలకొల్పిందని, ఆమె సేవలు అమూల్యమని నాసా కొనియాడింది. అంతరిక్షయానంలో సునీతా విలియమ్స్ ఒక మార్గదర్శకురాలని నాసా జాన్సన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ వెనెస్సా వైచ్ తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేసిన విశేష సేవలతో పాటు, బోయింగ్ స్టార్లైనర్ పరీక్ష ప్రయాణంలో ఆమె పాత్ర చరిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. ఆమె అంకితభావం భవిష్యత్ అన్వేషకులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. సునీతా అత్యంత తెలివైన వ్యక్తి, గొప్ప స్నేహితురాలు అని నాసా ఆస్ట్రోనాట్ ఆఫీస్ చీఫ్ స్కాట్ టింగిల్ అన్నారు. తనతో సహా చాలా మందికి స్ఫూర్తిని నిచ్చిందని పేర్కొన్నారు. అందరం ఆమెను మిస్ అవుతామని తెలిపారు. సునీతా భావోద్వేగ వీడ్కోలు

అంతరిక్షం అంటే తనకు ఇష్టమైన ప్లేస్ అని సునీతా విలియమ్స్ చెబుతూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు. అంతరిక్షం అంటే నాకు అత్యంత ఇష్టం. మూడుసార్లు అంతరిక్షంలోకి వెళ్లే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నా. నాసాలో గడిపిన 27 సంవత్సరాలు నా జీవితంలో అద్భుతమైన ప్రయాణం. నాసా భవిష్యత్తు మిషన్లను చూసేందుకు నేను ఎంతో ఉత్సాహంగా ఉన్నాఅని సునీతా విలియమ్స్ తెలిపారు.

**మూడు అంతరిక్ష ప్రయాణాలు– 608 రోజులు**

1998లో నాసాలో చేరిన సునీతా విలియమ్స్ మూడుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. ఇది నాసా వ్యోమగాములు అంతరిక్షంలో గడిపిన రెండో అత్యధిక కాలం. అలాగే ఆమె తొమ్మిది స్పేస్వాక్లు నిర్వహించి అంతరిక్ష కేంద్రం వెలుపల 62 గంటల 6 నిమిషాలు గడిపారు. ఈ ఫీట్ సాధించిన మొదటి మహిళ సునీతా విలియమ్స్. మొత్తం వ్యోమగాముల్లో ఆమెది నాలుగో స్థానం.

**2006లో తొలి అంతరిక్ష ప్రయాణం**

2006 డిసెంబర్లో –116 మిషన్ ద్వారా స్పేస్ షటిల్ డిస్కవరీలో సునీతా విలియమ్స్ తొలిసారిగా అంతరిక్షానికి వెళ్లారు. –117 మిషన్లో స్పేస్ షటిల్ అట్లాంటిస్ ద్వారా భూమికి తిరిగివచ్చారు. ఎక్స్పెడిషన్స్ 14/15లో ఫ్లైట్ ఇంజనీర్గా పని చేశారు. ఆ సమయంలో రికార్డ్ స్థాయిలో నాలుగు స్పేస్వాక్లు పూర్తి చేశారు.

**స్పేస్ స్టేషన్ కమాండర్గా సేవలు**

2012లో కజకిస్థాన్లోని బైకోనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ఎక్స్పెడిషన్స్ 32/33లో భాగంగా 127 రోజుల మిషన్ కోసం అంతరిక్షానికి వెళ్లారు. ఈ సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కమాండర్గా వ్యవహరించారు. స్టేషన్ రేడియేటర్ లీక్ను సరిచేయడం, సోలార్ అరే పవర్ సిస్టమ్ భాగాల మార్పు వంటి కీలక పనులు చేశారు. మొత్తం 3 స్పేస్వాక్లు నిర్వహించారు.

**స్టార్లైనర్ మిషన్తో తొమ్మిది నెలల సవాల్**

చివరిసారిగా 2024 జూన్లో సునీతా విలియమ్స్ వ్యోమగామి బుచ్ విల్మోర్తో కలిసి బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్ మిషన్లో భాగంగా స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో ప్రయాణించారు. ఇది కేవలం ఒక వారం మాత్రమే ఉండాల్సి ఉండగా, సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలలకుపైగా కొనసాగింది. చివరికి 2025 మార్చిలో స్పేస్ఎక్స్ క్రూ–9 మిషన్ ద్వారా భూమికి సురక్షితంగా చేరుకున్నారు. ఈ మిషన్లో ఎక్స్పెడిషన్ 72కి కమాండర్గా వ్యవహరించారు మరో 2 స్పేస్వాక్లు పూర్తి చేశారు.

**అంతరిక్షం బయట కూడా కీలక బాధ్యతలు**

సునీతా విలియమ్స్ నాసాలో అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు. 2002లో నాసా ఎక్స్ట్రీమ్ ఎన్విరాన్మెంట్స్ మిషన్ ఆపరేషన్స్ (ఎన్ఈఈఎంఓ)లో సభ్యురాలిగా పని చేశారు. తొమ్మిది రోజుల పాటు అండర్వాటర్ హ్యాబిటాట్లో ఉంటూ పని చేశారు. మొదటి మిషన్ తర్వాత నాసా ఆస్ట్రోనాట్ ఆఫీస్ డిప్యూటీ చీఫ్గా సేవలు అందించారు. రెండోసారి అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించిన తర్వాత రష్యాలోని స్టార్ సిటీలో ఆపరేషన్స్ డైరెక్టర్గా పని చేశారు. భవిష్యత్లో చంద్రునిపై దిగడానికి వ్యోమగాములకు హెలికాప్టర్ శిక్షణ వేదిక ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**4,000 గంటల ఫ్లైట్ అనుభవం**

మసాచుసెట్స్లో జన్మించిన సునీతా విలియమ్స్, యూఎస్ నేవల్ అకాడమీ నుంచి ఫిజికల్ సైన్స్లో డిగ్రీ చేశారు. ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ మేనేజ్మెంట్లో మాస్టర్స్ పూర్తి చేశారు. రిటైర్డ్ యూఎస్ నేవీ కెప్టెన్ అయిన ఆమె 40 రకాల విమానాల్లో 4,000 గంటలకుపైగా ఫ్లయింగ్ అనుభవం కలిగి ఉన్నారు.

# పూరీ జగన్నాథ్ ఆలయానికి బాంబు బెదిరింపులు



● రాజ్యసభ ఎంపీని చంపేస్తామని వార్నింగ్! ● రాజ్యసభ ఎంపీ సోషల్ మీడియాకు బెదిరింపు సందేశాలు
● ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో పాటు రూ.10 లక్షల డిమాండ్ ● అప్రమత్తమైన సిబ్బంది - పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

భువనేశ్వర్ : ఒడిశాలోని ప్రముఖ పూరీ జగన్నాథ ఆలయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆలయంపై బాంబు దాడి చేయడంతో పాటు రాజ్యసభ ఎంపీ సుభాశిష్ ఖుంటియాను హత్య చేస్తామని బెదిరించారు. రూ.10 లక్షలు చెల్లించి, తన పదవికి రాజీనామా చేయాలని, లేదంటే కాల్చి చంపుతామని ఆయనకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాకు ఓ బెదిరింపు మెసెజ్ వచ్చింది. ఈ మేరకు అప్రమత్తమైన పూరీ పోలీసులు భద్రతా చర్యలను పటిష్ఠం చేశారు.

పూరీ డీఎస్పీ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమైన ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు పోస్ట్ వచ్చిన సోషల్ మీడియా ఖాతాకు సంబంధించిన యూఆర్ఎల్ లింక్ను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే, బుధవారం సాయంత్రానికి బెదిరింపులపై పూర్తి స్పష్టత వస్తుందని పూరీ ఎస్పీ ప్రతీక్ సింగ్ తెలిపారు.

**భద్రత కట్టుదిట్టం :** ఇదిలా ఉండగా, ఆలయంపై బాంబులు వేస్తామని సామాజిక మాధ్యమంలో బెదిరింపులు రావడంతో ఆలయ భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు. దేవాలయంతో పాటు బయట కూడా బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తోంది. పూరీ నగరంలోని వివిధ ముఖ్యమైన ప్రదేశాల్లో కూడా భారీగా భద్రతను మోహరించారు. ప్రస్తుతం ఆలయ ప్రత్యేక భద్రతా దళం, స్పెషల్ కమాండోల ఆధ్వర్యంలో దేవాలయ రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

**ఫేస్బుక్లో జూలీ రాణి పాండా పేరుతో :** మరోవైపు రాజ్యసభ ఎంపీ సుభాశిష్ ఖుంటియాకు చెందిన సోషల్ మీడియాలో ఆయనను కాల్చి చంపుతామని వచ్చిన బెదిరింపు పోస్ట్ రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా కలకలం సృష్టించింది.

కాగా, ఎంపీ ఫేస్బుక్లో మంగళవారం జూలీ రాణి పాండా అనే ఖాతా నుంచి సదరు వార్నింగ్ పోస్ట్ వచ్చింది. పూరీ పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే ఎంపీ సుభాశిష్ ఖుంటియాకు భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు ఎస్పీ ప్రతీక్ సింగ్ వెల్లడించారు.

**ముందు నకిలీ సందేశమని భావించా :** ఇదిలా ఉండగా, ఈ ఘటనపై రాజ్యసభ ఎంపీ సుభాశిష్ ఖుంటియా స్పందించారు. రెండు రోజుల క్రితం ఒక వ్యక్తి నా మొబైల్కు రూ.10 లక్షలు డిమాండ్ చేస్తూ, రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేయమని కోరుతూ ఒక సందేశం వచ్చింది. నేను ముందుగా అది నకిలీ సందేశంగా భావించి, పట్టించుకోలేదు. కానీ, మంగళవారం ఏకంగా నన్ను కాల్చివేస్తామని మళ్లీ బెదిరింపులు వచ్చాయి.

ఇక ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోకూడదని భావించాను. వెంటనే ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చాను. తన కుటుంబానికి భద్రత పెంచాలని పూరీ ఎస్పీని కోరాను. అని ఆయన తెలిపారు.

**తక్షణ చర్యలు తీసుకుంటున్న భద్రతా సిబ్బంది :** పూరీ వంటి ప్రముఖ పర్యాటక ప్రదేశంతో పాటు రాజ్యసభ ఎంపీకి ఇలా కాల్పులు, బాంబు బెదిరింపు సందేశాలు రావడంతో ఆలయానికి వచ్చే సందర్శకులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం దర్యాప్తు చేపట్టింది. జూలీ రాణి పాండా ఎవరు? ఆమె ఇలా ఎందుకు పోస్ట్ చేసింది? ఈ ఖాతా ఎవరిది? లేదా ఇది నకిలీ ఖాతానో అన్న కోణంలో విచారణ చేపట్టారు. పైగా, ఈ ఆలయం ఉగ్రవాదుల లక్ష్యమని ఇదివరకే ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఇలాంటి బెదిరింపు పోస్ట్ బహిరంగంగా రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పూరీ పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసి, బెదిరింపులపైనా విచారణ చేపట్టారు.

# గణతంత్ర వేడుకల వేళ ఢిల్లీలో ఆంక్షలు

● పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్ టెక్నాలజీ ● రిపబ్లిక్డే పరేడ్కు భారీ బందోబస్తు
● 23న రిహార్సల్ అర్ధరాత్రి నుంచే ఆంక్షలు ● కర్తవ్య పథ్ చుట్టూ 22 పార్కింగ్ జోన్లు



న్యూఢిల్లీ : రిపబ్లిక్ డే వేడుకల వేళ దిల్లీ పోలీసులు వేళ దేశ రాజధానిలో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఇదే సమయంలో వేడుకలు సజావుగా సాగేందుకు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 23న ఫుల్ డ్రెస్ రిహార్సల్ జరగనుంది. ఆ తర్వాత జనవరి 26న పరేడ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో రాజధానిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు బుధవారం అర్ధరాత్రి నుంచి ఆంక్షలను అమలు చేయనున్నారు. పరేడ్కు వచ్చే సామాన్య ప్రజలకు, ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ట్రాఫిక్ను నియంత్రించేందుకు పోలీసులు ఈసారి సరికొత్త టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ మేరకు అదనపు పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) దినేష్ కుమార్ గుప్తా ఈటీవీ భారత్కు వివరాలు వెల్లడించారు. పరేడ్ జరిగే కర్తవ్య పథ్ చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నాం. రాజధాని నలుమూలలా పోలీసులను మోహరిస్తాం. ప్రతి కూడలిలోనూ ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉంటారు. పరేడ్ సజావుగా సాగేలా చూడటమే వీరి ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

**సరిహద్దుల్లో కఠిన తనిఖీలు**

దిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బోర్డర్ పాయింట్ల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించారు. జనవరి 23న రిహార్సల్ ఉన్నందున, జనవరి 22 రాత్రి నుంచే తనిఖీలు మొదలవుతాయి. అలాగే జనవరి 26 పరేడ్ కోసం జనవరి 25 రాత్రి నుంచే ఆంక్షలు అమల్లోకి వస్తాయి. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. అనుమానాస్పద వాహనాలను లోపలికి అనుమతించరు. ట్రాఫిక్ మళ్లింపులు కూడా రాత్రి నుంచే మొదలవుతాయి. పరేడ్ జరిగే ప్రధాన మార్గాల్లో సాధారణ వాహనాలను పూర్తిగా నిషేధించారు. ఆ రూట్లలో కేవలం అనుమతి ఉన్న వాహనాలు మాత్రమే వెళ్లాలి. పాసులు లేని వాహనాలను అనుమతించరు. ప్రజలు దీనిని గమనించాలని పోలీసులు కోరారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. రిహార్సల్స్ సమయంలో స్థానిక పోలీసులు, ఇతర భద్రతా సంస్థలతో ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుంటున్నారు.

**22 పార్కింగ్ జోన్లు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ**

పరేడ్ చూడటానికి వచ్చే వారి కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. కర్తవ్య పథ్ పరిసరాల్లోనే సుమారు 22 పార్కింగ్ జోన్లను గుర్తించారు. ఏ వాహనం ఎక్కడ పార్క్ చేయాలో స్పష్టమైన ప్రణాళిక ఉంది. దీనిపై ట్రాఫిక్ సిబ్బందికి పూర్తిగా అవగాహన కల్పించారు. వారికి ప్రత్యేకంగా బ్రీఫింగ్ కూడా ఇచ్చారు. నిర్ణీత మార్గాల్లోనే వాహనాలను అనుమతిస్తారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**అందుబాటులోకి క్యూఆర్ కోడ్ పార్కింగ్ సిస్టమ్**

ఈ ఏడాది సందర్శకుల సౌకర్యం కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత పార్కింగ్ వ్యవస్థను ట్రాఫిక్ పోలీసులు పెట్టనున్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసే పాసులపై ఒక క్యూఆర్ కోడ్ ఉంటుంది. వాహనదారులు తమ మొబైల్ ద్వారా ఆ కోడ్ను స్కాన్ చేయాలి. వెంటనే గూగుల్ మ్యాప్స్ ఓపెన్ అవుతుంది. అది నేరుగా వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశానికి దారి చూపిస్తుంది. దీనివల్ల పార్కింగ్ ఎక్కడో తెలియక ఇబ్బంది పడే అవసరం ఉండదని అధికారులు తెలిపారు.

**76 వేల మందికి ఆహ్వానాలు :** ఈ ఏడాది పరేడ్కు భారీ ఎత్తున అతిథులు హాజరుకానున్నారు. వీఐపీలతో కలిపి సుమారు 75 నుంచి 76 వేల ఆహ్వాన పత్రాలు పంపారు. ఇంత భారీ జనసందోహాన్ని నియంత్రించడానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణ కోసం సుమారు 4,000 నుండి 5,000 మంది పోలీసులను మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతపై కూడా దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర వాహనాల కోసం ప్రత్యేక దారులు ఏర్పాటు చేశారు.

**బీటింగ్ రిట్రీట్కు కూడా ప్రత్యేక ప్లాన్:** గణతంత్ర వేడుకల ముగింపు సందర్భంగా జరిగే బీటింగ్ రిట్రీట్కు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీనికి కూడా క్యూఆర్ కోడ్ పార్కింగ్ సౌకర్యం ఉంటుంది. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అదనపు సీపీ దినేష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు. పోలీసులు జారీ చేసిన అడ్వైజరీని పూర్తిగా చదవాలని కోరారు. దానికి అనుగుణంగానే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలన్నారు. అప్పుడే వేడుకలు ప్రశాంతంగా జరుగుతాయని తెలిపారు. అధికారులకు సహకరించి, క్యూఆర్ కోడ్ పార్కింగ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముందుగా ప్లాన్ చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

# మహారాజా ఎక్స్ప్రెస్పై కుట్ర..

భగ్నం చేసిన లోకో పైలట్




న్యూఢిల్లీః అత్యంత విలాసవంతమైన మహారాజా ఎక్స్ప్రెస్కు పెను ప్రమాదం తప్పింది. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్ పై ఇనుప రాడ్లను ఉంచారు. లోకో పైలట్ గమనించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంటర్నెట్ డెస్క్: భారత్లో అత్యంత విలాసవంతమైన పర్యాటక రైళ్లలో ఒకటైన మహారాజా ఎక్స్ప్రెస్కు పెను ప్రమాదం తప్పింది. ఈ రైలును ప్రమాదానికి గురిచేయడానికి జరిగిన ఒక పెద్ద కుట్రను లోకో పైలట్ అప్రమత్తమై భగ్నం చేశారు. ఈ రైలు వందలాది మంది విదేశీ పర్యాటకులతో జైపూర్ నుంచి సవాయ్ మాధోపూర్ వెళ్తోంది. మంగళవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో శివదాస్పురా ప్రాంతంలోని మహాత్మా గాంధీ ఆసుపత్రి సమీపంలో రైల్వే ట్రాక్పై ఇనుప రాడ్లు ఉంచడాన్ని లోకో పైలట్ గమనించారు. వెంటనే అప్రమత్తమైన అతను, ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును ఆపారు. అనంతరం రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. రైలును పట్టాలు తప్పించాలనే స్పష్టమైన ఉద్దేశ్యంతో ఇనుప రాడ్లను ట్రాక్ పై ఉంచారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఐదు అడుగుల పొడవున్న ఆరు ఇనుప రాడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్పై ఉంచారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో రైలు సుమారు 35 నిమిషాల పాటు నిలిచిపోయింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (), ప్రభుత్వ రైల్వే పోలీసులు , స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్ సహాయంతో ట్రాక్ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాక్ సురక్షితమని ప్రకటించిన తర్వాత, రైలు అక్కడి నుంచి కదిలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ట్రాక్ పెట్రోలింగ్ , భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేయాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఇలాంటి ఘటన జరగడం ఇదే తొలిసారి కాదు. గతేడాది సెప్టెంబర్లో రాజస్థాన్లోని సిరోహి జిల్లాలో ఆరావళి ఎక్స్ప్రెస్ను పట్టాలు తప్పించడానికి ట్రాక్ పై పెద్ద స్తంభాన్ని ఉంచారు. అంతకుముందు అజ్మీర్లో కూడా రైళ్లను పట్టాలు తప్పించేందుకు చేసిన ప్రయత్నాలు బయటపడ్డాయి. ఇటీవల ఉదయ్పూర్, అల్వార్లో వందే భారత్ ఎక్స్ప్రెస్ను లక్ష్యంగా చేసుకుని రాళ్లు రువ్విన ఘటనలు జరిగాయి. అల్వార్ జిల్లాలో ఇంటర్సిటీ ఖజురహో ఎక్స్ప్రెస్పై దాడి జరిగింది.

# ఎన్డీఏలో చేరిన ఏఎంఎంకే

బీజేపీ ఎన్నికల ఇన్ఛార్జ్ పీయూష్ గోయల్ను కలిసిన అధినేత టీటీవీ దినకరన్




చెన్నై: అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాల్లో పొత్తుల పర్వం మొదలైంది. ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ ఎన్డీఏ కూటమిలో చేరారు. ఈ మేరకు చెన్నైలో తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇన్ఛార్జ్ పీయూష్ గోయల్ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీవీ దినకరన్ మాట్లాడారు. రాజీ పడిన వారు ఎప్పుడు ఓడిపోరని అన్నారు. ఇదొక కొత్త ప్రారంభమని తెలిపిన ఆయన దివంగత మాజీ సీఎం జయలలిత మద్దతుదారులుగా తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. వ్యక్తిగత వైరుధ్యాలు పక్కనపెట్టి తమిళనాడు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్డీఏలో చేరానని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మేము అన్నాడీఎంకే– బీజేపీ కూటమితో కలిసి బరిలోకి దిగబోతున్నాం. ప్రజలు కోరుకున్నట్లుగా రాష్ట్రానికి మంచి రోజులు తీసుకుచ్చే దిశగా పనిచేయబోతున్నాం. ప్రజల సంక్షేమానికి ఏఎంఎంకే మద్దతు ఇస్తుంది అని దినకరన్ పేర్కొన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో, టీటీవీ దినకరన్ ఏఎంఎంకే పార్టీ ఓట్లు చీలిపోవడంతో దక్షిణ తమిళనాడులోని డీఎంకేకు కలిసొచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయితే, తాజాగా టీటీవీ దినకరన్ రాక ఏఐఏడీఎంకేకు అదనపు బలాన్ని చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ కూటమిని మరింత బలోపేతం చేయడానికి కలిసొచ్చే పార్టీలను కూటమిలోకి చేర్చుకోవడానికి బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దినకరన్ మళ్లీ ఎన్డీఏ కూటమిలో చేరడం సంతోషకరమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. డీఎంకే అసమర్థ పాలన, ఆ పార్టీ నాయకులు చేసిన అవినీతిని తమిళనాడు ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. 2024 లోక్సభ ఎన్నికల్లో దినకరన్ పార్టీ ఎన్డీఏ కూటమిలో భాగంగా పోటీ చేసింది. అయితే గతేడాది కూటమి నాయకత్వ బాధ్యతలను పళనిస్వామికి అప్పగించగా ఆయన వ్యతిరేకించారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించినా అది సఫలం కాలేదు. చివరకు మళ్లీ ఎన్డీఏ కూటమిలో చేరారు.

**పళనిస్వామి ఏం అన్నారంటే!**

మరోవైపు, టీటీవీ దినకరన్ ఎన్డీఏలో చేరడాన్ని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి స్వాగతించారు. ఈ చర్య స్వర్ణయుగం పాలనను పునఃస్థాపించే ఒక అడుగుగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు అయన ఎక్స్లో ఓ పోస్ట్ చేశారు. డీఎంకే పాలనను కూకటివేళ్లతో పెకిలించి, రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకడమే ఎన్డీఏ లక్ష్యం. అని పళనస్వామి పేర్కొన్నారు.

**అసెంబ్లీ ఎన్నికలు– రాజకీయ పార్టీలు బిజీ బిజీ! :** మరోవైపు, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాలు పోటాపోటీగా తలపడుతుంటే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని టీవీకే ప్రయత్నిస్తోంది. చిన్న పార్టీలన్నీ ఏదో ఒక కూటమిలో చేరిపోయి ఉనికి కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. ఐదేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే మళ్లీ తమ పార్టీని అధికారంలోకి తెస్తాయని డీఎంకే పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీతో కలిసి అధికార పీఠం అందుకుంటామని అన్నాడీఎంకే నమ్ముతోంది. దశాబ్దాలుగా రెండు పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పుకు ఓటేస్తారని విజయ్ ఆశతో ఉన్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ తమిళనాడు మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్ నేతృత్వంలో ఎన్నికల మేనిఫెస్టో కమిటీని బీజేపీ ఇదివరకే ఏర్పాటు చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులో రాజకీయ పార్టీలు పొత్తుల చర్చలు, ఎన్నికల వ్యూహాలు, మేనిఫెస్టోల తయారీ తదితర పనుల్లో నిమగ్నమయ్యాయి. అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీ, తమిళిసై నేతృత్వంలో ఎన్నికల మేనిఫెస్టో తయారీ కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురైసామి తదితర 12 మంది సభ్యులు ఉన్నారు.

# ఆరావళి పర్వతాల్లో అక్రమ మైనింగ్

● అధ్యయనానికి కమిటీని ఏర్పాటు చేస్తాం
● పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల పేర్లను నాలుగు వారాల్లో సూచించాలన్న సుప్రీంకోర్టు





న్యూఢిల్లీ : అక్రమ మైనింగ్ కారణంగా ఆరావళి పర్వతాలకు జరుగుతున్న నష్టంపై అధ్యయనం చేసేందుకు నిపుణుల కమిటీని నియమిస్తామని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్, ఇతర అంశాలపై ఈ కమిటీ పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తుందని పేర్కొంది. నిపుణుల కమిటీ కోసం మైనింగ్?ై అనుభవం ఉన్న పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల పేర్లను నాలుగు వారాల్లో సూచించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య, అమికస్ క్యూరీ కె.పరమేశ్వర్కు సుప్రీంకోర్టు సూచించింది. నిపుణుల కమిటీ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# 25న తిరుమలలో రథసప్తమి..

శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు



తిరుపతి : ఈ నెల 25వ తేదీ రథ సప్తమిని ఘనంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో బుధవారం టీటీడీ అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, టీటీడీ అధికారులతో శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

**రద్దు చేసే సేవలివే..**

రథ సప్తమి సందర్భంగా స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు కూడా పూర్తిగా రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలు నిలిపివేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుపతిలో ఈ నెల 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టీటీడీ పేర్కొంది

**రథసప్తమి రోజున వాహన సేవల వివరాలివే..**

– తెల్లవారుజామున 5:30 నుంచి ఉదయం 8వరకు సూర్యప్రభ వాహనం ఉంటుంది. – ఉదయం 9 నుంచి 10 వరకు చిన్నశేష వాహనం ఉంటుంది. – ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 వరకు గరుడ వాహనం ఉంటుంది. – మధ్యాహ్నం 1 నుంచి 2 వరకు హనుమంత వాహనం ఉంటుంది.

– మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు చక్రస్నానం ఉంటుంది.

– సాయంత్రం 4 నుంచి 5 వరకు కల్పవృక్ష వాహనం ఉంటుంది. – సాయంత్రం 6 నుంచి 7 వరకు సర్వభూపాల వాహనం ఉంటుంది.

– రాత్రి 8 నుంచి 9 వరకు చంద్రప్రభ వాహనం ఉంటుంది.

# ట్రంప్ పాలనకు ఏడాది పూర్తి

● అధ్యక్షుడి విధానాలకు వ్యతిరేకంగా అమెరికాలో నిరసనలు
● వాషింగ్టన్ విధానాలను నాశనం చేశారంటున్న కార్యకర్తలు




వాషింగ్టన్ : రెండోసారి అమెరికా అధ్యక్షుడి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఏడాది పాలనను పూర్తి చేసుకున్నారు. జనవరి 20తో ఏడాది కాలం పూర్తి అయ్యింది. ఈ క్రమంలో ట్రంప్ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకిస్తూ అమెరికా వ్యాప్తంగా వివిధ సంఘాల కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. ప్లకార్డులు, దిష్టిబొమ్మలతో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రంప్ పాలన వల్ల అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్మించుకున్న అంతర్జాతీయ విశ్వసనీయత పూర్తిగా దెబ్బతిందని ఆరోపించారు.

**ప్లకార్డులు, దిష్టి బొమ్మలతో వినూత్న నిరసనలు :** నిరసనకారులు ప్లకార్డులు, ట్రంప్ బొమ్మలు, నలుపు రంగు దుస్తుల ధరించి తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలు దేశానికీ, ప్రపంచానికీ ప్రమాదకరంగా మారాయని వారు పేర్కొన్నారు.

**గ్రీన్లాండ్ పేరుతో ప్రపంచ యుద్ధానికి దారి :** గ్రీన్లాండ్ను స్వాధీనం కోసం ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ఓ నిరసనకారుడు విమర్శించాడు. నాటో కూటమిని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించాడు. గతేడాది నుంచి మా దేశం తీవ్ర దాడికి గురువుతోంది. దీని వల్ల మేం పూర్తిగా దారి తప్పుతున్నాం. దీనికి ముగింపు పలకాలి. మన వీధుల్లో సైన్యం తిరుగుతోంది. ప్రజలను అపహరించడం, హత్యలు జరగడం చూస్తున్నాం. స్వతంత్ర దేశాల భూ భాగాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ నాటో కూటమిని బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. ఈ పిచ్చి ప్రయత్నాలను ఆపేందుకే మేం రోడ్లపైకి వచ్చాం అని పేర్కొన్నాడు.

**దశాబ్దాల మిత్రుత్వం కూలిపోతోంది :** అమెరికాపై ప్రపంచ దేశాలు నమ్మకం కోల్పోతున్నాయని మరో నిరసనకారుడు లీసా ఫిన్ చెప్పాడు. దశాబ్దాలుగా మేం ప్రపంచవ్యాప్తంగా మిత్ర దేశాలను సంపాదించాం. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు ఆ నమ్మకం పూర్తిగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు ఇక అమెరికాను నమ్మలేని పరిస్థితి వచ్చింది. దీని ప్రభావం రానున్న దశాబ్దాల ప్రపంచ రాజకీయ వ్యవస్థపై పడుతుంది అని అన్నాడు.

**టారిఫ్ విధానంపై తీవ్ర విమర్శలు :** ట్రంప్ టారిఫ్ విధానాలను తీవ్రంగా విమర్శించాడు మరో ఆందోళనకారుడు. టారిఫ్స్ అనేవి అత్యంత దుర్మార్గమైన విధానం. గత 50 ఏళ్లుగా ఉన్న మిత్రదేశాలకు ఈ ప్రభుత్వం ద్రోహం చేస్తోంది. ఇది అమెరికాను తీవ్రమైన ప్రమాదంలోకి నెడుతోంది. అమెరికన్ ప్రజలు, ప్రపంచం గురించి ట్రంప్ పట్టించుకోరు అని అన్నాడు. ఇప్పుడు అమెరికా ప్రపంచంలో ఒక పరాయి దేశంలా మారిందని మరో మరో నిరసకారుడు మండిపడ్డాడు.




## అనకాపల్లి స్టీల్స్‌కు ముహూర్తం ఫిక్స్..!

**దావోస్‌లో చంద్రబాబు- మిట్టల్ భేటీలో కీలక నిర్ణయం**



దావోస్ః దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం చంద్రబాబు.. అక్కడ స్టీల్ దిగ్గజం లక్ష్మి మిట్టల్ తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం వివిధ పారిశ్రామిక వేత్తలతో జరుగుతున్న భేటీలో భాగంగా మిట్టల్ తోనూ సమావేశమై పలు అంశాలు చర్చించారు. ఇందులో భాగంగా వీరిద్దరూ కలిసి ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఏపీలోని అనకాపల్లికి మంచి రోజులు రాబోతున్నాయి.అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి మిట్టల్ తో సీఎం చంద్రబాబు భేటీ అయి అనకాపల్లిలో నిర్మించనున్న భారీ స్టీల్ ప్లాంట్ పై చర్చించారు. దావోస్ లోని ఏపీ లాంజ్ లో జరిగిన ఈ భేటీలో ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ సీఈవో ఆదిత్య మిట్టల్, మంత్రులు లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో నిర్మించనున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పురోగతిపై వీరు చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60వేల కోట్లతో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది.అనంతరం ఫిబ్రవరి 15లోగా అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఫిబ్రవరి 15 తరవాత అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. సాధ్యమైనంత త్వరగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలని సీఎం తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు, ఇతర సహకారం విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని స్పష్టం చేశారు.అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అవసరమైన అన్ని అనుమతుల సాధించాలని మంత్రులు లోకేష్, టీజీ భరత్ లకు సీఎం సూచన చేశారు. ప్లాంట్ నిర్మాణం విషయంలో మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ తెలిపారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు గురించి లక్ష్మి మిట్టల్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో నారా లోకేశ్ భేటీ



దావోస్: దావోస్ పర్యటనలో భాగంగా ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ప్లాట్‌ఫామ్ ఇంజినీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథం, డేటా అనలిటిక్స్, ఫిన్‌టెక్ ఆర్?డీపై దృష్టి సారిస్తూ.. విశాఖపట్నంలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పాలని నిఖిల్‌ను కోరారు.ఫిన్‌టెక్ స్టార్టప్‌లను ప్రోత్సహించడం, రాష్ట్ర ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటర్‌గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో మొట్టమొదటిగా మల్టిపుల్ డెలివరీ ఛానెళ్ల ద్వారా పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో సహకరించాలన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని నిఖిల్ కామత్ తెలిపారు.

## ఏపీలో భూముల విలువ పెంపు..

● ఫిబ్రవరి 1 నుంచే అమలు ● మెమో జారీ చేసిన సర్కారు



అమరావతి : ఏపీలోని పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను( ం) ప్రభుతం పెంచింది. ఈ కొత్త ధరలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తున్నట్లు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ మె మో జారీ చేశారు. ఈ పెంపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ. 13,135 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం చూపనుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీల రూపంలో భారీగా ఆదాయం వస్తుందని భావిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువలను పెంచడం ఇది రెండో సారి.

## పారిశ్రామికవేత్తలకు భారీగా ప్రోత్సాహకాలు

**దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయటమే లక్ష్యం**



అమరావతి : దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఇందులో భాగంగా రెండో విడత పారిశ్రామిక ప్రోత్సాహకాలను విడుదల చేసింది. ఈ విడతలో 3,122 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.53.05 కోట్లు, 495 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.7.16 కోట్లు విడుదల చేసింది. దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో మరింతగా వృద్ధిలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 11,451 మంది పారిశ్రామికవేత్తలకు రూ.269.90 కోట్లను పారిశ్రామిక ప్రోత్సాహకాల రూపంలో అందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు దశలుగా ప్రోత్సాహకాలు అందించింది. మొదటి విడతగా 2025 అక్టోబర్ నెలలో 6,675 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.178.75 కోట్లు, 1,159 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.30.94 కోట్లు విడుదల చేసింది.కాగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, ఆమోదం పొందిన యూనిట్లన్నింటినీ కవర్ చేయాలనే ఉద్దేశంతో బడ్జెట్ లభ్యత ఆధారంగా రెండో విడత నిధులను విడుదల చేసింది. ఈ విధంగా 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రెండు విడతలలో కలిపి 9,797 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.231.80 కోట్లు, 1,654 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.38.10 కోట్లు అందించింది. పరిశ్రమల తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ సహాయం ఎంతో దోహదపడుతుంది.



# అందరికీ లేని చలి జగన్ రెడ్డికే వచ్చిందా?

● చలి వల్ల దావోస్ వెళ్లలేదనడం అమర్నాథ్ అవివేకానికి నిదర్శనం ● 2019-24 మధ్య వాటాల కోసం బెదిరించి కంపెనీలను తరిమేసిన వైకాపా ● కేవలం 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి చంద్రబాబు ట్రాక్ రికార్డు, లోకేష్ కృషినే కారణం ● దమ్ముంటే రాబోయే అసెంబ్లీ సమావేశాలకు రండి... ● వచ్చిన పెట్టుబడులు, కంపెనీల లిస్టులు టేబుల్ మీద పెడతాం, చదువుకొని మాట్లాడండి ● పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప శ్రీనివాస్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడులంటే కోడి గుడ్డు కథలు కాదు అమర్నాథ్, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడమే అసలు అర్థమని పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఒకసారి చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. రెండు రోజుల వ్యవధిలోనే దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు జరగడం అంటే ఇది మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం అని నిరూపిస్తోందని చెప్పారు. ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సు జరుగుతుంది. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఏ రాష్ట్రం తమకు ఉత్తమ అవకాశాలు, నమ్మకం, సౌలభ్యం ఇస్తుందో ఆ రాష్ట్రానికి క్యూ కడతారు. ఈసారి ఆ క్యూ మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే ఉంది. దీనికి కారణం చంద్రబాబు నాయుడు ఫేస్ వాల్యూ, ఆయన ట్రాక్ రికార్డు, అలాగే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు. ప్రభుత్వం మీద విశ్వాసం పెరిగింది కాబట్టే ఇంత భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇది చూస్తుంటే ప్రతిపక్షాల పరిస్థితి జాలిగా అనిపిస్తోంది. ఐదేళ్లు అధికారంలో ఉండి 2019 నుంచి 2024 మధ్య పెట్టుబడిదారులను తరిమేసిన వాళ్లే ఈరోజు విమర్శలు చేస్తున్నారు. వాటాలు అడిగి, బెదిరింపులకు పాల్పడి పరిశ్రమలను రాష్ట్రం నుంచి పారిపోయేలా చేసిన చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల్లోనే దాదాపు 20 లక్షల కోట్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ వైపు రావడం ఒక చరిత్రాత్మక విషయం. ఈ పనితీరును చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతను బహిరంగంగా ప్రశంసిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందితే రేపు ప్రజలు తమను పూర్తిగా తిరస్కరిస్తారనే భయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెట్టుబడిదారులను కూడా బెదిరించే స్థాయికి దిగజారుతున్నారు. దావోస్ పర్యటనపై మాజీ పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు దీనికి నిదర్శనం. "దావోస్‌లో చలి ఎక్కువగా ఉంటుంది కాబట్టి మేము వెళ్లలేదు" అని చెప్పడం ఎంత అర్థరహితమో ప్రజలే నిర్ణయించాలి. ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్‌లో మైనస్ 5 నుంచి మైనస్ 10 డిగ్రీల చలి ఉంటుందన్నది ప్రపంచానికి తెలిసిందే. అదే చలిలో ప్రపంచ దేశాల ప్రతినిధులు వేల సంఖ్యలో పాల్గొంటారు. మరి అందరికీ లేని చలి జగన్ రెడ్డి కీ, అమర్నాథ్ కే వచ్చిందా అనే ప్రశ్న సహజంగా వస్తుంది. ఇదే అమర్నాథ్ పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు దావోస్‌పై చేసిన వ్యాఖ్యల వీడియోలు ప్రజల ముందున్నాయి. ఇప్పుడు మాట మార్చి ఛాలెంజ్‌లు విసరడం ఎంతవరకు సమంజసం? విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని పరిశ్రమలు రావాల్సిన సమయంలో భూ కబ్జాలు, బెదిరింపులు, రియల్ ఎస్టేట్ దందాలతో ఆ నగరాన్ని నాశనం చేసిన వాళ్లే ఈరోజు అభివృద్ధిపై మాట్లాడుతున్నారు. ఈరోజు విశాఖపట్నానికి డేటా సెంటర్లు, అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయంటే అది పూర్తిగా తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఘనతే. ఇంకో వైపు, చంద్రబాబు నాయుడు , లోకేష్ విదేశాలకు వెళ్తే "ఎక్కడికి వెళ్తున్నారు చెప్పాలి" అని మాట్లాడే నాయకులు, తమ వ్యక్తిగత ప్రయాణాల గురించి మాత్రం ఎప్పుడూ సమాధానం ఇవ్వరు. రాష్ట్ర అభివృద్ధి కోసం వెళ్లే పర్యటనలకు, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాల కోసం చేసే విదేశీ టూర్లకు తేడా ప్రజలకు బాగా తెలుసు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్న నాయకులను ప్రశ్నించే నైతిక హక్కు, అక్రమ కేసులు, ఈడీ-సీబీఐ విచారణలతో కాలం వెళ్లదీస్తున్న వాళ్లకు లేదని చెప్పారు. మేము చేసిన పనులకే మేము క్రెడిట్ తీసుకుంటాం. చేయని పనులకు క్రెడిట్ చోరీ చేయడం మా అలవాటు కాదు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్లు ఉన్నాయి అవన్నీ వాళ్ల దగ్గరే ఉంచుకోవచ్చు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ముక్కలు చేసిన క్రెడిట్, పెట్టుబడులను తరిమేసిన క్రెడిట్, నిరుద్యోగాన్ని పెంచిన క్రెడిట్ ఇవన్నీ వాళ్లవే. చంద్రబాబు నాయుడు డెవలప్‌మెంట్ ట్రాక్ రికార్డు ఒక తెరిచిన పుస్తకం. జగన్ రెడ్డి ట్రాక్ రికార్డు మాత్రం ప్రజలకు ఇప్పటికే తెలిసిపోయింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. మరోవైపు లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖపట్నం నుంచి అమరావతి వరకు, రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సమగ్రాభివృద్ధి జరుగుతోంది. తిరుపతి, కొప్పర్తి, ఒరాకల్లోని ఎంఎస్ఎంఈ యూనిట్ల వరకు ప్రతి ప్రాంతం అభివృద్ధి బాటలో నడుస్తోంది. ఈ విజయాలను ఓర్చలేక కుళ్ళు రాజకీయాలు చేయడం మానేసి, ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తే అదే రాష్ట్రానికి మేలు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం పూర్తి వివరాలు, పెట్టుబడుల లిస్టులు, కంపెనీల పేర్లు అన్నీ టేబుల్ మీద పెడుతుంది.

చదువుకుని మాట్లాడాలి, కానీ భయపెట్టే వ్యాఖ్యలతో రాష్ట్రానికి నష్టం చేయకూడదు. ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాబోయే సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కాదు, ప్రపంచంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టబోతోందని రెడ్డెప్ప శ్రీనివాసరావు తెలిపారు.

# నాలుగు వ్యవస్థలు నాశనం అయ్యాయి

**వ్యవసాయం, విద్య, వైద్యం, భద్రత పూర్తిగా కుదేలయ్యాయి : మాజీ సీఎం వైఎస్ జగన్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, వైద్యం, భద్రత అనే నాలుగు కీలక వ్యవస్థలు పూర్తిగా నాశనం అయ్యాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అమలు చేసిన విధానాలను పక్కన పెట్టి, పాలకులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని జగన్ అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, నీటి సదుపాయాలు సకాలంలో అందకపోవడంతో సాగు ఖర్చులు పెరిగాయని తెలిపారు. కనీస మద్దతు ధరలు సరిగా అమలు కావడం లేదని, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని విమర్శించారు. గతంలో రైతులకు అండగా నిలిచిన పథకాలను నిర్వీర్యం చేశారని చెప్పారు. విద్యా వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతిందని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల పరిస్థితి దిగజారిందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు తగ్గిపోయాయని అన్నారు. ఫీజుల భారం పెరగడంతో పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యలో సమానత్వం, నాణ్యత అనే అంశాలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. వైద్య రంగం విషయానికి వస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, ఔషధాల లేమి కనిపిస్తోందని జగన్ అన్నారు. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యం దూరమైందని చెప్పారు. ఆరోగ్య సేవలు ఖరీదైనవిగా మారడంతో సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రజల భద్రత పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో నేరాలు పెరుగుతున్నాయని, మహిళలు, వృద్ధులు, చిన్నారులు భద్రత లేకుండా జీవించాల్సి వస్తోందని విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గిందని పేర్కొన్నారు. ఈ నాలుగు రంగాలు బాగుంటేనే రాష్ట్రం ముందుకు సాగుతుందని, కానీ ప్రస్తుతం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని జగన్ అన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, పాలనలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.





# డీఈఓల శల్య సారథ్యం

● విద్యా మంత్రి మహోన్నత లక్ష్యం నెరవేరేనా? ● డ్యూటీలకు రాని ఉపాధ్యాయులు ● ప్రైవేట్ వ్యాపారాల్లో తలమునకలు ● కొన్నిచోట్ల నిరుద్యోగులతో పాఠాలు, మరికొన్నిచోట్ల సహచరులతో మేనేజ్ ● ఫిర్యాదులపై స్పందించని డీఈఓ కార్యాలయాలు ● అన్నమయ్య జిల్లా డీఈఓ కార్యాలయంలో ఏసీబీ దాడులు ● మంత్రి ఆశయాలకు క్షేత్రస్థాయిలో అడ్డంకులు ● పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; విద్యావ్యవస్థను సంస్కరించే దిశగా ఆ శాఖ మంత్రి నారా లోకేష్ పటిష్టమైన చర్యలు తీసుకుంటుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం సంస్కారహీనులై నడుచుకుంటున్నారని విమర్శకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విలువలు నేర్పాలంటే ముందుగా వ్యవస్థే విలువలను పాటించాల్సిన అవసరం ఉందని, లేదంటే నీతులు వేదికలకే పరిమితమై భ్రష్టాచారమే పాఠంగా మిగిలిపోతుందని హెచ్చరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందా అనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పాఠశాలలే నిర్లక్ష్యం, అవినీతి, మేనేజ్‌మెంట్‌లకు కేంద్రాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా డీఈఓ కార్యాలయాల పనితీరుపై వస్తున్న విమర్శలు ప్రభుత్వ విద్య స్థితిగతులపై ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం చెల్లించే జీతాలు తీసుకుంటూ, కొంతమంది ఉపాధ్యాయులు డ్యూటీలకు రావడం లేదన్న ఫిర్యాదులు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, కాంట్రాక్టు పనులు, రాజకీయ కార్యకలాపాల్లో పూర్తిగా నిమగ్నమై పాఠశాలలను పక్కన పెట్టేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా కాకుండా నికర ఆదాయంగా చూసే దృక్పథం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు.

**ఉపాధ్యాయుల బదులు నిరుద్యోగులు...**

ఇంకా తీవ్రమైన విషయం ఏమిటంటే, కొందరు ఉపాధ్యాయులు తమ స్థానంలో నిరుద్యోగులను పెట్టి పాఠాలు చెప్పిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో అయితే చదువు చెప్పడమే లేకుండా నెలలు, సంవత్సరాలు గడిచిపోతున్న పరిస్థితి నెలకొంది. హెడ్మాస్టర్లను లేదా సహ ఉపాధ్యాయులను మ్యానేజ్ చేసుకుని హాజరు పుస్తకాలు మాత్రమే సరిగా ఉంచి, పిల్లల చదువును గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**వెనకబడిన ప్రాంతాలే టార్గెట్...**

ఈ అక్రమాలన్నీ ఎక్కువగా ప్రాధాన్యత లేని, బాగా వెనకబడిన ప్రాంతాల్లోనే జరుగుతున్నాయన్నది మరింత ఆందోళన కలిగిస్తోంది. పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, ఫిర్యాదులు పైస్థాయికి చేరకపోవడం వంటి అంశాలను అవకాశంగా మార్చుకుని కొందరు ఉపాధ్యాయులు, అధికారులు తమ ఆటలను సులువుగా కొనసాగిస్తున్నారని విద్యావర్గాలు ఆరోపిస్తున్నాయి.

**డీఈఓ కార్యాలయాల మౌనం...**

ఇన్ని జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన డీఈఓ కార్యాలయాలు మౌనం వహిస్తున్నాయన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చినా విచారణలు జరగకపోవడం, తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితం కావడం, తప్పు చేసిన వారిపై చర్యలు కనిపించకపోవడం వెనుక డీఈఓ కార్యాలయాల పాత్రపై అనుమానాలు పెరుగుతున్నాయి. విద్యావ్యవస్థను కాపాడాల్సిన అధికారులే అవినీతికి సహకరిస్తున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మంత్రి దిశ ఒకటి అధికారుల దారి మరొకటి...**

ఇదే సమయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో చాగంటి కోటేశ్వరరావు గారితో నీతిబోధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉన్నత విద్యను ఉత్తమ ప్రమాణాలతో అందించాలనే సంకల్పంతో ప్రైవేటు యూనివర్సిటీలను కట్టడి చేస్తూ కఠిన జీవోలను కూడా తీసుకొచ్చారు. భవిష్యత్తు బాగుండాలంటే విద్య బాగుండాలన్న ఆలోచనతో మంత్రి ముందుకు వెళు తుంటే, క్షేత్రస్థాయిలో డీఈఓ కార్యాలయాల నిర్వాకం ఆ ప్రయత్నాలకు అడ్డంకిగా మారుతున్నట్టు కనిపిస్తోంది.



**ఏసీబీ దాడులు చెప్పేదేమిటి?**

డీఈఓ కార్యాలయాల్లో నెలకొన్న పరిస్థితులకు అన్నమయ్య జిల్లా డీఈఓ కార్యాలయంలో జరిగిన ఏసీబీ దాడులు స్పష్టమైన నిదర్శనంగా మారాయి. ఇది కేవలం ఒక జిల్లా సమస్య కాదని, వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన అవినీతికి బయటపడిన ఉదాహరణ మాత్రమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో డీఈఓ కార్యాలయాల పనితీరుపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర విచారణ జరపాలని, డ్యూటీలు చేయని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెనకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని విద్యావర్గాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నమ్మకం పూర్తిగా కూలిపోతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

● ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ● కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టే అవకాశం ● 2024 జూన్ 2తో ముగిసిన ఉమ్మడి రాజధాని గడువు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధమవుతోంది. కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్ అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది.2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు.స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు: రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి.నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రాజధాని నిర్మాణం కోసం రూ.58వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

**అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే:** పార్ట్-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.పార్ట్-2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారు:ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.పార్ట్ 2-5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు.ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే.

దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు

● సుప్రీంకోర్టులో కీలక పరిణామం ● రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు ధర్మాసనం నో ● బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలకు దక్కని ఊరట..



న్యూఢిల్లీ : ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసనం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.అయితే, డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ.. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. ఇదే సమయంలో హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు మాత్రం నిరాకరించింది. హైకోర్టు తీర్పును నిలబెట్టినప్పటికీ, నిందితులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తూ తదుపరి చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. రెగ్యులర్ బెయిల్ అంశాన్ని ట్రయల్ కోర్టు పరిధిలోనే పరిష్కరించాలని, అవసరమైతే హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు లిక్కర్ కేసులో కీలక మలుపుగా మారాయి. ఈ కేసు తదుపరి దశలో ఎలా కొనసాగుతుందనే అంశంపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# ఇంద్రవెల్లి కొండల్లో నాగోబా జాతర

**దేశంలోనే రెండో అతి పెద్ద గిరిజన పండుగ**

**సామాజిక సమస్యల పరిష్కారాల మార్గం**

**తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతర జరుగుతోంది. పుష్యమాస అమావాస్య సందర్భంగా గిరిజనుల అత్యంత పవిత్రమైన ఈ జాతరనుఘనంగాఆరంభమైంది. మన దేశంలో పెద్ద ఎత్తున గిరిజన తెగఉన్న విషయం తెలిసిందే. వీరికి ప్రత్యేక సంప్రదాయా.. పండుగఉన్నప్పటికి.. కొన్నింటికి ఉండే ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఆ కోవకు చెందిందే నాగోబా జాతర. దేశంలోనే రెండో అతి పెద్ద గిరిజన పండుగా పేరుంది**













.ఈ జాతర చరిత్ర ఎంతో పురాతనమైంది. వీరి వంశం నేపథ్యం.. ఆవిర్భావంలోకి వెళితే.. వీరి వంశ మూల పురుషుడిగా శేష నారాయణ మూర్తిని (నాగోబా) భావిస్తారు. వీరు గోండు తెగలోని రాజ గోండు ఉప తెగకు చెందిన వారు. మెస్రం వంశం ప్రధానంగా ఏడుగురు దేవతలను ఆరాధించే సమూహంగా పిస్తారు. కాలక్రమంలో మెస్రం వంశం 22 ఉప శాఖగా విడిపోయింది. ప్రస్తుతం ఈ వంశీయుల కుటుంబా2500 వరకు ఉంటాయన్నది ఒక అంచనా.

### పురాణాల ప్రకారం చూస్తే..

మెస్రం వంశానికి చెందిన పాడియోర్ అనే రాజు చేసిన తప్పునకు నాగోబా ఆగ్రహించి వారిని శిక్షించేందుకు కేస్లాపూర్ కు వచ్చాడని.. అప్పుడు మెస్రం వంశీయుపా.. పెరుగు.. బెల్లం.. నెయ్యి లాంటి ఏడు రకాల నైవేధ్యాలతో నాగోబాను శాంతింపచేశారని చెబుతారు. దీంతో శాంతించిన నాగోబా అక్కడే వెలిశాడని.. దీంతో ఆ వంశీయుతమ కులదైవంగా నాగోబాను కొ్తారని చెబు తారు. ఈ వంశీయుకిక్రి అనే వాయిద్యాన్ని వాయిస్తూ తమ వంశ చరిత్రను.. నాగోబా కథను తరతరాలకు అందించటం కనిపిస్తుంది.

పూర్వ కాలం నుంచి ఈ తెగ వారు ప్రధానంగా వ్యవసాయం.. పశు పోషణ మీద ఆధారపడి జీవిస్తుంటారు. అటవీ ఉత్పత్తుల సేకరణ కూడా వీరికి జావనో పాధిలో భాగంగా ఉంటుందని చెప్పాలి. వీరు ప్రతి ఏటా ఐదు రోజుల పాటు నాగోబా జాతరను నిర్వహిస్తారు. సంప్రదాయ పూజనిర్వహించి.. వంశాచా రాలను కాపాడటం వీరి ప్రధాన సామాజిక బాధ్యతగా చెప్పాలి. జాతర సమ యంలో తమ వంశానికి చెందిన పెద్దలతో కలిసి సామాజిక సమస్యల పరిష్కా రం.. వంశాచారాలకు సంబంధించిన పనిర్ణయాల్ని తీసుకుంటారని చెబుతారు. తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనూ.. అటవీ ప్రాంతంలోనూ వీరు నివసిస్తూ ఉంటారు. వీరి వంశీయుమహారాష్ట్ర.. ఛత్తీస్ గఢ్.. ఒడిశాలోనూ ఉన్నారు. మారిన కాలానికి తగ్గట్లు ఈ వంశీయుచదువుల్లో రాణించి.. వివిధ ప్రభుత్వ.. ప్రైవేటు ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. అయినప్పటికి వీరి ఆచారాన్ని మాత్రం కొనసాగిస్తుంటారు.

### 150 కి.మీ. పాదయాత్ర

ప్రతి ఏటా నిర్వహించే నాగోబా జాతర కోసం గోదావరి నుంచి నీరును తీసుకొచ్చేందుకు 150 కి.మీ. పాదయాత్ర చేస్తారు. ఎలాంటి పాదరక్షధరిం చకుండా పాదయాత్రను నిర్వహిస్తారు. అదిలాబాద్ జిల్లా కేస్లా పూర్ నుంచి మంచిర్యాల జిల్లా జన్నారం మం డలంలోని హస్తిన మడుగు వరకు ఈ యాత్రను నిర్వహిస్తారు. గంగా జలాన్ని తీసుకొచ్చేందుకు సుమా రు 1400 ఏళ్ల నాటి ప్రాచీన ఇత్తడి పాత్రను ఇందుకు ఉపయోగిస్తారు. ఈ యాత్రను అడవు.. కొండ ల్లో సుమా రు నలభై గ్రామాల గుండా ప్రయాణి స్తారు. ప్రయాణ సమయంలో తెల్లటి వస్త్రాధరించి.. అత్యంత నిష్ఠతో వ్యవహరి స్తారు. ఇందుకోసం డిసెంబరు 30న బయదేరి జనవరి 7న గోదావరి వద్ద పూజనిర్వహించి జలాల్ని సేకరిస్తారు. ఆ తర్వాత కేస్లాపూర్ చేరుకొని.. ఆలయ ప్రాంగణలోని మర్రిచెట్టు వద్ద ఉంచుతారు. అమావాస్య అర్థరాత్రి వేళ ఈ జలంతోనే నాగోబాకు మహాపూజ.. అభిషేకం నిర్వహించి జాతరను నిర్వహిస్తారు.

### భేటింగే సంప్రదాయం

ఈ జాతరలో భాగంగా మెస్రం వంశీకు భేటింగ్ అనే సంప్రదాయాన్ని సాగిస్తారు. ఈ భేటింగ్ అంటే.. తమ తెగలో పెళ్లి చేసుకున్న అమ్మాయి.. జాతరలోని భేటింగ్‌లో పాల్గొని వారి వివరాల్ని వెల్లడిస్తారు. వంశ పెద్దల సమక్షంలో జరిగే ఈ భేటింగ్ తర్వాతే.. వారిని మెస్రం వంశంలో చేరినట్లుగా భావిస్తారు. అప్పుడు మాత్రమే వారికి నాగోబా ఆలయంలోకి ప్రవేశ అర్హత లభిస్తుంది. చూసేందుకు సింపుల్ గా అనిపించినా.. వివిధ ఆటంకాల కారణంగా పెళ్లైన తర్వాత సంవత్సరాల తరబడి కూడా భేటింగ్ లో పాల్గొనే అవకాశం రాదు. అలాంటి వారు మధ్యవయస్కులైనా.. వారిని కొత్త కోడళ్లుగానే చూస్తారు. ఇదో చిత్రమైన సంప్రదాయంగా చెబుతారు.

### ఉపవాస దీక్షవిరమణ

నాగోబా మహాపూజను పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుంచి కఠోరమైన ఉపవాస దీక్ష చేపట్టిన కొత్తకోడళ్లు సోమవారం మర్రిచెట్టు వద్ద గల కోనేరు వద్దకు వెళ్లి పవిత్రమైన నీటిని సేకరించి గోవడ్‌కు తీసుకొచ్చారు. ఆ నీటితో దేవతలను శుద్ధిచేసి ప్రత్యేక పూజచేశారు. నవధాన్యాలతో తయారు చేసిన నైవేద్యం సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనలతో ఉపవాస దీక్షవిరమించారు.

### పాము ప్రత్యక్షం

నాగోబా ఆలయం పక్కనే మెస్రం వంశీయుబస చేసిన స్థలంలో పాము దర్శనమివ్వడంతో భక్తుఆసక్తిగా తిలకించారు.

### నిరంతర పర్యవేక్షణ

జాతర నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు తాగునీరు, వైద్య సదు-పాయా, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తును భారీగా పెంచారు. సీసీ టీవీలతో పాటు హెల్ప్ క్యాంప్ ఏర్పాటు చేసి జాతర పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షించారు.అలాగే అటవీ ప్రాంతం కావడంతో అగ్ని ప్రమాదాజరగకుండా ప్రత్యేక చర్యతీసుకున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన రంగులరాట్నా, దుకాణ సముదాయాల వద్ద సందడి చేశారు.

### ముగింపు

23న భేతల్ పూజ, మండ గాజిలింగ్ కార్యక్రమాలతో మెస్రం వంశీయుల సంప్రదాయ పూజముగుస్తాయి. అయితే పూజముగిసినా, నాగోబా దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ ఈ నెల 25 వరకు కొనసాగనుంది. నాగోబా జాతర గిరిజనుల ఆచారా, సంప్రదాయా, సంస్కృతిని ప్రతిబింబించే మహోత్సవంగా స్తోంది. తరతరాగా కొనసాగుతున్న ఈ పండుగ గిరిజనుల ఐక్యతకు, వారి విశ్వాసాలకు నెత్తు నిదర్శనంగా భావించబడుతోంది.

**వెంకటేశ్వర దాస్**

**సూర్య కల్చరల్ రిపోర్టర్ – విశాఖపట్నం**



### 260 మంది కొత్త కోడళ్లతో భేటింగ్

గోవడ్ వద్ద బస చేసిన మెస్రం వంశీయుసంప్రదాయ వాయిద్యాలతో నాగోబా ఆలయానికి చేరుకున్నారు. తెల్లని దుస్తుధరించిన 260 మంది కొత్త కోడళ్లకు మెస్రం వంశ మహిళా పెద్దల సహాయంతో సతీ దేవత ఆలయంలో భేటింగ్ పూజచేయించారు. అనంతరం మెస్రం వంశ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ భేటింగ్ పూజతో వారు పూర్తిగా మెస్రం వంశంలో చేరినట్లు భావించారు.

## జాతరకు అంకురార్పణ



ఈ పవిత్ర ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచే అంకురార్పణ కార్యక్రమం సందర్భంగా.. మెస్రం వంశీయుమంచిర్యాల జిల్లా హస్తిన మడుగు నుంచి కాలినడకన సేకరించిన పవిత్ర గోదావరి జలంతో నాగోబాకు అభిషేకం చేయటం విశేషం. . అనంతరం ఏడు రకాల నైవేద్యాసమర్పించి జాతర ఆరంభ ఘట్టాన్ని పూర్తిచేసారు.. ఈ అపూర్వ దృశ్యాన్ని వీక్షించేందుకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఆదివాసీకేస్లాపూర్‌కు తరలివస్తున్నారు. . జాతరలో భాగంగా ఈ నెల 20న మెస్రం వంశీయుఆలయాన్ని సంప్రద యబద్ధంగా శుద్ధి చేసి ప్రత్యేక పూజనిర్వహించారు. . ఈ సమయంలో ఇతరులకు ఆలయంలో ప్రవేశం పూర్తిగా నిషేధం కచ్చితంగా అమచేసారు. అదే రోజు మెస్రం వంశీ యుఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టేలా సంప్రదాయ పెర్సపేన్ పూజజరిగాయి . ముందుగా కేస్లాపూర్‌లో ని నాగోబా మురాడి నుంచి నాగోబా విగ్రహం, పూజ సామగ్రితో బయదేరారు. డో, తుడుం, కాలీకోమ్, పెప్రే వాయిస్తూ పవిత్ర గంగాజలంతో నాగోబా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ముఖద్వారం వద్ద ఉన్న మైసమ్మ దేవతకు పూజనిర్వహించి లోనికి ప్రవేశించారు. పాదయాత్ర ద్వారా తీసుకువచ్చిన పవిత్ర గంగాజలంతో ఆలయాన్ని శుద్ధి చేశారు. నాగోబాను అభిషేకించి మహాపూజ నిర్వహించారు. నాగోబా దర్శన అనంతరం సంప్రదాయ పూజనిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పురుషమాత్రమే పాల్గొన్నారు. , అలాగే మహిళఅత్యంత భక్తిశ్రద్ధలతో భాన్ దేవత పూజజరిగాయి. . ఇవి గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా స్తాయి.

సూర్య స్పోర్ట్స్

కొలంబో వన్డేకు

# ఇంగ్లాండ్ 11 సిద్ధం




కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో శ్రీలంకతో జరగనున్న మూడు మ్యాచ్ల సిరీస్లోని తొలి వన్డేకు ముందు, ఇంగ్లాండ్ జట్టు ద్వైపాక్షిక సిరీస్లలో ఆడే తుది జట్టును ముందుగానే ప్రకటించే తమ సంప్రదాయాన్ని కొనసాగించింది. వచ్చే నెలలో ఇదే వేదిక 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వనుంది. హ్యారీ బ్రూక్ జట్టుకు నాయకత్వం వహించనుండగా, ఓపెనర్ జాక్ క్రాలీ 776 రోజుల విరామం తర్వాత జట్టులోకి తిరిగి రానున్నాడు. జాక్ క్రాలీ పునరాగమనం ఈ ఇంగ్లాండ్ బ్యాటర్ తన చివరి వన్డే మ్యాచ్ను డిసెంబర్ 2023లో ఆడాడు. అతను ఇప్పటివరకు జాతీయ జట్టు తరఫున ఎనిమిది వన్డేలు ఆడి, 28.42 సగటుతో 199 పరుగులు చేశాడు, ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 4-1 తేడాతో యాషెస్ సిరీస్లో ఎదురైన ఓటమి నిరాశను అధిగమించాలని ఇంగ్లాండ్ లక్ష్యంగా పెట్టుకుంది. వారు వన్డే ఫార్మాట్ ఆడుతున్నప్పటికీ, ఫిబ్రవరి 7 నుండి భారతదేశం మరియు శ్రీలంకలో ప్రారంభం కానున్న ు20 ప్రపంచ కప్కు సన్నద్ధం కావడంపై దృష్టి ఉంటుంది. ఈ సిరీస్ ఇంగ్లాండ్కు లంక గడ్డపై ఆట పరిస్థితులకు అలవాటు పడటానికి సహాయపడుతుంది, ఎందుకంటే వారు అక్కడ తమ సూపర్ ఎయిట్ మ్యాచ్లను ఆడవచ్చు. సిరీస్ ఓడిపోయినప్పటికీ ఇంగ్లాండ్ యాషెస్ ఓపెనింగ్ ద్వయంతోనే కొనసాగుతోంది ప్లేయింగ్ శ×లో, ఇంగ్లాండ్ ఆషెస్లో ఓపెనింగ్ చేసిన బెన్ డకెట్ మరియు క్రాలీ ఓపెనింగ్ ద్వయం కూడా నిలుపుకుంది. జో రూట్, జాకబ్ బెథెల్ మరియు కెప్టెన్ బ్రూక్ మిడిల్ ఆర్డర్ విధులను నిర్వహిస్తారు, మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ ఆరో స్థానంలో బ్యాటింగ్కు దిగుతారు.

# మిచెల్ నం.1



ఇటీవల ముగిసిన భారత్తో జరిగిన వన్డే సిరీస్లో 2-1 తేడాతో విజయం సాధించిన తర్వాత, న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించినప్పటికీ, కోహ్లీ తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు, ఎందుకంటే అతని ప్రదర్శన మిచెల్ ప్రదర్శన ముందు వెలవెలబోయింది. 37 ఏళ్లలో భారత గడ్డపై తమ జట్టుకు తొలి వన్డే సిరీస్ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన మిచెల్, కోహ్లీని అధిగమించాడు. సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన మిచెల్ 784 పాయింట్ల నుండి 845 పాయింట్లకు చేరుకోగా, కోహ్లీ రేటింగ్లలో కేవలం 10 పాయింట్లు మాత్రమే పెంచుకోగలిగాడు. గత వారం విడుదలైన ర్యాంకింగ్స్లో కోహ్లీ అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ బ్యాటర్కు అతనికి మధ్య కేవలం ఒక పాయింట్ మాత్రమే తేడా ఉంది. ప్రస్తుతం మిచెల్ మూడు ఇన్నింగ్స్లలో 176 సగటుతో 352 పరుగులు చేసి కోహ్లీని అధిగమించాడు. అతని పరుగులలో రెండు సెంచరీలు మరియు ఒక అర్ధ సెంచరీ కూడా ఉన్నాయి. భారత కెప్టెన్ రోహిత్ శర్మ (757 పాయింట్లు) మరియు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ (764 పాయింట్లు) ర్యాంకింగ్స్లో తమ స్థానాలను మార్చుకున్నారు. మూడు ఇన్నింగ్స్లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేసి, తన శుభారంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమైన రోహిత్, మూడో స్థానం నుండి నాలుగో స్థానానికి పడిపోయాడు.

కేఎల్ రాహుల్ తిరిగి టాప్ 10లోకి తాజా ర్యాంకింగ్స్లో కేఎల్ రాహుల్ 10వ స్థానాన్ని దక్కించుకోగా, శ్రేయాస్ అయ్యర్ 11వ స్థానంలో ఉన్నాడు. శుభ్మన్ గిల్ ర్యాంకింగ్స్లో ఐదవ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత బ్యాటింగ్ యూనిట్లో రాహుల్ పోషించిన కీలక పాత్ర అతనికి ర్యాంకింగ్స్లో పైకి ఎదగడానికి సహాయపడింది.




# 70 ఏళ్ల వయసులో స్వర్ణం






్యప్రదేశ్లోని చింద్వారా జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ వెయిట్లిఫ్టర్ల ముందు వయస్సు తలవంచాల్సి వచ్చింది, వారు క్రమశిక్షణ మరియు దృఢ సంకల్పం పరిమితులను ధిక్కరిస్తాయని నిరూపించారు. 70 మరియు 66 సంవత్సరాల వయస్సులో, రాజేంద్ర సింగ్ ఠాకూర్ మరియు సంజయ్ చాటే వియత్నాంలో జరిగిన ప్రపంచ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకాలు గెలుచుకున్నారు మరియు భారతదేశానికి అంతర్జాతీయ కీర్తిని తెచ్చిపెట్టారు. పదవీ విరమణ తర్వాత జీవితం అపారమైన అవకాశాలను కలిగి ఉందని కూడా వారు నిరూపించారు. వరల్డ్ రా పవర్లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హో చి మిన్ నగరంలో ఛాంపియన్షిప్ జరిగింది, ఇక్కడ ఇద్దరు క్రీడాకారులు 83 కిలోల విభాగంలో పోటీపడి బెంచ్ ప్రెస్ మరియు డెడ్లిఫ్ట్ ఈవెంట్లలో ఒక్కొక్కరు రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. మొత్తం 35 మంది భారతీయ అథ్లెట్లు ఛాంపియన్షిప్లో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ నుండి ఇద్దరు అథ్లెట్లు మాత్రమే ఎంపికయ్యారని, ఇద్దరూ చింద్వారాకు చెందినవారని రాజేంద్ర సింగ్ ఠాకూర్ అన్నారు. "పతకాల వేడుకలో భారత జెండాకు వందనం చేస్తూ నిలబడటం మాకు గర్వకారణం. సీనియర్ సిటిజన్ విభాగంలో చింద్వారా బంగారు పతకాలు సాధించడం ఇదే మొదటిసారి" అని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన అథ్లెట్లు గతంలో విదేశాల్లో పతకాలు సాధించినప్పటికీ, బంగారు పతకం సాధించిన ఈ చారిత్రాత్మక విజయం ఈ ప్రాంతంలోని సీనియర్ క్రీడాకారులను ప్రోత్సహించే రికార్డును సృష్టించింది. మాజీ బ్యాంకు ఉద్యోగి సంజయ్ చాటే ఆరు సంవత్సరాల క్రితం సర్వీస్ నుండి పదవీ విరమణ చేశారు, కానీ ఫిట్నెస్ అతన్ని నడిపే ప్రధాన మంత్రం. "పదవీ విరమణ తర్వాత కూడా, నేను మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాను. నేను చాలా జాగ్రత్తలు తీసుకుంటూ, క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నందున, నేను ఎప్పుడూ బలహీనంగా లేదా పెద్ద అనారోగ్యంతో బాధపడలేదు" అని ఆయన అన్నారు, జిమ్లో బల శిక్షణ తనకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. మరోవైపు, రాజేంద్ర సింగ్ ఠాకూర్ తన జీవితాన్ని క్రీడలకు అంకితం చేశారు, స్థిరంగా శిక్షణ ఇస్తూ, యువ అథ్లెట్లకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఫిట్గా ఉండటంలో మనస్తత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఇద్దరు అథ్లెట్లు నమ్ముతారు. చాలా మంది తమ వయస్సు ప్రకారం జీవించడం ప్రారంభిస్తారు మరియు అది ఒక అవరోధంగా మారుతుంది. ఇది వారిని మానసికంగా బలహీనపరుస్తుంది. మీరు చురుకుగా మరియు క్రమశిక్షణతో ఉంటే, వయస్సును ఓడించవచ్చు, "అని వారు అన్నారు. వారి ఫిట్నెస్ మంత్రంలో రోజువారీ వ్యాయామం, స్థిరమైన క్రీడా సాధన, సమతుల్య ఆహారం, సరైన నిద్ర మరియు ఒత్తిడి లేని జీవనశైలి ఉన్నాయి. "70 ఏళ్ల వయసులో, చాలా మంది విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భావిస్తారు. "వారు ఇంట్లోనే ఉంటారు కానీ మేము బయట అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నాము. బరువులు ఎత్తడం ముఖ్యం కాబట్టి మేము వాటిని ఎత్తుతాము," అని వారు జోడించారు, బలానికి వయోపరిమితి లేదని నిరూపించారు.



# ఇషాన్ రీ-ఎంట్రీ

న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైన తర్వాత తిరిగి పుంజుకుని ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ను గెలుచుకోవాలని భారత జట్టు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సిరీస్ తొలి మ్యాచ్ జనవరి 21 బుధవారం నాగ్పూర్లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనుంది. మొదటి మ్యాచ్కు ముందు, గాయపడిన తిలక్ వర్మ స్థానంలో ఇషాన్ కిషన్ ప్లేయింగ్ ఎలెవన్లో బ్యాటింగ్ చేస్తారని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు. అదనంగా, ఎడమచేతి వాటం బౌలర్ 3వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని, ఓపెనింగ్ జోడీ అభిషేక్ శర్మ మరియు సంజు సామ్సన్ అని ఆయన పేర్కొన్నారు. 785 రోజుల తర్వాత తిరిగి వచ్చిన తర్వాత ఇషాన్ కిషన్ 3వ స్థానంలో బ్యాటింగ్ చేయనున్నారుభారత టీ20 ప్రపంచ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నందున ఇషాన్కు ప్లేయింగ్ ఎలెవన్లో అవకాశం ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయించింది. "లేదు సార్. ఇషాన్ 3వ స్థానంలో ఆడతాడు. మేము అతన్ని ముందుగా ఎంపిక చేసుకున్నాము మరియు అతను కూడా ప్రపంచ కప్ జట్టులో ఉన్నాడు. కాబట్టి అతను ఆడటానికి అర్హుడు, మరియు అతను చాలా కాలంగా మా తరపున ఆడలేదు. మేము అతన్ని ఎంచుకున్నప్పుడు, అతను ఆడటానికి అర్హుడని నేను భావిస్తున్నాను." మ్యాచ్ కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో సూర్యకుమార్ ఇలా అన్నాడు. "4వ లేదా 5వ స్థానాల గురించి మాట్లాడుకుంటూ ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. దురదృష్టవశాత్తు, తిలక్ అక్కడ లేడు, కాబట్టి ఇషాన్ మాకు అత్యుత్తమ ఎంపిక" అని ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్లో ఆయన జోడించారు. ఇషాన్ రెండు సంవత్సరాల 785 రోజుల వ్యవధి తర్వాత భారతదేశం తరపున ు20×లలో ఆడుతున్నాడు, ఎందుకంటే అతను నవంబర్ 2023లో ఆస్ట్రేలియాతో అతి తక్కువ ఫార్మాట్లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. అలాగే, అతని చివరి అంతర్జాతీయ మ్యాచ్ జూలై 2024లో వెస్టిండీస్తో జరిగిన టెస్ట్ మ్యాచ్లో జరిగింది. వాహీూ ప్రదర్శనకు కిషన్ బహుమతి జార్ఖండ్ను టైటిల్ విజయానికి నడిపించిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినందుకు ఎడమచేతి వాటం బౌలర్కు బహుమతి లభించింది. అతను 10 మ్యాచ్లో 197.33 స్ట్రైక్ రేట్తో 517 పరుగులు సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ తన ఫామ్లో సూర్యకుమార్ యాదవ్ 19 ఇన్నింగ్స్లలో 13.62 సగటు మరియు 123.16 స్ట్రైక్ రేట్తో కేవలం 218 పరుగులు మాత్రమే సాధించి ఇబ్బంది పడుతున్నాడు. పేలవమైన ఫామ్ కొనసాగడం వల్ల అతని కెప్టెన్సీ స్థానం ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున ఈ టోర్నమెంట్ అతనికి చాలా కీలకం అవుతుంది. తన ఫామ్ గురించి ఆలోచిస్తూ, జట్టు గెలిచినంత కాలం తన ఫామ్ గురించి తాను ఆందోళన చెందనని భారత కెప్టెన్ చెప్పాడు. "నేను ు లేదా టెన్నిస్ వంటి వ్యక్తిగత క్రీడను ఆడుతూ ఉంటే, నా ఫామ్ గురించి నేను ఆందోళన చెందేవాడిని. కానీ ఇది జట్టు క్రీడ, మరియు నా మొదటి బాధ్యత నా జట్టు బాగా రాణించేలా చూసుకోవడం."" జట్టు గెలిస్తే, నేను సంతోషంగా ఉన్నాను. నేను జట్టు విజయానికి దోహదపడగలిగితే, అది పర్వాలేదు; కాకపోతే, అది పట్టింపు లేదు, ఎందుకంటే ఈ విషయాలు జరుగుతాయి. నేను మరో 14 మంది ఆటగాళ్ల కోసం కూడా చూడాలి మరియు వ్యక్తిగత మైలురాళ్లను వెంబడించడానికి స్థలం లేదు" అని సూర్యకుమార్ ముగించారు. భారతదేశంలో తమ రెండవ ు20× విజయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న న్యూజిలాండ్ న్యూజిలాండ్ భారతదేశంలో ఆడిన నాలుగు ు20× సిరీస్లలో 2012లో ఒకే ఒక్క టీ20ని గెలుచుకోగలిగింది. రెండు మ్యాచ్ల సిరీస్లో మొదటి ు20× వర్షం కారణంగా రద్దు కాగా, రెండవ ఒక పరుగు తేడాతో విజయం సాధించారు.

# సినెర్ శుభారంభం



హ్యాట్రిక్' టైటిల్పై గురి పెట్టిన ప్రపంచ రెండో ర్యాంకర్ యానిక్ సినెర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్స్లామ్ టెన్నిస్ టోర్నీలో శుభారంభం చేశాడు. 2024, 2025లలో విజేతగా నిలిచిన ఈ ఇటలీ స్టార్ ఈసారీ గెలిస్తే జొకోవిచ్ (సెర్బియా), జాక్ క్రాఫోర్డ్ (ఆస్ట్రేలియా), రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) తర్వాత ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో 'హ్యాట్రిక్' నమోదు చేసిన నాలుగో ప్లేయర్గా ఘనత వహిస్తాడు.

హుగో గాస్టన్ (ఫ్రాన్స్)తో మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో సినెర్ తొలి రెండు సెట్లను 6--2, 6--1తో సొంతం చేసుకున్నాడు. మూడో సెట్ మొదలుకావాల్సిన దశలో హుగో గాస్టన్ గాయం కారణంగా మ్యాచ్ను కొనసాగించలేనని చైర్ అంపైర్కు తెలిపాడు.

అనవసర తప్పిదాలు

దాంతో మూడో సెట్ జరగకుండానే సినెర్కు విజయం ఖరారైంది. 68 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో సినెర్ కేవలం మూడు గేమ్లు మాత్రమే కోల్పోయాడు. ఆరు ఏస్లు సంధించిన ఈ మాజీ నంబర్వన్ 19 విన్నర్స్ కొట్టి, 15 అనవసర తప్పిదాలు చేశాడు. రెండో రౌండ్లో జేమ్స్ డక్వర్త్ (ఆస్ట్రేలియా)తో సినెర్ తలపడతాడు.

మరోవైపు ఐదో సీడ్ లొరెంజో ముసెట్టి (ఇటలీ), ఎనిమిదో సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా), తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) కూడా రెండో రౌండ్లోకి అడుగు పెట్టారు. రాఫెల్ కాలిగ్నన్ (బెల్జియం)తో జరిగిన మ్యాచ్లో ముసెట్టి తొలి సెట్ను 4-6తో చేజార్చుకున్నాడు.

అనంతరం 7-6 (7/5), 7--5తో వరుసగా రెండో సెట్లు గెలిచి నాలుగో సెట్లో 3--2తో ఆధిక్యంలో ఉన్నాడు. ఈ దశలో కాలిగ్నన్ గాయంతో మ్యాచ్ నుంచి వైదొలిగాడు. బెన్ షెల్టన్ 6--3,7-6 (7/2), 7-6 (7/5)తో యుగో హుంబెర్ట్ (ఫ్రాన్స్)పై, ఫ్రిట్జ్ 7--6 (7/5), 5-7, 6-1, 6--3తో వాలెంటిన్ రోయెర్ (ఫ్రాన్స్)లపై గెలిచారు.

ఇతర తొలి రౌండ్ మ్యాచ్లో 15వ సీడ్ ఖచనోవ్ (రష్యా) 4--6,6-4,6-3, 5--7, 6--3తో మిచెల్సన్ (అమెరికా)పై, 16వ సీడ్ మెన్సిక్ (చెక్ రిపబ్లిక్) 7--5, 4--6, 2--6, 7--6 (7/1), 6--3తో కరెనో బుస్టా (స్పెయిన్)పై, 31వ సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) 4-6,6-3,6-2,6-2తో షింటారో మొచిజుకీ (జపాన్)పై, 22వ సీడ్ లుసియానో దర్దెరి (ఇటలీ) 7--6 (7/5),7-5,7-6 (7/3)తో క్రిస్టియన్ గారిన్ (చిలీ)పై విజయం సాధించారు.

మోన్ఫిల్స్ ఓటమి

ఈ ఏడాది తర్వాత టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించిన ఫ్రాన్స్ సీనియర్ స్టార్ గేల్ మోన్ఫిల్స్ ఆస్ట్రేలియన్ ఓపెన్లో తొలి రౌండ్ను దాటలేకపోయాడు. 20వసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ బరిలో దిగిన 39 ఏళ్ల మోన్ఫిల్స్ 7--6 (7/3), 5-7, 4-6, 5-7తో డేన్ స్వీనీ (ఆస్ట్రేలియా) చేతిలో ఓడిపోయాడు. 3 గంటల 51 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో మోన్ఫిల్స్ 14 ఏస్లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్లు చేశాడు. 56 విన్నర్స్ కొట్టిన ఈ ఫ్రాన్స్ స్టార్ ఏకంగా 77 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకున్నాడు.

కీస్, ఒసాకా ముందంజ : మహిళల సింగిల్స్ విభాగంలో డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ (అమెరికా), మాజీ విజేత నయోమి ఒసాకా (జపాన్) తొలి రౌండ్ అధిగమించేందుకు శ్రమించారు. తొలి రౌండ్లో కీస్ 1 గంట 40 నిమిషాల్లో 7-6 (8/6), 6--1తో ఒలినికోవా (ఉక్రెయిన్)పై, ఒసాకా 2 గంటల 22 నిమిషాల్లో 6-3, 3-6, 6-4తో అంటోనియా రుజిక్ (క్రొయేషియా)పై విజయం సాధించారు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్లో ఐదో సీడ్ రిబాకినా (కజకిస్తాన్) 6-4, 6-3తో కాయా యువాన్ (స్లొవేనియా)పై, పదో సీడ్ బెలిండా బెన్సిచ్ (స్విట్జర్లాండ్) 6-0, 7-5తో కేటీ బూల్టర్ (బ్రిటన్)పై గెలుపొందారు.



# యూరప్‌లో షాక్స్ అండ్ స్టార్స్

మంగళవారం జరిగిన ఛాంపియన్స్ లీగ్ చరిత్రలో జరిగిన అతిపెద్ద షాక్లలో మాంచెస్టర్ సిటీ తప్పు వైపు ఉంది, హోల్డర్లు పారిస్ సెయింట్-జర్మైన్ కూడా తడబడ్డారు కానీ గాబ్రియేల్ జీసస్ ఆర్సెనల్ను పరిపూర్ణంగా ఉంచడంలో సహాయపడ్డాడు. పెప్ గార్డియోలాకు చెందిన మ్యాన్ సిటీ తమ ఏడవ మరియు చివరి లీగ్-దశ మ్యాచ్ కోసం చల్లని నార్వేకు చేరుకుంది, బోడో/గ్లిమ్ట్ హాట్ ఫేవరెట్లుగా నిలిచింది. కానీ ఆర్కిటిక్ సర్కిల్కు 200 కి.మీ ఉత్తరాన ఉన్న స్టేడియంలో గడ్డకట్టే పరిస్థితుల్లో వారు 3-1 తేడాతో ఓడిపోయారు. ఇంతలో, పోర్చుగల్లో ఆలస్యంగా క్యాచ్ అవుట్ అయిన తర్వాత వచ్చే వారం చివరి 16కి ప్రత్యక్ష అర్హత సాధించడానికి ూూ+ చేయాల్సి ఉంది. రెండవ అర్ధభాగంలో స్పోర్టింగ్ లిస్బన్ తరపున లూయిస్ సువారెజ్ రెండుసార్లు గోల్ చేశాడు, 79 నిమిషాల తర్వాత ూూ+ తరపున ప్రత్యామ్నాయ ఆటగాడు ఖ్విచా క్వారట్స్ఖేలియా గోల్ చేయడంతో 90వ నిమిషంలో హెడర్తో విజయాన్ని సాధించాడు. ఫ్రెంచ్ క్లబ్ వారి చివరి గ్రూప్ దశ మ్యాచ్లో న్యూకాజిల్తో జరిగిన హోమ్ డేట్తో ఐదవ స్థానానికి పడిపోయింది. టాప్ ఎనిమిది స్థానాల్లో ఉన్న జట్లు చివరి 16 స్థానాలకు నేరుగా ప్రవేశం పొందినప్పటికీ, తొమ్మిదవ నుండి 24వ స్థానంలో ఉన్న జట్లు వారితో చేరడానికి అదనంగా రెండు-లెగ్ ప్లే-ఆఫ్లకు వెళ్లాలి. వచ్చే వారం లీగ్ దశ నాటకీయ ముగింపుకు వస్తుంది, మొత్తం 18 మ్యాచ్లు ఒకేసారి ప్రారంభమవుతాయి. కొత్త కోచ్ అల్వారో అర్బెలోవా నేతృత్వంలోని రియల్, అభిమానులు ఇటీవలి నిరాశలను మరచిపోయేలా అద్భుతమైన దాడి ప్రదర్శనను అందించాడు. కైలియన్ ఎంబప్పే తన మాజీ జట్టుపై రెండుసార్లు గోల్ చేశాడు మరియు గత వారాంతంలో లెవాంటేపై స్వదేశంలో జరిగిన విజయంలో తన సొంత అభిమానులచే ఎగతాళి చేయబడిన వినిసియస్ జూనియర్ అద్భుతమైన గోల్ చేసి 15 సార్లు యూరోపియన్ ఛాంపియన్గా నిలిచిన రికార్డును ఏడవ నుండి రెండవ స్థానానికి ఎత్తివేసాడు. గన్నర్స్కు టాప్ ఎయిట్ ఫినిషింగ్ను హామీ ఇవ్వడానికి జీసస్ మొదటి అర్ధభాగంలో రెండు క్లోజ్-రేంజ్ ఫినిషింగ్ల తర్వాత తొమ్మిది మందిపై క్లార్లో ఉన్నాడు. "ఇది ఒక కలల రాత్రి," అని 28 ఏళ్ల అతను చెప్పాడు. "నేను ఎప్పుడూ ఫుట్బాల్ ఆటగాడిని కావాలని కలలు కన్నాను. నేను చిన్నప్పుడు చూశాను. నేను చాలా సీరీూా చూశాను, కాబట్టి ఈ స్టేడియంలో ఉండి ఇక్కడ స్కోర్ చేయడం నా కళ్ళలో నీళ్ళు తెప్పిస్తుంది ఎందుకంటే నేను ఎల్లప్పుడూ ఇక్కడ ఉండాలని కలలు కన్నాను." ఇటలీలో ఆర్సెనల్ ఆనందం, ప్రీమియర్ లీగ్ హెవీవెయిట్స్ మ్యాన్ సిటీకి నార్వేలో నిరాశతో విభేదించింది. కాస్పర్ హాగ్ యొక్క మొదటి హాఫ్-బ్రేస్ మరియు రెండవ హాఫ్లో జెన్స్ పీటర్ హాగ్ నుండి ఉత్సాహభరితమైన ఆస్మీరా స్టేడియంలో ఒక భూకంప నిరోధక ప్రభావాన్ని సృష్టించింది. హాజ్ గోల్ చేసిన తర్వాత రాయన్ చెర్కి సమాధానమిచ్చాడు, కానీ రెండు బుకింగ్లకు రోడ్రి అవుట్ అవ్వడం వల్ల సిటీ జట్టు ఇబ్బందుల్లో పడింది మరియు ఇంటికి సుదీర్ఘ ప్రయాణం దుర్కోవలసి వచ్చింది. పిచ్ కృత్రిమంగా ఉన్నప్పటికీ, బోడో/గ్లిమ్ట్ యొక్క మొదటి గ్రూప్ దశ విజయం వారికి ప్లే-ఆఫ్లకు చేరుకునే ఆశను ఇచ్చింది. "కొత్త సంవత్సరం నుండి, చాలా విషయాలలో మాకు వ్యతిరేకంగా ప్రతిదీ ప్రారంభమైంది," అని గార్డియోలా అన్నారు. "బోడో ఎంత మంచి జట్టు అని నాకు తెలుసు. నేను వారిని తక్కువ అంచనా వేయలేదు. నాకు పెద్దగా తెలియదు కానీ వారు యూరోపా లీగ్ యొక్క గత సీజన్లో సెమీ-ఫైనల్కు చేరుకున్నారు మరియు వారు తమ మనస్సులో తాజాగా ఉన్నారు.

టోటెన్హామ్కు విశ్రాంతి "జట్టుకు స్థిరత్వాన్ని అందించే ముఖ్యమైన ఆటగాళ్ళు లేకుండా మేము కొన్ని విభాగాలలోకి వచ్చాము. వారు గత సీజన్లో ఒక నిర్దిష్ట కాలంలో ఉన్నందున వారు కొంచెం పెళుసుగా ఉన్నారు." వారు 11 జట్లతో 10 మ్యాచ్లు ఎలా పోరాడారో, చాలా మంది ఆటగాళ్ళు ఒక మెట్టు పైకి వచ్చారు, కానీ వోల్వ్స్లో జరిగిన తదుపరి ఆట కోసం మరియు ఆ తర్వాత గలాటసారేతో జరిగిన చివరి ఆట కోసం మనం డైనమిక్ క్విక్ను మార్చాలి." మిగతా చోట్ల, టోటెన్హామ్ బాస్ థామస్ ఫ్రాంక్కు కొంత విశ్రాంతి అవసరం, ఎందుకంటే స్పర్స్ బోరుస్సియా డార్ట్మండ్ను 2-0 తేడాతో ఓడించి నాకౌట్లకు ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ టెరిటరీలోకి ప్రవేశించింది. కోపెన్హాగన్ నాపోలిని 1-1తో డ్రాగా ముగించింది, ఒలింపియాకోస్ అతిథి జట్టు బేయర్ లెవర్కుసేన్నుసెయింట్-గిల్లోయిస్ను స్వాగతించారు.

# సూర్య సినిమా

# దృశ్యం 3 గెట్ రెడీ

విక్టరీ వెంకటేష్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న దృశ్యం 3 ప్రాజెక్ట్‌పై ఎట్టకేలకు ఒక సాలిడ్ క్లారిటీ వచ్చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెలుగులో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ ఫ్రాంచైజీ నుంచి మూడో భాగం ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. లేటెస్ట్ గా ఈ సినిమా గురించి నిర్మాత సురేష్ బాబు ఇచ్చిన అప్‌డేట్‌తో అన్ని రూమర్లకు చెక్ పడినట్లయింది. దృశ్యం మొదటి రెండు భాగాలు మలయాళంలో సూపర్ హిట్ అయిన తర్వాతే తెలుగులో రీమేక్ అయ్యాయి. ఇప్పుడు మలయాళ వెర్షన్ షూటింగ్ ఫినిష్ చేసుకుని 2026 వేసవి విడుదలకు సిద్ధమవుతోంది. అటు హిందీ వెర్షన్ కూడా అక్టోబర్ లోనే రాబోతోంది. ఈ క్రమంలో తెలుగు వెర్షన్ ఆలస్యం అవుతుందేమో అని అందరూ టెన్షన్ పడుతున్న తరుణంలో, సురేష్ బాబు నుంచి వచ్చిన ఈ న్యూస్ ఫ్యాన్స్‌లో కొత్త జోష్ నింపింది. అసలు విషయం ఏంటంటే, ఈ ఏడాది అక్టోబర్‌లో దృశ్యం 3 షూటింగ్‌ను గ్రాండ్‌గా స్టార్ట్ చేయబోతున్నట్లు సురేష్ బాబు కన్ఫర్మ్ చేశారు. అంటే ప్రస్తుతం వెంకటేష్ చేస్తున్న సినిమాల షెడ్యూల్స్ పూర్తవగానే, రాంబాబు మళ్ళీ తన ఫ్యామిలీని కాపాడుకోవడానికి కెమెరా ముందుకు రాబోతున్నాడు. కేవలం అక్టోబర్ నుంచే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సురేష్ బాబు చెప్పడంతో ఇక అధికారిక ప్రకటన రావడమే మిగిలి ఉంది. వెంకటేష్ ప్రస్తుతం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ ఫినిష్ అయిన వెంటనే లేదా దీనికి పారలల్‌గా అక్టోబర్‌లో దృశ్యం 3 కోసం డేట్స్ కేటాయించే అవకాశం ఉంది. ఈ గ్యాప్‌లో స్క్రిప్ట్ వర్క్ ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా పూర్తవుతాయని తెలుస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడితో చేయాల్సిన సినిమాను 2027 సంక్రాంతికి ప్లాన్ చేశారు. అయితే దృశ్యం లాంటి సినిమాలకు ఎక్కువ వర్కింగ్ డేస్ అవసరం ఉండదు కాబట్టి, త్రివిక్రమ్ సినిమా తర్వాత అనిల్ రావిపూడి మూవీ స్టార్ట్ అయ్యే లోపు రాంబాబు కథను ఫినిష్ చేయాలని వెంకీ టీమ్ భావిస్తోంది.


• వెంకటేష్

## ఆసక్తి రేకెత్తిస్తున్న ఆత్రేయపురం బ్రదర్స్



ఒక్కప్పటిలా లేవు రోజులు.. ట్రెండ్ మారింది. అందుకు తగ్గట్టుగా ఆడియన్స్ ఆలోచనలు, టేస్ట్ కూడా మారిపోయాయి. కాబట్టి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే కొత్త కొత్త కథలతోనే మేకర్స్ సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. అలాంటి ఓ వైవిధ్యభరితమైన స్టోరీ తీసుకొని, ఇప్పటితరం ఆడియన్స్ కోరుకునే అన్ని అంశాలతో ఆత్రేయపురం బ్రదర్స్ అనే సినిమా రూపొందిస్తున్నారు డైరెక్టర్ రాజేష్ జగన్నాధం. ఎస్2ఎస్ సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్లపై వివిఎస్‌కె సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె, రాకేష్ గద్దె నిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాజీవ్ కనకాల, గవిరెడ్డి, సన్నీ పత్సా, రఘు బాబు, గీత్ సాయిని, నేహా పఠాన్, సిద్దార్థ్ గొల్లపూడి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమా పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వశిష్ట, డైరెక్టర్ అనుదీప్, డైరెక్టర్ ఆదిత్య హాసన్, డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి వశిష్ట క్లాప్ కొట్టగా.. విజయ్ కనకమేడల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రవీణ్ కాండ్రేగుల, ఆదిత్య హాసన్ స్క్రిప్ట్ అందించారు. మరో డైరెక్టర్ అనుదీప్ మొదటి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా వదిలిన కాన్సెప్ట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఏ స్వీట్ రైవల్రీ అనే ట్యాగ్ లైన్ తో ఇద్దరు వ్యక్తులు బల పరీక్ష చేసుకుంటున్నట్లుగా ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఇది చూస్తూనే ఈ సినిమా కథలో వైవిధ్యం ఉంటుందని, గత సినిమాల్లో కెల్లా ఈ సినిమా భిన్నంగా ఉండబోతుందని అర్థమవుతోంది.



## టొవినో థామస్ ప్రెస్టీజియస్ మూవీ పల్లి చట్టంబి

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ పల్లి చట్టంబి. నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. పల్లి చట్టంబి సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్ ద్వారా సినిమా రిలీజ్ డేట్ ను కూడా వెల్లడించారు. ఏప్రిల్ 9న ఈ ప్రెస్టీజియస్ మూవీని హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 50, 60 దశకాల నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ మూవీలో హీరో టొవినో థామస్ ఇప్పటిదాకా చూడని విధంగా సరికొత్తగా కనిపించనున్నారు.

## సైకలాజికల్ హారర్ హనీ టెర్రిఫిక్ టీజర్



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ఒవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల నుంచి ప్రేరణ తో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజిక్ ఎలిమెంట్స్ తో ఉండబోతోంది. తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. వెన్నులో వణుకు పుట్టించేలా వున్న టీజర్ సినిమాపై అమాంతం ఆసక్తిని పెంచింది. ఇప్పటివరకు మనం చూసిన హారర్ కు భిన్నంగా, టీజర్ పూర్తిగా –తో.. నిశ్శబ్దం, చీకటి, మర్మమైన చూపులు, తెలియని శక్తులు ఇవన్నీ కలిసి ఒక మార్మిక ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాయి.

దర్శకుడు కరుణ కుమార్ ఇప్పటివరకు ఎన్నడూ చూడని కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడనే సంకేతాలు టీజర్‌లో బలంగా వినిపిస్తున్నాయి. హారర్‌ను కేవలం భయపెట్టే అంశంగా కాకుండా ఊహకు అతీతంగా ప్రజెంట్ చేస్తున్న విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ "ఏదో పెద్ద రహస్యం దాగుంది" అన్న ఫీలింగ్ కలుగుతుంది.


• నభానటేష్

## ఇస్మార్ట్ బ్యూటీ అదిరిపోయే డాన్స్

ఇస్మార్ట్ బ్యూటీ అనగానే ముందుగా గుర్తువచ్చే పేరు నభానటేష్. నన్ను దోచుకుందువటే అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత అదుగో అనే సినిమాలో కూడా నటించింది. అయితే ఈ సినిమా కూడా ఈమెకు పెద్దగా విజయాన్ని అందించలేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా సోలో బ్రతుకే సో బెటర్, డార్లింగ్, డిస్కో రాజా వంటి చిత్రాలలో నటించిన ఈమె.. ప్రస్తుతం ప్రముఖ హీరో నిఖిల్ సరసన స్వయంభు చిత్రంతోపాటు నాగబంధం అనే సినిమాలో కూడా నటిస్తోంది.ఇప్పటికే ఈ రెండు సినిమాలకు సంబంధించిన ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్లను కూడా విడుదల చేశారు. రెండింటిలో కూడా చాలా అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది నభానటేష్. మరోవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకున్న ఈమె.. తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఒక వీడియోని పంచుకుంది. అందులో కొరియోగ్రాఫర్ ఫాల్గుణి తో కలిసి జిమ్ములో అదిరిపోయే స్టెప్స్ తో డాన్స్ ఇరగదీసింది. పొట్టి నిక్కరు వేసుకొని అందాలు కనిపించేలా డాన్స్ చేస్తూ అందరిని ఆకట్టుకుంది. ముఖ్యంగా నడుముని విల్లులా వంచుతూ.. మెలికలు తిప్పేసి తన డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. దీనికి తక్కువ రిసొల్యూషన్ వేగం, అధిక రిసొల్యూషన్ మూడ్.. ఫాల్గుణి తో జామింగ్ అంటూ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.

## అడివి శేష్ హై-ఆక్టేన్ డ్రామా డెకాయిట్



అడివి శేష్ నటించిన తాజా చిత్రం డకాయిట్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. తాజాగా మృణాల్ ఠాకూర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. ఒక భారీ షెడ్యూల్‌లో తన షూటింగ్ ఫినిష్ చేశారు. చిత్ర బృందం ఆమెకు ఘనంగా సెండ్ ఆఫ్ ఇచ్చింది, ఆమె అన్ని ప్రమోషనల్ యాక్టివిటీస్ భాగమవుతారు. ఆమె తన పాత్రకు తెలుగు, హిందీ రెండు భాషలలో డబ్బింగ్ కూడా చెబుతున్నారు. ఇటీవల, చిత్ర నిర్మాతలు రిలీజ్ చేసిన టీజర్ కు అద్భుతమైన స్పందన లభించింది. శేష్ డిఫరెంట్ అవతార్, రఫ్ లుక్‌ల, మాస్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఉన్నత నిర్మాణ విలువలతో రూపొందుతోంది. సినిమాటోగ్రఫీని ధనుష్ భాస్కర్ అందించగా, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. నేపథ్య సంగీతాన్ని జ్ఞాని అందించారు. మార్చి 19, 2026న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం, తెలుగు నూతన సంవత్సరం అయిన ఉగాది పండుగ సందర్భంగా గ్రాండ్ గా విడుదలవుతోంది.

## జెట్లీ ఫైనల్ షెడ్యూల్ ప్రారంభం

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా జెట్లీతో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. తాజాగా ఫైనల్ షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్, గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. మత్తు వదలరా వెనుక ఉన్న మెయిన్ టీం ఈ సినిమాకు పని చేస్తున్నారు. మ్యూజిక్ కాల భైరవ, సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్ నార్ని శ్రీనివాస్ తో కలిసి రితేష్ రానా మరోసారి యూనిక్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేశారు. రితేష్ రానా స్టైల్, సిగ్నేచర్ హ్యూమర్‌తో పాటు హై-ఎనర్జీ యాక్షన్ మేళవించిన జెట్లీ ఫన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.



## చైనా పీస్ నుంచి భగ భగ సాంగ్



నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా చైనా పీస్. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్ ,హ్యూమర్ ఎలిమెంట్స్ తో టీజర్ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి భగ భగ సాంగ్ రిలీజ్ చేశారు. కంపోజర్ కార్తిక్ దేశభక్తి రగిలించేలా ఈ పాటని స్వపరిచారు. కాల భైరవ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. తన పదాలని ఆయుధాలుగా మార్చి రెహమాన్ రాసిన లిరిక్స్ అందరినీ హత్తుకున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044